ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital



మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
30-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 329 పేజీలు: 8+4 వెల: 6.50


# జిల్లాల పునర్విభజనకు ఓకే

## కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

- 17 జిల్లాలలో మార్పు, 9 జిల్లాలు యధాతథం
- కొత్త రెవెన్యూ డివిజన్లుగా బనగానపల్లె, అడ్డరోడ్డు
- అన్నమయ్యజిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకు మార్పు
- మచిలీపట్నం-హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ రోడ్డు నిర్మాణం
- మౌలికవసతులకు రూ.3లక్షల కోట్ల వ్యయం
- కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్



సోమవారం మీడియా సమావేశంలో కేబినెట్ నిర్ణయాలు వెల్లడిస్తున్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టామని, మౌలిక వసతుల కోసం దాదాపు రూ.3లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీవరకు రోడ్డువెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత ప్రభుత్వం >>2

# అన్ని ఆలయాల్లో శ్రీవారి సేవకుల విధానం



## మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్య, ఆరోగ్యశాఖలు కలిసి పని చేయాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాల యాల్లో సేవలు చేసే వారిని గుర్తించి వారి జాబితాను సిద్ధం >>2

# ప్రభుత్వ సలహాదారులుగా డా.మంతెన, శ్రీధర్



సత్యనారాయణరాజు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వైద్య రంగంలో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు. మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గరచేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమనమార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన ప్రకృతి చికిత్సాలయం ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు >>2

# తిరుమలలో తెలంగాణ సిఎం రేవంత్

**తిరుపతి, డిసెంబరు 29 ప్రభాతవార్త:** తిరుమల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఎపి మంత్రులు కింజరపు అచ్చంనాయుడు, పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి,రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి స్వాగతం పలికన వారిలో వున్నారు.

# టోకెన్‌లుంటేనే 'వైకుంఠం'లోకి

## ఉత్తరద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు, అసంఖ్యాక ప్రజలతో కిక్కిరిసిన తిరుమల



ముక్కోటి ఏకాదశికి సర్వాంగసుందరంగా ముస్తాబైన తిరుమల ఆలయం

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో ఆనందనిలయం ఆనుకునే ఉన్న మోక్షమార్గం వైకుంఠవాకిలి దర్శనాలకు సామాన్యభక్తులు పడిగాపులు కాస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో జారీచేసిన టోకెన్లు అందుకున్న భక్తులను స్లాట్‌ల వారీగా తిరుమలకు సోమవారం మధ్యాహ్నం నుండి అనుమతించినా వారందరూ తెల్లవారుజామున 3గంటలు స్లాట్ కలిగిన భక్తులను రాత్రి 11గంటల తరువాత కృష్ణతేజ కూడలినుండి వైకుంఠమ్-2లోనికి అనుమతించారు. కాగా మంగళవారం ఉదయం 12గంటల తరువాత దర్శనాలు కలిగిన స్లాట్ భక్తులను ఏటిజిహెచ్ కూడలి క్యూలైన్ల నుండి అనుమతించనున్నారు.నేటి రాత్రి దర్శన స్లాట్‌లు కలిగిన భక్తులను శిలాతోరణం కూడలి నుండి అనుమతించి నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లు మీదుగా వైకుంఠమ్‌లోనికి అనుమతించి ఆలయంలోకి చేరుకునేలా చూస్తారు. ఈ మధ్యలో క్యూలైన్లలో భక్తులు కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. >>2





నమ్మకం
- ధృవీకరించబడిన కారు చరిత్ర**
- 3 ఉచిత సేవలు** పొందండి @ 5000++ మారుతి సుజుకీ సర్వీస్ స్టేషన్స్

నాణ్యత
- 376 నాణ్యతాపరమైన తనిఖీ పాయింట్స్
- 1 సంవత్సరం వరకు వారంటీ**

App Store Google play
True Value యాప్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకోండి
విచారణ కోసం కాల్ చేయండి 1800 102 1800 | సందర్శించండి www.marutisuzukitruevalue.com
TRUE VALUE CERTIFIED

**Vijayawada: Varun Motors: Ring Road**: 9885701729 **Enikepadu:** 9885104222, 9885706831 | **Kanuru: Santosh Auto**: 7799787967 | **Eluru:** Reddy & Reddy Motors: 9533290285 | **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948424555 | **Guntur: Jayalakshmi Automotives**: 7396669031 | **Nellore: Vishnu Cars**: 7995088876 | **Bhargavi Automobiles:** 9848357778 | **Ongole: Jayalakshmi Automotives**: 9949033433.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.



సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

# రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

## మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు

## రెండు మండలాలతో రెవెన్యూ డివిజన్.. రాష్ట్ర చరిత్రలో ఇదొక రికార్డు.

## ఫలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి

**విజయవాడ, డిసెంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి:** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ తరలిపోతుందనే వైసీపీ చేసిన విష ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఫలించింది. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో రామచంద్రపురం, కె గంగవరం మండలాలుతో పాటు రామచంద్రపురం మున్సిపాలిటీతో కలిపి కొనసాగించేందుకు సోమవారం అమరావతిలో జరిగిన క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. దీంతో వైఎస్ఆర్సిపి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చేస్తున్న మోసపూరిత ప్రచారానికి తెరపడినట్టు అయింది. గత కొంతకాలంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ ఎత్తివేస్తున్నారంటూ నానా హంగామా చేస్తూ వైసిపి నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించిన సంగతి విధితమే. తాజాగా క్యాబినెట్ ఆమోదంతో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఊరట లభించింది. రెండు మండలాలు, రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంతో యధావిధిగా రెవెన్యూ డివిజన్ కార్యాలయం,( ఆర్డీవో ), సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం (డీఎస్పీ ) కొనసాగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. రెండు మండలాలతో పరిపాలన సౌలభ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ రెండు మండలాలతో కొనసాగడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. ఏది ఏమైనప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ ప్రజలకు ఇది పెద్ద శుభవార్త అని పేర్కొన్నారు.

# ఈయేడాది నేరాలు తగ్గుముఖం

## చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా





**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. ఏపీలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినప్పటికీ అనుకున్న లక్ష్యాలకు చేరలేదన్నారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. గ్రామస్థాయిలో పోలీసులు చేపట్టిన చర్యలతో మహిళలపై హింస, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని వివరించారు. సైబర్ క్రైమ్స్ బాగా పెరిగాయని వెల్లడించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ , గంజాయిని ఇతర రాష్ట్రాల నుంచి రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్ రేట్ చాలా తగ్గిందన్నారు.మహిళలకు రక్షణ, మత్తుపదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతికత ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసుల చర్యలు ఉంటాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2రోజుల వర్క్‌షాపు ఉంటుంది. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. కీలక కేసులు కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేదించారో వివరిస్తాం. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే, వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు. సురక్షితమని కొందరు మావోయిస్టులు ఏపీలోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల నియంత్రణకు ప్రాధాన్యమిచ్చామన్నారు.

**హిడ్మా ఎన్ కౌంటర్‌ను పోలీస్‌శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేం:** హిడ్మా ఎన్ కౌంటర్‌ను పోలీస్‌శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.నకలైట్ల కార్యకలాపాలపై దృష్టి పెట్టామని డీజీపీ తెలిపారు. ఇటీవల కీలక వ్యక్తులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని.. అనేక మందిని అరెస్టు చేసి జైలుకు పంపామన్నారు. సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఏపీ పోలీసులకు ప్రధాన సవాలు అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్, గంజాయి వేరే రాష్ట్రాల నుంచి రవాణా తగ్గించటంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన ప్రజలకు ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోతే డబ్బు రికవరీ అసాధ్యంగా మారుతోందని వివరించారు. పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్‌లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్‌గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్ షాపు ఉంటుందని డీజీపీ వివరించారు. ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్కుషాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. చట్టానికి అందరూ సమానమేనని వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. **పేకాట క్లబ్బుల నిర్వాహకులపై పీడీ యాక్ట్‌లు:** పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్‌లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్ గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.పేకాట క్లబ్‌లు నిర్వహించడం నేరమని అందుకే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు. పేకాట క్లబ్బులు హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని జూదాలు నిర్వహించకూడదన్నారు. ఇటీవల నిందితులను రోడ్లపై నడిపంచడంపై డీజీపీ స్పందించారు.కోర్టులో హాజరు పరిచే సమయానికి పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో లేవని.. దీం తో కొన్ని చోట్ల నిందితులను నడిపిస్తూ కోర్టుకు తీసుకువెళుతున్నారని వివరణ ఇచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలనే లక్ష్యంతోనే పోలీసులు పని చేస్తున్నారని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# 'అనంత'టిడిపి అధ్యక్షుడిగా బాలరాజు బాధ్యతలు

**అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పూల నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన కార్యదర్శి, ఇతర జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కార్యాలయానికి వచ్చారు. ముందుగా కార్యాలయంలో పూల నాగరాజు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపన అధ్యక్షులు ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు పూల నాగరాజు, శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుని స్థానంలో కూర్చుని బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆయనకు బాధ్యతలు అప్పజెప్పాడు. అనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు పూల నాగరాజు తొలి సంతకం నూతన కార్యాలయం ఏర్పాటు కోసం చేశారు.జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం నిర్మించే ప్రతి పాదన ఉన్న నేపథ్యంలో స్థల సేకరణ, ఇతర వాటి కోసం కలెక్టర్ ను కలిసేందుకు తొలి సంతకంపై ఆ పత్రం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు అధ్యక్ష, కారదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం వారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు, టీడీపీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులును కలిశారు. అలాగే కమ్మభవన్ లో పార్టీ సీనియర్ నాయకులు సరిపుటి సూర్యనారాయణ, నాగన్న ఇతర పెద్దలతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.

# జిల్లాల పునర్విభజనకు ఓకే

>> మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా మహనీయుల పేర్లను పెడుతున్నామన్నారు. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అద్దరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును వాసవీ పెనుగొండగా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ,కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.







తిరుమలలో పుష్పాలంకరణను తిలకిస్తున్న ఇఓ అనికుమార్ సింఘాల్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న టిటిడి ఛైర్మన్ నాయుడు, తిరుమలేశుని తెపోత్సవం

# టోకెన్‌లుంటేనే 'వైకుంఠం'లోకి

>> నిరంతరంగా మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు అల్పాహారం, కాఫీ, పాలు, అన్నప్రసాదాలు పంపిణీకి టిటిడి ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, పోలీసులు సిద్ధమయ్యారు. కాగా సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టు మెంట్లలో ఉన్న భక్తులకు ప్రశాంతంగా సాయంత్రం వరకు సర్వదర్శనం కల్పించారు. రాత్రి 7గంటల తరువాత పూర్తిగా క్యూలైన్ల లోనికి, కంపార్టుమెంట్లలోని భక్తులను అనుమతించలేదు. సాయంత్రం వరకు 37వేలమంది భక్తులకు మహాలఘువిధానంలో దర్శనం చేయించారు. ఆన్‌లైన్‌లో తొలిమూ దురోజులు నేడు, రేపు, ఎల్లుండి(30, 31, జనవరి1)కి సంబంధించి జారీచేసిన 1.79లక్షల టోకెన్లు కలిగిన భక్తులకే ఆలయంలోనికి అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులు తిరుమలకు చేరుకున్నా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ దరిదాపులకు కూడా రానీయడంలేదు. తిరుమలకొండపై పూర్తిగా పోలీసులమయంగా మార్చేసిన టిటిడి సామాన్యభక్తులను ఎక్కడికక్కడ కట్టడిచేసేందుకు సిద్దమయ్యారు. సోమవారం రాత్రికి సామాన్యభక్తులు లేక కొండ బోసిపోయింది.

**భారీగా తిరుపతిలోనే మకాంవేసిన భక్తులు:** తిరుమలేశుని ఆలయంలో ధనుర్మాసంలో నేటి నుండి జనవరి 8వరకు పదిరోజుల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడురోజులు నేడు, రేపు, ఎల్లుండి వరకు పూర్తిగా టోకెన్ ఉన్న భక్తులకే దర్శనాలు కల్పిస్తారు. అందుకు తగ్గట్లు టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లుచేశారు. సౌకర్యాలు కల్పించారు. అయితే షరామామూలుగానే తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా తిరుపతికి చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ప్రైవేట్ వాహనాల్లో, మినీ లారీల్లో, వ్యాన్‌లలో ముందుగానే తిరుపతికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అయితే వీరెవరికీ జనవరి 7వతేదీ వరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు లేకపోవడంతో మరో 72గంటల వరకు పడిగాపులు కాయాల్సిన పరిస్థితితప్పదు. పైగా తమిళనాడు నుండి వచ్చిన భక్తులు తమవెంట బియ్యం బస్తాలు, గ్యాస్‌స్టౌవ్‌లు, ప్లేట్లు అన్నీ తెచ్చుకుని ఇక్కడే వంటవార్పు కూడా చేసుకునే విధంగా తయారయ్యారు. దీంతో చాలావరకు తిరుపతిలోనే భక్తులు మకాం పెట్టేశారు. ఇప్పటికే తిరుపతిలో నిండిన భక్తులతో చిన్నాచితకా లాడ్జీలు కూడా గదులు పూర్తిగా నిండిపోయాయి. 50వేలమందికిపైగా తిరుపతిలోని ఆయా కేంద్రాల వద్ద తమతమ లగేజీలతో చేరుకున్నారు. అశేషసంఖ్యలో భక్తులు రోడ్లపైనే, ఖాళీస్థలాల్లో తిష్టవేశారు. వీళ్ళంతా వారే స్వయంగా వెంట తెచ్చుకున్న భోజనాలు, అల్పాహారం, తాగునీరుపై ఆధారపడ్డారు. సోమవారం సాయంత్రానికి తిరుపతి నగరంలో బయటినుండి వచ్చిన భక్తులతో కిటకిటగా మారిపోయింది. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోకముందే తిరుపతిలో సామాన్యభక్తులకు కష్టాలు తప్పలేదు. తొలినుండి తిరుపతి, తిరుమలలో జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ప్రణాళికాబద్ధంగా పోలీసు భద్రత కల్పించడంతో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మారింది. అయితే టిటిడి అధికారులు చేసిన భారీ ఎత్తున ప్రచార ప్రకటనలు మాత్రం సామాన్యభక్తులకు చేరలేదనేది అర్థమవుతుంది.

**తిరుమలలో భారీగా వివిపిలు:** ధనుర్మాసంలో తిరుమల ఏడుకొండల వేంకన్న ఆలయంలో వేకువజామున వైకుంఠద్వార దర్శనం తెరచుకోవడంతో ,రాజ్యాంగపరిధిలోని వివిపిలు సుప్రీంకోర్టు, రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా జడ్జిలు, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబంతో రావడం, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు భారీగా సోమవారం రాత్రికి తిరుమలకు చేరుకున్నారు. వీరందరికీ పద్మావతి అతిథిగృహాల ప్రాంతం, చివరకు నందకం, వకుళమాత విశ్రాంతి గృహాలు, నారాయణగిరి విశ్రాంతి భవనాలు కూడా గదులు కేటాయించడం విశేషం. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రకు చెందిన పలువురు న్యాయమూర్తులు, మంత్రులు, డిప్యూటీ స్పీకర్లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, టిటిడి బోర్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులు, ఎంఎల్‌సిలు భారీసంఖ్యలో తిరుమలలో ఉన్నారు. వివిపిలకు కూడా సామాన్యభక్తుల గదులు కేటాయించడం మరీ టిటిడి వసతి కల్పన అధికారులకు చీవాట్లు తప్పలేదు. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు వివిపిలను సంతృప్తిపరిచేలా కార్యాచరణ అమలుచేశారు.

**తెల్లవారుజామున తెరచుకున్న వైకుంఠద్వారాలు:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాన్ని వేకువజామున 1.45గంటలకు శాస్త్రోక్తంగా తెరిచారు. ముందుగా స్వామివారికి ఏకాంతంగా నిత్యకైంకర్యాలు నిర్వహించి ,ప్రోటోకాల్ ప్రముఖులను అనుమతించారు. ఆ తరువాత మంత్రులు, ప్రజాప్రతినిధులను ఉదయం 4.30గంటలకు దర్శనాలు పూర్తిచేయించారు. ఉదయం 5గంటలకు టోకెన్ కలిగిన భక్తులను ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనం కల్పించారు.టిటిడి భారీగా ఏర్పాట్లుచేసింది.

## వారం - వర్జ్యం

30-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.7.50, ఏకాదశి తె.5.01
భరణి రా.3.56, పూర్వాషాఢ కార్తె
వర్జ్యం : మ.2.42-4.08
దు.ఉ.8,50-9.35
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సకుటుంబ సమేతంగా దూర ప్రాంత ప్రయాణాలు చేస్తారు. మొంకితనం కన్నా సర్దుకుపోవటమే మేలు.

**వృషభం:** వ్యక్తిగత సమస్యల నుండి బయట పడతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వస్త్రలాభం.

**మిథునం:** నూతన ప్రయత్నాలు లాభిస్తాయి. ఎదుటివారి విషయంలో జోక్యం వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** ఉద్యోగంలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు ప్రభుత్వపరంగా ఆహ్వానాలు అందుకుంటారు ధనలాభం.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు ముమ్మరం చేస్తారు. వస్తు కొనుగోలు.

**తుల :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు. ఆస్తివివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతులు, విదేశీపర్యటనలు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహనసౌఖ్యం.

**మకరం:** నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారితీస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** చేపట్టిన పనులు సాఫీగా సాగుతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. సోదరుల కలయిక.

**మీనం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రామ పంచాయతీల విభజన, విలీనానికి తాత్కాలిక బ్రేక్

## కోర్టు కేసులు, జనగణన, పాలకవర్గ పదవీకాలం ప్రధాన కారణాలు

## రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వచ్చే అవకాశం

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీల విభజన, విలీన ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసే దిశగా ప్రభుత్వం కీలక న్ణియం తీసుకునే అవకాశం ఉంది. పంచాయితీల పాలకవర్గాల పదవీ కాలం ముగియక ముందే విలీన ప్రతిపాదనలపై కీలక సవరణలు తీసుకురావాల్సిన పరిస్థితి కానీ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, అలాగే రాబోయే జనగణన ప్రక్రియను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అయితే, పంచాయితీ పాలకవర్గాల పదవీకాలం ఇంకా కొనసాగుతుండటం వల్ల మధ్యలో విలీనాలు చేపట్టడం సరైంది కాదన్న అభిప్రాయం. పలు పరిపాలనా, చట్టపరమైన సవరణలు పరిశీలనలో ఉండటం ఈ అన్ని అంశాలను సమీక్షించిన తర్వాతే...విభజన లేదా విలీన ప్రక్రియను కొంతకాలం నిలిపివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప ్పటికే కొన్ని గ్రామపంచాయితీలు విభజన లేదా విలీనానికి సంబంధించి తీర్మానాలు కూడా ఆమోదించాయి. ఆయా తీర్మానాలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో పంచాయితీకమీషనర్ కార్యాలయానికి పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ఫైళ్ళను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం...రెండు రోజుల్లో గ్రామపంచాయితీల విభజన, విలీన ప్రక్రియ వాయిదాకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పంచాయితీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విభజన, విలీన ప్రక్రియపై మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం ఇవ్వనున్నట్లు సమాచారం. అలాగే గ్రామీణ పరిపాలనలో మార్పులు, సిఫార్సుల అమలు, చట్టపరమైన సవరణలపై కూడా సమీక్ష జరిగే అవకాశం ఉంది.

# ప్రభుత్వ సలహాదారులుగా డా.మంతెన, శ్రీధర్

>> వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యం తోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్‌కు కూడా కీలక పదవి:** ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్‌రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్ర సారం, ప్రజలతో ప్రభుత్వకార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచ నలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్‌రావు ప్రముఖ కార్టూనిస్ట్‌గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు.ఓ దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు. మంతెన సత్యనారాయణ రాజు, పోచం పల్లి శ్రీధర్‌రావు ఇద్దరూ రెండేళ్లపాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహద పడతాయని భావిస్తున్నారు.

# అన్ని ఆలయాల్లో శ్రీవారి సేవకుల విధానం

>> చేయాలన్నారు. వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే.కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగిం చుకునేలా చేయాలి. **ధాన్యం కొనుగోళ్లల్లో ఫిర్యాదులు రాకూడదు:** భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా.. కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. క్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 3 నుంచి 'తెలుగువారి అనురాగసంగమం'

**గుంటూరులో మూడురోజులపాటు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు - 20 ఎకరాల విస్తీర్ణంలో ఐదు ప్రధాన వేదికలు - వేదికల ద్వారాలకు మహాకవులు, కళాకారుల పేర్లు - శ్రీసత్యసాయి స్పిరిట్యువల్ సిటీలో భారీ ఏర్పాట్లు - హాజరుకానున్న మారిషస్ అధ్యక్షుడు, 52 దేశాల నుంచి ప్రతినిధులు**

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషకు పెద్దపీట వేయడం ప్రభుత్వం, ప్రజల బాధ్యత. దీని దృష్టిలో పెట్టుకుని తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్ లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షిస్తున్నారు.



ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్

**10 ఎకరాల్లో 5 వేదికలు:** మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శనల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 52 దేశాలతో పాటు మన దేశంలోని వివిధ తెలుగు సంఘాలకు ఆహ్వానాలు పంపారు. రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం: ఈనాడు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు పేరుతో 'రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం' ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పుస్తకాలు, హస్తకళలు, ప్రాచీన తెలుగు వైభవానికి సంబంధించిన అంశాలు ఉంచుతారు. ప్రధానవేదిక ప్రాంగణం ముందు భాగంలో రామోజీరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేదిక ద్వారాలకు కళాకారుల పేర్లు: అందుబాటులో ఉన్న మొత్తం ఐదు సభా వేదికల ద్వారాలకు సినారె, దాశరథి, దాసరి నారాయణరావు తదితర తెలుగు కవులు, కళాకారులు, సినీ దిగ్గజాల పేర్లను పెడుతున్నారు. భోజన శాలలకు డొక్కా సీతమ్మ, పింగళి వెంకయ్య, డాక్టర్ పి.వి.జె.రాజు వంటి ఎందరో మహనీయుల పేరిట ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. జనవరి 4వ తేదీన మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ఈ కార్యక్రమానికి హాజరై మంచి సందేశం ఇస్తారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. మారిషస్‌లో ఎక్కువమంది తెలుగువారు ఉండడంతో ఆహ్వానించామని గజల్ శ్రీనివాస్ చెప్పారు. అంతేకాకుండా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పూర్వపు సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులు, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి నలుగురు గవర్నర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్రాల ఎంపీలు సైతం హాజరవుతారని గజల్ వివరించారు. తెలుగుభాష అభ్యున్నతి, పరిరక్షణకు విశేష కృషి చేసిన సంస్థలు, ప్రతిభావంతులకు 80 పూర్ణకుంభ పురస్కారాలు, 40 విశిష్ట పురస్కారాలతో పాటు జీవన సాఫల్య పురస్కారాలనూ ప్రదానం చేయనున్నారు. వెయ్యిమంది కవులతో అమరావతికి సహస్ర కవితా నీరాజనం సమర్పించనున్నారు. దీనికితోడు పండితులతో సైతం అవధానం సాగనుండటం విశేషం. మొత్తం 25,000 మందితో కార్యక్రమాలు: వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో

## మారిషస్ దేశాధ్యక్షుడు శ్రీ ధరమ్ గోకుల్ రాక

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ, గుంటూరు ప్రాంగణంలో జరగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు మారిషస్ దేశాధ్యక్షులు శ్రీ ధరమ్ గోకుల్ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షుడు డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. 4 జనవరి 2026 ఉదయం 10 గంటలకు జరిగే తెలుగు వెలుగు సభకు ముఖ్య అతిథిగా సతీ సమేతంగా విచ్చేసి తెలుగు మహా సభలలో ఆయన సందేశం ఇవ్వనున్నారు. ప్రపంచ తెలుగు మహా సభలకు ఒక దేశాధ్యక్షులు రావడం ఇదే ప్రథమమని, మన ఆంధ్ర ప్రదేశ్ కు ఇది ఎంతో గౌరవమని డా.గజల్ శ్రీనివాస్ అన్నారు.



# తిరుమల సమాచారం

## గోవిందనామస్మరణలతో మార్మోగిన కొండ

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం భక్తులు తరలి రావడంతో మంగళవారం ఉదయం గోవిందనామస్మరణలతో తిరుమల మార్మోగింది. ఆన్‌లైన్‌లో ఇప్పటికే టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు రావడంతో స్లాట్ల వారీగా అనుమతించారు. ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్న భక్తులు భక్తితో పులకించారు. టిటిడి అత్యుత్సాహం, ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంతో చాలావరకు భక్తులు దర్శనానికి రావడానికి సాహసం చేయలేదు,క్యూలైన్లను, భక్తులను క్రమబద్దీకరించడంతో ప్రశాంతంగా దర్శనాలు చేసుకునేలా చూస్తున్నారు. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు దర్శనానంతరం ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు.



## అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. 2026 నూతన ఆంగ్ల సంవత్సరం ముందు తిరుమలకు వచ్చిన ప్రముఖులు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రామకృష్ణారెడ్డి, కర్నాటకమంత్రి మల్లికార్జున, ఎంపి డాక్టర్ ప్రభమల్లికార్జున, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,చాంపియన్ చిత్రం బృందం రోషన్,మహేశ్, అనస్వరరాజన్, మాజీ ఎంపి లింగయ్య వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పటిష్ట వ్యూహం.. పక్కాప్రణాళికలతో ప్రశాంతంగా తిరుమల

**- వైకుంఠ ద్వార దర్శనాలకు భక్తులు సిద్ధం**

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం జారీచేసిన ఆన్‌లైన్ టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకోవడంతో అంతటా ప్రశాంతవాతావరణం నెలకొంది. సోమవారం రాత్రికి నేటి ఉదయం ఇడిప్ స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులు చేరుకోవడంతో వారంతా వైకుంఠమ్ 2క్యూలైన్లోకి వెళ్ళారు. ఈ క్యూలైన్లను సోమవారం రాత్రి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్‌ఒ మురళీకృష్ణతో కలిసి అనేక ప్రాంతాలను తనిఖీ చేశారు. భక్తులను నియంత్రించడమేగాక ప్రశాంతావాతావరణం నెలకొల్పారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తిరుమలకు భారీగా చేరుకున్నారు. సాయంత్రం 6గంటలకు వణికిస్తున్న చలికి సామాన్యభక్తులు గోవింద గోవింద నామంతో ఆలయం వద్ద అలంకరణలతో ముగ్ధులయ్యారు. తిరుమల,తిరుపతిలో పక్కావ్యూహంతో, పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు,పోలీసు అధికారులు కసరత్తుతో వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించి , క్యూలైన్ల ఏర్పాటు, పోలీసు,టిటిడి విజిలెన్స్ సిబ్బంది నియామకంతో భక్తులకు సాఫీగా క్యూలైన్లోనికి చేరుకుంటున్నారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించేలా చూస్తున్నారు. ఎక్కడా ఏ చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించి ప్రకటనలు చేయడంలో చాలావరకు భక్తులు ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకోలేక దర్శనానికి రావడానికి సాహసం చేయలేదనేది తెలుస్తోంది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తొలినుండి పక్కా వ్యూహంతో క్యూలైన్లను, భక్తులను క్రమబద్దీకరించడంలో అంతా సాఫీగా నడుస్తోంది. విఐపిలు భారీగానే తరలిరావడంతో గదులు దొరకని భక్తులు ఆలయం ముందు భాగంలో, ప్రత్యేక షెడ్లలో వసతిపొందారు. చలికి కొంత ఇబ్బంది కలిగినా దేవదేవుని వైకుంఠద్వార దర్శనంతో మోక్షం కలుగుతుందని విశ్వాసం సడలలేదు.



## వైకుంఠ ఏకాదశిన చిన్నపిల్లలకు జియో ట్యాగ్

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియో ట్యాగ్ విధానం ద్వారా తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిన్న పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమలలో జియో ట్యాగ్ విధానం అమలు చేయడంతో పాటు, ప్రత్యేక అధికారులు,మహిళా సిబ్బందిని నియమించడం జరిగింది. ఈ క్రమంలో ఈరోజు తిరుమలలోని బేడిఆంజనేయస్వామి ఆలయం వద్ద దర్శనార్థం వచ్చిన కౌశిక్ (వయస్సు - 5 సంవత్సరాలు బాలుడు తప్పిపోయినట్లు తండ్రి వెంకటేష్, పెర్ణంబట్టు (తమిళనాడు రాష్ట్రం) పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తక్షణమే స్పందించి, బాలుడికి ముందుగా కట్టిన జియో ట్యాగ్ ఆధారంగా అతని స్థలాన్ని గుర్తించి, తల్లిదండ్రులకు అప్పగించారు.

## జనవరి 10న పిఎస్ఎల్‌వి సి - 62 రాకెట్ ప్రయోగం

**- షార్‌లో ప్రారంభమైన సన్నాహాలు**



రాకెట్‌ను అనుసంధానిస్తున్న దృశ్యం

**సూళ్లూరుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త** ఒకపక్క విజయాలు, మరోపక్క విజయ పరంపరలు.. ఇలా ఇస్రో ఘనకీర్తి దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రయోగ విజయాల స్ఫూర్తితో ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట వేదికగా జనవరి 10వ తేదీన పిఎస్ఎల్‌వి సి-62 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్2 విజయం తర్వాత చేపడుతున్న మరో ప్రయోగమిది. ఈ ప్రయోగం డిసెంబర్ చివరి వారంలోనే జరగాల్సి ఉన్నప్పటికీ ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం కొంత ఆలస్యంగా జరగడంతో ప్రస్తుత పిఎస్ఎల్‌వి సి-62 ప్రయోగం జనవరి 10వ తేదీకి వాయిదా పడింది. ఈ ప్రయోగం ద్వారా ఇఓఎస్ ఎన్1 ఉపగ్రహంతో పాటు ఓ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహం, అమెరికాకు చెందిన మరో చిన్న ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌వి సి-62 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇఓఎస్ ఎన్1 ఉపగ్రహం వ్యవసాయం, వాతావరణం, భూపరిశీలన, నీటి వనరుల అన్వేషణ తదితర అంశాలపై అధ్యయనం చేసి డేటాను భూమికి చేరవేస్తుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని వ్యాబ్ (వెహికల్ అసంబుల్ బిల్డింగ్) మూడు దశలకు సంబంధించి అనుసంధాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 26వ తేదీన బెంగళూరు నుంచి శాటిలైట్ భారీ భద్రత నడుమ శ్రీహరికోటకు చేరుకుంది. శాటిలైట్ ప్రిపరేషన్ బిల్డింగ్‌లో ఉంచి తుది పరీక్షలు ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు అయిన వెంటనే రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. నూతన సంవత్సరంలో ఇస్రో ప్రప్రథమంగా చేపడుతున్న మరో ప్రయోగం ఇది.

## న్యాయశాఖ మరింత పటిష్టం

**ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం చర్యలు : మంత్రి ఫరూక్**



రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) 2025పై సమావేశమైన మంత్రివర్గ ఉప సంఘం

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం (లిటిగేషన్ పాలసీ) 2025" ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం మొదటిసారి భేటీ అయింది. సోమవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. సమావేశానికి హోంమంత్రి వంగలపూడి అనిత కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదు.. న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమావేశంలో మాట్లాడుతూ . కోర్టులలో అనవసర వ్యాజ్యాలను తగ్గించడం, సమస్యలకు సకాలంలో ప్రభావవంతమైన, ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని చూపడం, ప్రభుత్వ విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాజ్య విధానం 2025" ( ఏపీ స్టేట్ లిటిగేషన్ పాలసీ )పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కోర్టులపై అధిక భారాన్ని నివారించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు. ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం, లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తదుపరి జీవోఎం సమావేశం నాటికి ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెప్పించాల్సిందిగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి సూచించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల లిటిగేషన్ పాలసీ వివరాలు కూడా మంత్రివర్గ ఉప సంఘానికి తెలియ జేయాలని కార్యదర్శి ని ఆదేశించారు.

## యేడాది కావస్తున్నా, తిరుపతిలో 'వైకుంఠ' తొక్కిసలాట కేసులో ఏమి తేల్చారో?

**- తప్పిదాలపై ఇంకా స్తబ్దుగా కమిషన్ నివేదికలు!**

**తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది జనవరిలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు కల్పించే సమయంలో 2025 జనవరి8వతేదీ రాత్రి తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఎవరి తప్పిదమనేది నేటికీ మిస్టరీ తేలడం లేదు. ఈ ఘటనలో అప్పట్లో ఏకంగా తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల కౌంటర్ల ప్రాంతంలో బందోబస్తు విధుల్లో ఉన్న తిరుపతి నగరక్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి ఎస్వీగోశాల డైరెక్టర్ హరనాధరెడ్డిని అదేరోజు సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఇంకా అక్కడ విధుల్లో ఉన్న అప్పటి టిటిడి జెఇఒ గౌతమి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్‌పై తక్షణం బదిలీ వేటుపడింది. ఆ తరువాత ఈ తొక్కిసలాటఘటనకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీకి ముందు తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించలేకపోవడమే కారణమని పలువురు క్షతగాత్రులైన బాధితులు స్విమ్స్,రుయా ఆస్పత్రుల్లో చికిత్సపొందిన సమయంలోనే సిఎం చంద్రబాబుకు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ఘటనలో జనవరి 8వతేదీ రాత్రి విశాఖపట్నం తాటిచెట్లపాలెంకు చెందిన లావణ్యస్వాతి(37), కంచర్ల పాలెంకు చెందిన శాంతి(35), మద్దెలపాలెంకు చెందిన రజని (47), నరసరావుపేట రామచంద్రాపురంకు చెందిన బాబునాయుడు(51), తమిళనాడు సేలంజిల్లా మేదారిగ్రామంకు చెందిన మల్లిగ(50), పొల్లాచ్చికి చెందిన నిర్మల(45)అర్ధాంతరంగా ప్రాణాలుయకోల్పోయిన ఉదంతం విదితమే. మరో 50మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఈ విషాద ఘటన జనవరిలో దక్షిణ భారతదేశంలోనే పెద్ద దుమారం రేపింది. ఈ కేసులో కీలక విషయాలు వెలుగులోకి తీసుకురావడానికి, ఇంకా బాధ్యులైన పోలీస్, రెవెన్యూ, టిటిడి విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలకు విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ సత్యనారాయణమూర్తిని విచారణ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. ఆయన నేతృత్వంలోని కొందరు సిబ్బంది ఏకంగా ఐదునెలలు తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్ నుండి విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, అప్పటి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరచారి, పూర్వ జెఇఒ గౌతమి, పూర్వ సివిఎస్ఒ శ్రీదర్‌లను పలు దఫాలుగా విచారణ చేశారు. దీనిపై ప్రత్యేక నివేదిక రూపొందించారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణాలు తీసిందనేది బాధితుల ఆరోపణలు. విచారణ కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టీస్ సత్యనారాయణమూర్తి ఎదుట తమ వాదన వినిపించారు. ఈ ఏడాది జనవరిలో వైకుంఠద్వార దర్శన టోకెన్లకోసం తెలుగు రాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్రల నుండి భారీగా భక్తులు తరలివచ్చిన సంగతి తెలిసిందే.

## స్థానిక ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ కావాలి : ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త** అతిత్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు వన్‌సైడ్ కావాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కీలకం అన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఆయన పాదాభివందనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు అధిష్టానం తప్పక గుర్తింపు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో మరే ఇతర నియోజకవర్గానికి లేనివిధంగా సిఎం చంద్రబాబునాయుడు పదవులు సైతం కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, స ంక్షేమ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు చేస్తున్న మంచిని వివరించాలన్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు 2024తర్వాత అనే రీతిలో సిఎం చంద్రబాబు చొరవ చూపుతూ కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మలచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

## కొత్త సంవత్సరం సందర్భంగా మద్యం విక్రయ సమయాల పొడిగింపునకు అనుమతి

**విజయవాడ డిసెంబర్ 31. ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ , ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదికను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతులను అనుసరించి ఏ4 మద్యం దుకాణాలు డిసెంబర్ 31, 2025, జనవరి 1, 2026 రాత్రుల్లో అర్ధరాత్రి 12.00 గంటల వరకు మద్యం విక్రయించవచ్చు. అలాగే 2బీ (బార్లు), సి 1 (ఇన్‌హౌస్), ఈపిఐ(ఈవెంట్ పర్మిట్), టీడీ1 (ఇన్‌హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం విక్రయించడానికి, రెస్టారెంట్ సర్వీస్‌లకు అనుమతి పొందాయి. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలులో ఉన్న విధానానికి అనుగుణంగా ఈ సడలింపు ఇవ్వబడిందని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం లేదా అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌లు అవసరమైన చర్యలు తీసుకోవాలని

## అంటువ్యాధుల నియంత్రణకు రాష్ట్ర స్థాయి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంటువ్యాధుల నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఈ టాస్క్ ఫోర్స్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

మొత్తం 24 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. జాతీయ స్థాయి వైద్య సంస్థ నిపుణులు, రాష్ట్ర పశుసంవర్ధక, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, వ్యవసాయ శాఖ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో అంటువ్యాధులు (డెంగీ, మలేరియా, డయేరియా టీబీ, లెప్రసీ)ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు, అకస్మాత్తుగా వ్యాధులు వ్యాప్తి చెందిన సందర్భాలలో తక్షణమే చేపట్టవలసిన నియంత్రణ చర్యలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి వ్యూహాత్మక ప్రణాళిక (స్ట్రాటజిక్ ప్లాన్) రూపొందిస్తుంది. ఆసుపత్రుల సన్నద్ధత, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల అమలు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ విధులు , తదితర అంశాల గురించి ఈ ప్రణాళికలో పొందుపరచనున్నారు . ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై రాష్ట్రంలో అంటువ్యాధుల కేసుల స్థితిగతులు, అమలవుతున్న నియంత్రణ చర్యలు, ఇతర సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తుంది.

## సిఎం చంద్రబాబునాయుడుకి మా ప్రాంత ప్రజానీకం ఆజన్మాంతం రుణపడి ఉంటాం

**: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**నెల్లూరు, డిసెంబర్ 29,** ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా ప్రజలకు తాను వెన్నంటి ఉంటాననంటూ ఆవేదనను గుర్తించి.. కలువాయి, రాపూరు, సైదాపురం, మండలాలను యధావిధిగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తూ.. నిరుద్యోగ యువతకు భరోసాగా.. కృష్ణపట్నం పోర్ట్సు, పారిశ్రామికవాడల పరిధిలోని చిల్లకూరు, గూడూరు, కోట మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో విలీనం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నేటి మంత్రివర్గ సమావేశం ద్వారా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం. నెల్లూరు జిల్లా ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ చారిత్రాత్మక నిర్ణయం చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.

## డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండికి 50 వినతులు: సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి, డిసెంబరు 29 ప్రభాతవార్త** ఎపిఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమం ద్వారా 50 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను విన్నవించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం, విద్యుత్ లైన్ మార్పు, లోఓల్టేజ్ సమస్య, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, బిల్లింగ్ తదితర సమస్యలు వీటిలో వున్నాయి. వినియోగదారుల సమస్యలపై సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 18/ఓ.ఓ./2025-26/భీమవరం, తేది: 19.12.2025
పశ్చిమగోదావరి జిల్లాలో (ర.భ) భీమవరం డివిజన్‌లో భవనములు మరమ్మతులు (Judicial Building) 1 పనికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వ్యయం: రూ.25.00 లక్షలు. టెండరు షెడ్యూళ్లను తేది: 26.12.2025 మ.2.00 గం. నుండి 13.01.2026, మ.2.30 గం. వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://tender.apeprocurement.gov.inలో చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, భీమవరం
DIPR.No.18575/CL/Advt/1/1/2022-23, తేది: 29.12.2025

AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD.
Project Office, Rayapudi, Amaravati, AP - 522 237
Employment Notification No.2/2025, Dt. 29.12.2025
Notification is hereby issued for engagement of services in AGICL, Amaravati on contract basis. Online application is available in the APCRDA & AGICL website in careers tab and can be submitted from dt.30.12.2025 to dt.18.01.2026. For further details, please visit https://crda.ap.gov.in & www.agicl.org

| Sl. No | Name of the Post | Nos |
|---|---|---|
| 1 | Chief Financial Officer | 1 |
| 2 | Company Secretary | 1 |
| 3 | Chief Business Officer | 1 |
| 4 | Investment Lead | 1 |
| 5 | Sr. Executives- Investment Promotion | 2 |
| 6 | Executive- Investment Promotion | 2 |
| 7 | Finance Expert | 1 |
| 8 | PPP Expert | 1 |
| 9 | Manager Marketing | 1 |
| 10 | Sr. Exe (Content writer, Advertisement and Communication - PR) | 3 |

Sd/- Managing Director, AGICL, Amaravati.

వినడంలో మనిషి తొందరపడాలి. కానీ మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

# మేధో వలసలను ఆపలేమా!

కొందర్ని తమ దేశం బహిష్కరించవచ్చు. ఒక దేశాన్ని కొందరు తృణీకరించవచ్చు. కానీ మేధస్సు లేమితనం మందకొడి జనం ఉన్నంత కాలం ఆయా దేశాలు మన జాలవు. ఇలాంటివి గుర్తించిన పాలకులు మాత్రం ఇతర దేశాల నుంచి మేధావులను తెచ్చుకుంటుంటాయి. ప్రపంచంలో ఈ అంశాలపై చిత్ర విచిత్రమైన పరిస్థితులు దాపురించాయి. తాజాగా పాకిస్థాన్ నుంచి మేధో వలస ప్రారంభమైంది. తాజా అంశాలను పరిశీలిస్తే పాకిస్థాన్ నుంచి మేధావులు తమ సొంత దేశాలకుతిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఆ దేశంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులను బేరీజు వేసుకుని డాక్టర్లు, ఇంజినీర్లు, అక్కౌంటెంట్లు అక్కడ ఉండలేక వేరే దేశాలకు లేదా తమ సొంత దేశాలకు వెళ్తున్నారన్న సమాచారం లభించింది. గత రెండేళ్లుగా చాపకింద నీరులా వలసలు ప్రారంభమయ్యాయి. ఫలానా కారణం అని చెప్పకుండా మంచి ఆఫర్‌లు వచ్చాయనో, మానసికంగా అక్కడ ఉండలేకపోతున్నామనే భావనతో బయటికి వచ్చేస్తున్నారు. ఇంటి బెంగ మరి కొందరికి. పాకిస్థాన్‌లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం, రాజకీయ అస్థిరత, భవితపై అపనమ్మకంతో 'పాక్'కు స్వస్తి చెబుతున్నాయి. గత రెండేళ్ల కాలంలో పాకిస్థాన్ నుంచి ఐదువేల మందికి పైగా డాక్టర్లు,11వేల మంది ఇంజినీర్లు, 13వేల మంది అక్కౌంటెంట్లు తరలివెళ్లిపోయారు. మేధస్సు కలిగిన విదేశీయులను మాత్రమే అమెరికా ఉంచుకోవాలనుకుంటోంది. అలాంటి సుగుణాలేమీ లేని వారిని నజరానాలు ఇచ్చి మరీ పంపేస్తోంది. కాగా పాక్ నుంచి ఖాళీ చేస్తున్న మేధో యువత కారణంగా దేశ భవిత ప్రశ్నార్థకమవుతోంది. వీటితోపాటు సౌదీ అరేబియా సంగతి చూద్దాం. ఈ యేడాది అత్యధికంగా భారతీయులను స్వదేశానికి డిపోర్ట్ చేసిన ఘనత ఆదేశానిది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఇటీవల రాజ్యసభకు సమర్పించిన నివేదిక ఎన్నో సంచలన వివరాలను బయటపెట్టింది. 2025లో ప్రపంచ చిత్రపటంలోని 81 దేశాలు దాదాపు 24,600 మందిభారతీయులను ఇంటికి పంపేసింది. బతిమాలో, బామాలో హెచ్చరించో బెదిరించో అన్నది ఇక్కడ అప్రస్తుతం. సౌదీ అరేబియా నుంచి 11 వేల మంది భారతీయులు ఏమయితైనేం వెనక్కి వచ్చేసారు. అమెరికా నుంచి డిపోర్ట్ అయిన భారతీయులు 3,800మంది. అందరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే కాదు,విద్యార్థులు ప్రైవేట్ ఉద్యోగులూ ఉన్నారు. సైబర్ ముఠాలతో సంబంధముండి కేసుల్లో చిక్కుకున్న 1,469 మందిని నిర్దాక్షిణ్యంగా భారత్‌కు పంపేసింది.వీరిలో ఎక్కువమంది తెలుగువారే ఉండటం దురదృష్టకరం. వీసా కాలపరిమితి తీరడం, లేదా పొడిగింపు అనుమతి, వెసులుబాటుల్లేక, అనధికార ఉద్యోగాలు చేస్తూ దొరికి పోయిన వారు స్వగ్రామాలకు తిరిగి రావాల్సివచ్చింది. గల్ఫ్‌దేశాల నుంచి ఇలా వచ్చిన వారిలో ఎక్కువమంది విద్యార్థులు. ఈ యేడాది యుకె 170 మందిని, ఆస్ట్రేలియా 114 మంది, రష్యా 82 మంది, అమెరికా 45 మంది భారతీయుల్ని మాత్రమే భారత్‌కు పంపేసింది. కానీ 'డాలర్ డ్రీమ్స్'లో పడి దొడ్డిదారిన ఆయా దేశాల్లోకి వెళ్లిన వారికి తిప్పలు తప్పడంలేదు. ఇలాంటివి ఎవరూ ప్రోత్సహించకూడదు. ఇటీవల అమెరికాఅధ్యక్షుడు భారతీయుల్ని వెనక్కి పంపిన విధానంలో భారతీయులు ఆక్రోశం చెందారు. అక్రమ వలసలపై కఠిన చర్యల కారణంగా తమ ఉనికిని బయటకు తెలియకుండా కాలక్షేపం చేసినవారు కూడా అమెరికా విదేశాంగ శాఖకు దొరికిపోయారు.ప్రత్యేక సైనిక విమానంలో 'డిపోర్టు'చేసింది. కొన్ని సందర్భాల్లో వలసదారులు కాళ్లకు సంకెళ్లు తప్పలేదు. అంత అమానవీయ పరిస్థితులలో బయటపడ్డారు. ఇంటిముఖం చూశారు. పాకిస్థాన్ మనకు దాయాది దేశమైనందున ఇటీవల పహల్గాం ఉగ్రవాదదాడి అనంతరం ఆ దేశం ఇతరత్రా భారత్ అనుకూల దేశాల నుంచే కాక దాదాపు ఎక్కువ దేశాలు పాక్‌ను పక్కన పెట్టాయి. ఆ దేశం ఆర్థిక చక్రం మందకొడిగా తిరుగుతోంది. ఎవరు ఎలాఆదుకున్నా గట్టెక్కే పరిస్థితి లేదు. ఇలాంటి స్థితిలో భారత్ పాక్‌ల మధ్య ఎలాంటిస్థాయి యుద్ధమొచ్చినా పాకిస్థాన్ ఏమవుతుందో అంచనా చేయగలిగిన మేధావులే వలస వెళ్లిపోతున్నారు.దీనివలన పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ముప్పు తప్పదనే అంచనాలున్నాయి. ఈ వలసలతో ఆరోగ్యం, ఇంజినీరింగ్ ఫైనాన్స్ వంటి కీలక రంగాలు బాగా దెబ్బతిన్నాయి.పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పైచిందులేస్తూ వ్యవహరిస్తున్న తీరు కూడా అక్కడ మనుగడ సాగిస్తున్న మేధావులలో ఆగ్రహం వ్యక్తమైంది.రాబోయేకాలంలో అక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకుని వల సల బాటపట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్థాన్ తరచుగా జరిగే ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల కారణంగా యేటా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. దాంతో దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ముఖ్యంగా వైట్‌కాలర్ ఉద్యోగుల నుంచి భవిష్యత్ కోసం పాకిస్థాన్‌ను వీడాలని నిర్ణయించుకున్నారు. ఒకానొక దశలో ఈ వలసలపై వ్యాఖ్యానిస్తూ పాక్ ఆర్మీచీఫ్ ఆర్మీజనరల్ ఆఫ్ పాకిస్థాన్ మునీర్ వ్యాఖ్యలు ఎంతోవ్యంగ్యంగా వినవస్తుతున్నాయి. ఈ బ్రెయిన్ డ్రెయిన్‌ను అంతర్జాతీయ సమాజానికి పాక్ఇస్తున్న బహుమతి అనే ధోరణిలో 'బ్రెయిన్ డ్రెయిన్'గా అభివర్ణిస్తుంటే మేధావి వర్గాలు మునీర్ అహంభావపు మాటల్ని నిరసిస్తున్నారు.కొసమెరుపు ఏమిటంటే పాక్ నుంచి వైట్‌కాలర్, అసంఘటిత నైపుణ్య కార్మికులతోపాటు బిచ్చగాళ్ల కూడా ఆ దేశంలో ఉండటానికి ఇష్టపడటం లేదు.

పూలకు సూర్యకాంతి ఎంత ముఖ్యమో, మానవాళికి చిరునవ్వు అంతముఖ్యం.



ఎడిసన్

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



జియోర్జ్ ఎలియట్

# ప్రజావాక్కు



## సమన్వయమే సుసంపన్న పాలన

ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ప్రధానమంత్రి ఆలోచనాత్మకమైనదిగా, దిశానిర్దేశకంగా ప్రశంసించడం దేశ పరిపాలనా వ్యవస్థలో సహకార సమాఖ్య భావన ఎంత కీలకమోమరోసారి స్పష్టంచేసింది.కేంద్రం-రాష్ట్రాల మధ్య బలమైన అనుసంధానం ఉన్నప్పుడే పాలన ఫలప్రదంగా ఉంటుందన్న సత్యాన్ని ఈ సమావేశం ప్రతిబింబించింది. ప్రధాన కార్యదర్శులు రాష్ట్రపరిపాలనకు మెదడు లాంటవారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే విధానాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే బాధ్యత వారిపైనే ఉంటుంది. ఈ నేపథ్యంలో వారితో నేరుగా సంభాషణ జరపడం ద్వారా, కేంద్రంఆదేశాలకే పరిమితంకాకుండా,భాగస్వామ్య పాలన వైపు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. సమావేశాల్లో పాలనా సంస్కరణలు, సేవల సమర్థ పంపిణీ, పరిపాలనా సామర్థ్యం వృద్ధి వంటి అంశాలపై జరిగిన చర్చలు కాలానికి తగినవే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

తెలుగు రాష్ట్రాలప్రభుత్వాలు ప్రయాణికుల రక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను నిరంతరము పర్యవేక్షిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి.ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.ప్రభుత్వాలు రోడ్డుప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపటాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలను అతిక్రమిస్తున్నప్రైవేటుట్రావెల్స్ యాజమాన్యలను కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వాలు సురక్షి త రవాణాకై రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి.

- కె.రామకృష్ణ, నల్గొండజిల్లా

## వైభవం రావాలి !

దేశవ్యాప్తంగా 2024 -25 విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని ప్రభుత్వ పాఠశాలలు 5149 ఉన్నట్లు, వీటిలో అత్యధికంగా తెలంగాణాలోనే 2081 ఉన్నట్లుగా కేంద్ర విద్యాశాఖ ఇటీవల పార్లమెంటుకు సమర్పించిన ఓ నివేదికలో పేర్కొంది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలకు వైభవం వచ్చేలా చేయాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

## న్యూ ఇయర్ వేడుకలలో అప్రమత్తంగా ఉండాలి

యువత డిసెంబర్ 31రాత్రి సంబరాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2025లో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2026 నూతన సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగుపెట్టాలని యువత ఆశిస్తూ నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటారు. సంబరాల సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి. అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడే అవకాశాలు ఉంటాయి.వీటన్నిటిని దృష్టిలోపెట్టుకుని యువత బాధ్యతగా శాంతియుతంగా సంబరాలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకునేలా చూడాలి.

- మిద్దె సురేష్,నాగర్ కర్నూల్ జిల్లా

## ఉపాధి హామీ స్ఫూర్తి పోకూడదు

సామ్రాజ్యవాద విధానం అవలంబించే నేటి ప్రపంచంలో చుక్కానిలా తీసుకొచ్చిన ఉపాధిహామీ స్ఫూర్తి పోకూడదు అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలుడ్యూరబుల్ అస్సెట్స్ మీద దృష్టి పెట్టాలి. పండ్ల తోటలు మీద దృష్టి పెట్టాలి. తెలంగాణలో పండ్ల తోటల వృద్ధి, కూరగాయాల తోటలు అభివృద్ధి చేయాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఏ లక్ష్యం తొని అయితే ఉపాధి హామీ ప్రవేశ పెట్టబడిందో ఆ లక్ష్యం చేరాలి. ఇప్పుడు రాష్ట్రాలు చేయాల్సింది ఏమిటి సంక్షేమం పేరుతో అప్పులు తెచ్చి పప్పు బెల్లంలాగా పంచకుండా 40 శాతం నిధులు కేటాయించి పలవంతమైన ఉపాధి హామీ తెలంగాణలో సాధ్యం అని చూపాలి. ఇలా చేయడం వల్ల రైతులు లేదా కూలీల జీవన ప్రమాణ స్థాయిలు పెంచవచ్చు..

- భారత అవినాష్, జనగామ

## పెరుగుతున్న వాయు కాలుష్యం

దేశంలో మహా నగరాలు వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుని ఉన్నాయి. దేశరాజధాని అందులో ప్రధానంగా ఉంది. పౌరులు తమ సొంత జీవన ప్రదేశాలను విడిచి వెళ్లలేరు. నివారణ చర్యలుకాగితాలమీదే ఉన్నంతకాలం వ్యక్తులబాధ్యత ,ఇంగితం ఉండదు. ప్రకృతి రక్షణ, అవసరాల నియంత్రణ మరచిపోతే తెలియకుండానే హానికర వాయువులు ప్రవేశించి వింత వ్యాధులు ప్రబలి, వైద్యానికి నోచుకొని దుస్థితి వస్తుంది. ఇది ఏ రీతిలో మనిషికి గొప్పతనం. అభివృద్ధి చేసే దిశలో ఏ రంగమైన దాని ప్రతికూలతలు సమాంతరంగా చూడాల్సిందే. ఈ విషయంలో ఆచరణ వివక్ష రహితంగా ఆదేశాలు ఉండాలి.

- బి. మేఘనాదం, విశాఖపట్నం

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భార్యలకు పదవులు, భర్తలకు అధికారాలు!

*గత మూడు పర్యాలుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా, గతంలో సుచేతా కృపాలాని, షీలాదీక్షిత్, మాయావతి, జయలలిత, వసుంధర రాజే, ఉమాభారతి, రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అంతెందుకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం సీతక్క,కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు. ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి, స్వతహాగా నిర్ణయాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవం గాదా! కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారినీ స్వంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికి నిదర్శనమో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు. క్రమంగా అర్థమవుతుంటాయి. వారికి ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజ్యాంగం పరంగా ఎవరి హక్కులను కాలరాయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతిఒక్కరిపైఉన్నది. ఇకనైనా మార్పురావాలి.*

డా.పోలం సైదులు

గ్రామపంచాయతీలకు సర్పంచ్ నియామకాలు జరిగిపోయాయి. డిసెంబర్ 22న అధికారికంగా ప్రమాణస్వీకారాలుచేసి గ్రామ నూతన పాలకుల కొలువుదీరారు.1992లో 73వ రాజ్యాంగ సవరణ, ఆర్టికల్ 243డి ప్రకారం స్థానిక సంస్థల్లో మహిళలకు33శాతం రిజర్వేషన్ కల్పించగా, దానిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నివిభాగాల్లో మహిళా రిజర్వేషన్ 50శాతానికి పెంచి అమలు చేస్తున్నారు. దీనివల్ల సగంమంది మహిళలు గ్రామపంచాయతీలకు నాయకత్వం వహిస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 6వేలకుపైగా మహిళలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. అందులో జనరల్ స్థానాలలో 2446, బీసీ మహిళల స్థానాలు 942,ఎస్సీ మహిళల స్థానాలు 908, ఎస్టీ మహిళలు 1434 స్థానాలు పొందగా, అందులో అత్యధికంగా నల్గొండజిల్లాలో 404 మహిళా సర్పంచ్ స్థానాలుండడం గమనార్హం. పూర్వం ఆడవారంటే వంటింటికే పరిమితం, వారిపై చులకన భావన ఉండేది. అలాగే ఆడశిశువులను కనడానికి, చదివించడానికి శ్రద్ధ వహించేవారుకాదు. అలాంటి వివక్షత నుండి కాలక్రమేణా వచ్చిన మార్పుల వలన నేడు మహిళలు అన్నిరంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు పొందుతున్నప్పటికి ఇంకా అక్కడక్కడా కొంత వివక్షతకు గురవుతున్నారనడంలో నిజం లేకపోలేదు. ఆనాడు భారతీయ మెదటి మహిళా అధ్యాపకురాలుగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే మొదలుకొని, నేటి వాస్తవిక సమాజంలో ఎందరో మహామణుల కృషి ఫలితంగా నేడు వారికంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకోవడమే గాకుండా 'మాకెవరుసాటి మాకు మేమేసాటి' అనేలా మగవారుచేసే ప్రతిపనిని చేస్తూ నిరూపిస్తున్న తరుణం. ఒక్కరంగంలో కాకుండా ప్రతిరంగంలోకి ప్రవేశించి మహిళసత్తా అంటే ఏంటోనని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శమహిళలెందరో ఉన్నారు. అలాగే సాహిత్యరంగంలో సైతం ఎందరో మహిళలు ఎన్నో రచనలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుంటున్న దాఖలాలున్నాయి. ఇవియే కాకుండా విభిన్నరంగాలలో మహిళామణులు తమ కంటూ ఒకస్థానాన్ని ఏర్పరచుకొని మేముసైతం అనిచెప్పే సందర్భంలో ప్రస్తుత మహిళలోకమున్నది. ప్రత్యేకంగా పాలకవర్గంలో మహిళామూర్తులు ఆదర్శవంతమైన పాలన గావించి తమ ధైర్యసాహసాలను చెప్పకనే చెప్పడం జరిగింది. అలాంటి సందర్భంలో గ్రామీణప్రాంతాలలో దానికి విరుద్ధంగా జరుగుతుందని చెప్పడంలో ఎలాంటి అబద్ధం లేదు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ల కారణంగా ఎన్నికైన మహిళా వార్డుమెంబర్లు, సర్పంచులు, రాజకీయ నాయకులు అవకాశం రాకపోవడంతో వారిభార్యలను, తల్లులను ఎన్నికల బరిలో దిగబెట్టి, ఆయా స్థానాలను చేజిక్కించుకోవడం జరిగింది. కానీ వారిని కేవలం సంతకాలకే పరిమితం చేసి,వారిస్థానాలలో భార్యచాటు భర్తలా అధికారాలను చెలాయించడం జరుగుతుందంటే మహిళలకు మగవారిచ్చే గౌరవం ఏపాటిదో తెలియకనే తెలుస్తుంది. కార్యాలయాలలో ఎన్నికకాబడిన మహిళామణులున్నా కూడా ఏదైనా అవసర నిమిత్తం వెళ్లితే, ముందుగా వారిభర్తను లేదా కుమారుడిని కలిసి విషయంచెప్పి అనుమతి తీసుకుంటేగానీ పనికానీ పరిస్థితి దాపురించిందంటే అతిశయోక్తిలేదు. బయటి ప్రపంచానికి మగవారికి సమానంగా గౌరవిస్తున్నట్లు చట్టాలు చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో చేసేపని దేనికిసూచియో అర్థంకానీ పరిస్థితి.



ఎందరో ఆదర్శ మహిళలు పోరాడి, రాజ్యాంగపరంగా వారికంటూ స్థానాలుండాలని పోరాడితే ఇలాంటి అవకాశాలు పొందడం జరిగింది. కానీ చివరికి అధికార చెలాయింపు, నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ వారికీ లేకపోవడమనేది బాధాకరం. ప్రస్తుత సమాజంలో చాలా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నదంటే కారణం ఆ కుటుంబ బాధ్యతలను మహిళామణులు లేదా భార్యభర్తలిద్దరు కలిసి చూసుకోవడ మనేది నగ్నసత్యం.అలాంటి తరుణంలో పూర్తిగా నిర్ణయ బాధ్యతలు వారికే ఇస్తే గ్రామాన్ని సైతం బాగుపరుస్తారు కదా! ఎందుకీ ఈ ఆడచాటు మగపెత్తనం?అనే అనుమానం కలగకమానదు. అంటే రాజ్యాంగపరంగా వారికంటూ అవకాశాలిస్తూ,వాటిని మగవారు చేతులోకి తీసుకోవడం సరైనపద్ధతేనా? ప్రభుత్వాలు వీటిపైదృష్టి కేంద్రీకరించి సరైనచర్యలు తీసుకోని,వారికీ ప్రత్యేక శిక్షణలిస్తూ, స్వతహాగా నిర్ణయం తీసుకునేలా, వారితరుపున మగపెత్తనం లేకుండే విధంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఇలాచేయని యెడల స్థానిక సంస్థలలో ఆడవారికి ప్రత్యేక రిజర్వేషన్స్‌వలన ఎలాంటి ఫలితం లేదని గ్రహించాలి. కావున ఎన్నికలలో గెలిచిన మహిళలకు పూర్తిగా స్వేచ్ఛ ఉండేలా, వారిపై వారి కుటుంబ సభ్యుల నియంత్రణ లేకుండేలా, కార్యాలయాలలో ఆడచాటు మగపెత్తనం ఉండకుండా చర్యలు తీసుకుంటూ మహిళలకు వచ్చిన రిజర్వేషన్స్‌ను గౌరవిస్తూ, సహకరించే విధంగా ప్రభుత్వాలు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంటికి దీపం ఇల్లాలు' అంటారు. ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళల నిర్ణయాలే శిరో ధార్యం. అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయనడం సైతం జగమెరిగిన సత్యం.వారికి పూర్తి స్వేచ్ఛనిస్తే రుజువు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ ప్రధానిగా పగ్గాలుచేపట్టి, ఒక మహిళా శక్తి ఏంటో నిరూపించలేదా? ప్రతిభా పాటిల్ దేశప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి)గా విధులు నిర్వహిస్తే, ప్రస్తుతం ద్రౌపదిముర్ము విధులు నిర్వహించడంలేదా? గతంలో సుష్మాస్వరాజ్ ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయ లేదా? నిర్మలా సీతారామన్ ప్రస్తుత దేశ ఆర్థికమంత్రిగా సేవలందించడం లేదా? గత మూడు పర్యాలుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా, గతంలో సుచేతా కృపాలాని, షీలాదీక్షిత్,మాయావతి, జయలలిత, వసుంధర రాజే, ఉమాభారతి,రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అంతెందుకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం సీతక్క,కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహిస్తున్నారు.అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరోఉన్నారు.ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి, స్వతహాగా నిర్ణయాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవంగాదా!కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారినీ సొంత నిర్ణయాలుతీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికి నిదర్శనమో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుంది. పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు. క్రమంగా అర్థమవుతుంటాయి. వారికీ ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజ్యాంగం పరంగా ఎవరి హక్కులను కాలరాయ కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటుప్రతిఒక్కరిపైఉన్నది. ●

# పర్యావరణ పరిరక్షణ ఎన్నికల ప్రచారాస్త్రం కావాలి


మహమ్మద్ ఆరిఫ్

దేశ, రాష్ట్ర పాలకులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ప్రత్యేకంగా సమ్మిట్‌లు నిర్వహిస్తూ ప్రపంచ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామిక వేత్తలతో ఉదారంగా వ్యవహరిస్తున్నారు. వందలు, వేల ఎకరాలు కేటాయిస్తున్నారు. అందుకోసం వ్యవసాయ భూములు, నివాస స్థలాలను సేకరించడమే కాకుండా అడవులనూ అప్పనంగా అప్పగించేస్తున్నారు. దీంతో పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతున్నది. అభివృద్ధి పర్యావరణ పరిరక్షణను సరిసమానంగా చూడకపోవడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. పరిస్థితులు మరింత దిగజారుతుండడంతో ప్రజలు ఇప్పుడిప్పుడే మేల్కొంటున్నారు. అయితే అధికారంలోకి రావడానికి హామీల వరద పారించే జాతీయ, ప్రాంతీయ పార్టీలు పర్యావరణ పరిరక్షణను ఎన్నికల్లో ప్రధాన హామీగా ఎందుకు ప్రకటించడంలేదు అనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతున్నది.ప్రపంచ టాప్ టెన్ కాలుష్యనగరాల్లో ఐదు నుంచి ఏడువరకు నగరాలు భారతదేశంలోనే ఉండడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ నగరాల్లో నమోదవుతున్న ఏక్యూఐ స్థాయిలు ప్రజారోగ్యానికి తీవ్రముప్పుగా పరిణమిస్తున్నాయి.పారిశ్రామిక కాలుష్యం వల్ల రాజస్థాన్‌లోని బివాడిలో 300 నుంచి 400 మధ్య ఏక్యూఐ నమోదు అవుతున్నది. దేశ రాజధాని ఢిల్లీలో అయితే శీతాకాలంలో ఏక్యూఐ 400నుంచి 500వరకు చేరుకుంటున్నది. వాహనాల పొగ, నిర్మాణ ధూళి, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే పొగమంచు ఆ నగర గాలిని ప్రమాదకరంగా మారుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్, నోయిడా నగరాల్లో కూడా ఏక్యూఐ తరచూ 250 నుంచి 350 మధ్య ఉంటున్నది. హర్యానాలోని గురుగ్రామ్, ఫరీదాబాద్ నగరాల్లో వేగవంతమైన పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా ఏక్యూఐ 200 నుంచి 300 మధ్య కొనసాగుతున్నది. దీంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నా.. పాలకులు తగినంత చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ప్రపంచంలోనే అతి పురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళి పర్వతాలపై కేంద్ర నిర్ణయాలు, వాటిని సుప్రీం కోర్టు ఆమోదించడం ఇటీవల తీవ్ర చర్చనీయాంశమైంది. ఆరావళి పర్వతాలు ఉత్తర భారతానికి ఊపిరితిత్తుల్లాంటివి. ఈ కొండలు రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల్లో వాతావరణ సమతుల్యను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి.అయితే గనుల తవ్వకాలు, నిర్మాణ ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో జరుగుతున్న మార్పులు పర్యావరణవేత్తలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణానికి జరుగుతున్న హానిని గుర్తించిన ప్రజలు రాజస్థాన్ లోని జైపూర్, ఉదయ్‌పూర్, హర్యానాలోని గురుగ్రామ్‌లో శాంతియుత నిరసనలు చేపట్టారు.ముఖ్యంగా జెన్ జీ (యువత) బయటకు వచ్చి నిరసనలు తెలపడమే కాకుండా సేవ్ ఆరావళి హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంచేస్తూ నిరసన తెలుపుతున్నది. వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా మహమ్మారిలా విస్తరిస్తున్నది. శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, పిల్లల్లో అస్తమ కేసులు పెరుగుతున్నాయి. నగరాల్లో పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. అయితే ఇవన్నీ ఎన్నికల రాజకీయాల్లో పెద్ద అంశాలుగా మారడం లేదు. రోడ్లు, వంతెనలు, పరిశ్రమల అభివృద్ధి గురించి పెద్ద హామీలు వినిపిస్తున్నాయే కానీ ఆ అభివృద్ధి వల్ల వచ్చే కాలుష్యాన్ని ఎలా నియంత్రిస్తామన్న స్పష్టమైన ప్రణాళికలు కనిపించడం లేదు. రైతు, ఉద్యోగం, కులం, మతం వంటి అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుండగా పర్యావరణం ప్రభావం చూపే అంశంగా రాజకీయ నేతలు భావించడం లేదు.పర్యావరణ పరిరక్షణ ఫలితాలు ఐదేళ్లలో కనిపించవు. అవి దీర్ఘకాలంలో మాత్రమే తెలుస్తాయి. అవి ప్రజలను ఎలా ప్రభావితం చేయగలుగుతాయి అనే ప్రశ్నలు రాజకీయ నాయకుల నుంచే వినిపిస్తున్నాయి.అందుకే ఐదేళ్లలో ఫలితం చూపించలేని హామీలపై రాజకీయ పార్టీలు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంత మందికి రుణమాఫీ చేస్తాం? ఎన్ని ఉచిత పథకాలు ఇస్తాం? ఏకులానికి ఎంత రిజర్వేషన్ కల్పిస్తాం? అనేఅంశాలపై ఉన్న శ్రద్ధ,మీ పిల్లలకు స్వచ్ఛమైన గాలిని, కలుషితం లేని నీటిని అందిస్తాం అనే అంశాలు రాజకీయ పార్టీలకు, నాయకులకు కనిపించడంలేదు. అయితే ఐదేళ్ల కాలపరిమితితో ఆలోచించే నేతలకు దీర్ఘకాలిక దృష్టి లేకపోవడం అసలు సమస్య. అంతేకాకుండా పారిశ్రామికవేత్తల విరాళాలపై నడిచే రాజకీయ వ్యవస్థ. పర్యావరణ చట్టాలను కఠినతరం చేయడానికి వెనకాడుతున్నది. ప్రజల డిమాండ్లలో మార్పు వస్తేనే.. రాజకీయ పార్టీల ప్రాధాన్యతల్లో మార్పు వస్తుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలతో కూడిన స్పష్టమైన హామీలు ఇచ్చే నేతలు, పార్టీలకు ప్రజలు మద్దతు తెలిపితే రాజకీయ పార్టీలు,నాయకుల్లోనూ మార్పు వచ్చే అవకాశముంటుంది. తద్వారా పర్యావరణ పరిరక్షణ జరిగి.. భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుంది.ఓటర్లు ప్రశ్నిస్తేనే రాజకీయాలు మారుతాయి. అయితే ఆ మార్పు ఆలస్యమైతే దాని మూల్యం దేశంమొత్తం చెల్లించాల్సి ఉంటుంది.అయితే అభివృద్ధి, పర్యావరణం రెండూ పరస్పర విరుద్ధమైనవి కావని రాజకీయ వ్యవస్థ గ్రహించాల్సిన అవసరముంది. ●

# ఆరావళి శ్రేణిని రక్షించే దిశగా కేంద్రం

డా.ఎ. భాగ్యరాజ్

భూమి చరిత్రకే సాక్ష్యం ఆరావళి పర్వత శ్రేణులు. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన పర్వత వ్యవస్థలలో ఒకటి. హిమాలయాలకన్నా పురాతనమైనవి ఆరావళి పర్వతాలని సుమారు 250 కోట్ల ఏళ్ల క్రితం ఏర్పడ్డాయని చెబుతారు. ఇవి గుజరాత్‌లో ప్రారంభమై రాజస్థాన్, హర్యానా మీదుగా ఢిల్లీవరకు సుమారు 700కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. థార్ ఎడారిలోని ఇసుక తుఫానులు, ఎడారి విస్తరణ గంగా మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, యూపి వ్యాపించకుండా ఇవి సహజ రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలో అత్యధిక కాలుష్యం ఉన్నప్రాంతాలకు ఇవి 'గ్రీన్ లంగ్స్' లాంటవి. ఇవి గాలి నాణ్యతను పెంచడమే కాకుండా భూగర్భజల మట్టాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆరావళి శ్రేణి కేవలం సహజ అవరోధమే కాదు. వ్యవసాయం, జీవనోపాధికి మద్దతు ఇచ్చే చంబల్, సబర్మతి వంటి ప్రధాన నదులకు కూడా మూలం. ఈ పర్వతాలు రాగి, జింక్, సీసం, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మకరానా పాలరాయి వంటి ఖనిజాలకు నిలయం. తాజ్ మహల్ నిర్మాణానికి వాడిన రాయి కూడా ఇక్కడిదే.అందుకే మైనింగ్ మాఫియా దృష్టి ఈ పర్వతాలపై ఉంది. వాటిని కాపాడాల్సిన కేంద్రం రూల్స్ మార్చి మైనింగ్ మాఫియాకు సహకరిస్తోందన్న విమర్శలను ఎదుర్కొంటోంది. చుట్టుపక్కల ప్రాంతం కంటే కనీసం 200 మీటర్ల ఎత్తులో ఉన్న భూస్వరూపాలను మాత్రమే ఆరావళిలో భాగంగా పరిగణిస్తారని పేర్కొంటూ సుప్రీంకోర్టు నిర్వచనాన్ని ఆమోదించింది. దీనితో ప్రజల్లో వ్యతిరేకత రావడంతో కేంద్రప్రభుత్వం డిసెంబరు 24న ఆరావళి పర్యావరణ వ్యవస్థ దీర్ఘకాలిక రక్షణకు పర్వతశ్రేణిలో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయడంపై పూర్తి నిషేధాన్ని ప్రకటించింది. ఆందోళనకు కారణాలు ప్రపంచంలోని అత్యంత పురాతనమైన పర్వతాల్లో తొంబై శాతం పర్వతాల కేటగిరీలోకి రావని అటవీశాఖ, కేంద్రం తేల్చేసింది. అక్కడ మైనింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పర్యావరణవేత్తలు, కాంగ్రెస్ ఇతర పార్టీలు, అక్కడి ప్రజలుఆందోళన చేపట్టారు. సమాచారం వేగంగా తెలుసుకునే శక్తి, సోషల్ మీడియా ప్రభావం, ప్రశ్నించే ధైర్యం, అధికారాన్ని భయపడని తత్వం, ఈ తరం యువకులల్లోనేఉంది, అందుకే ఫలితం అందరి సహకారంతో కేంద్రం దిగివచ్చింది. సుప్రీం కోర్టుఎం.సి.మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2002) కేసు తీర్పు



లో ఆరవళి పర్వతవ్యవస్థ మొత్తం మైనింగ్కు పూర్తిగా నిషేధం అని చెప్పింది. 2009 తీర్పులో ఫరీదాబాద్- గురుగ్రామ్-మేవాట్ ప్రాంతాల్లో ఆరవళి శ్రేణిలో మైనింగ్ను పూర్తిగా నిషేధిస్తూ కోర్టు పర్యావరణ హానిని తీవ్రంగా ఖండించింది.అంటే చట్టం ప్రకారం ఆరవళి రక్షిత భూభాగం. కానీ గత నవంబర్ నెలలో ఆరావళి పరిరక్షణపై సుప్రీంకోర్టు వరుస విచారణలు చేపట్టింది. ఆరావళి ప్రాంతంలో అక్రమ మైనింగ్ను అరికట్టడంలో విఫలమైనందుకు రాజస్థాన్,హర్యానా ప్రభుత్వాలపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.శాస్త్రీయంగా పర్వతాల సరిహద్దులు నిర్ధారించే వరకు కొత్త మైనింగ్ లీజులు ఇవ్వకూడదని స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తుఉంటే అది పర్వతం కాదు అనే వాదనను కోర్టు సమర్థిస్తూ, కొన్ని షరతులు పెట్టింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినేలా ఏ నిర్ణయం ఉండకూడదని చెప్పింది. మైనింగ్ వల్ల ఇప్పటికే మాయమైన 31 కొండల విషయంలో కోర్టు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆప్రాంతాల్లో తిరిగి అడవులను పెంచాలని ఆదేశించింది. ఆర్థిక ప్రయోజనాల కంటే పర్యావరణ రక్షణే ప్రాధాన్యతని, ఆరావళి ధ్వంసమైతే ఉత్తర భారత దేశానికి నీటి ఎద్దడి ఎడారీకరణ ముప్పు తప్పదని హెచ్చరించింది. కానీ ఈతీర్పు ప్రకృతికి విరుద్ధమైనది. చుట్టుపక్కల ప్రాంతం కంటే కనీసం 100మీటర్ల ఎత్తులో ఉన్న భూస్వరూపాలను మాత్రమే ఆరావళిలో భాగంగా పరిగణిస్తారని పేర్కొంటూ సుప్రీం కోర్టు ఇటీవల ఒక కొత్త నిర్వచనాన్ని ఆమోదించింది. కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో కూడిన ప్రయత్నాల ద్వారా దృఢమైన రక్షణలో ఉన్నాయని, ఇందులో అన్ని రాష్ట్రాలలో ఆరావళి పర్వత శ్రేణిపూర్తి శాస్త్రీయ మ్యాపింగ్, మైనింగ్ కార్యకలాపాలపై స్థూల స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా,రక్షిత ఆవాసాలు, జలవనరులు, పులుల కారిడార్లు వంటి పర్యావరణ సున్నితమైన ప్రాంతాలలో మైనింగ్ను కఠినంగా నిషేధించడం వంటివి ఉన్నాయని చెబుతోంది. పారిశ్రామికవేత్తలపైన ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదు. ఆరావళి ప్రాంతం సున్నపురాయి, పాలరాయి, ఇసుకరాయి, రాగి, జింక్ టంగ్స్టన్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంది. చారిత్రాత్మకంగా ఈ వనరులు ఈ ప్రాంతాన్ని ఒక మైనింగ్ కేంద్రంగా మార్చాయి. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలకు,నిర్మాణ అవసరాలకు దోహదపడింది. 1975 నుండి 2019 మధ్య రాజస్థాన్లోని ఆరావళి శ్రేణి కొండలలో 7.6 (5,772.7 చదరపు కిలోమీటర్లు) కోల్పోయింది, ఈ నష్టంలో గణనీయమైన భాగం అక్రమ క్వారీయింగ్ వల్లే జరిగింది. ఆరావళి పర్వతాలని కాపాడటం అంటే మన నీటిని కాపాడటం, మన ఊపిరిని కాపాడటం, భారతదేశ భవిష్యత్తును కాపాడటం, ఆరావళి పర్వతాలు కూలితే మనభవిష్యత్తు ప్రశ్నార్థక కమోతుంది. కేంద్ర ప్రభుత్వం తననిర్ణయాన్ని వెనక్కు తీసుకుని మైనింగ్ లీజుల అన్నింటిని రద్దు చేయడం హర్షించదగినది. ●



# మహారాష్ట్రలో పవార్ గ్రూపులు ఒకే బాట!

## స్థానిక ఎన్నికల్లో కలిసే పోటీ అంటున్న నేతలు

**ముంబయి, డిసెంబరు 29:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండేండ్ల క్రితం విడిపోయిన పవార్ కుటుంబం స్థానిక ఎన్నికల వేళ కలిసిపోయింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్, శరద్ పవార్ ఒక్కటయ్యారు. త్వరలో జరగబోయే పింప్రి చించ్‌వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌సీపీ (ఎస్పీ)ఎన్‌సీపీ కలిసి పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని అజిత్ పవార్ స్వయంగా ప్రకటించారు. పవార్ పరివార్ (కుటుంబం) మళ్లీ కలిసింది అని ప్రకటించారు. జనవరి 15న జరగబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఇప్పటికే ఠాక్రే సోదరులు కలిసిపోయిన విషయం తెలిసిందే. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. విభేదాలతో విడిపోయిన శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే బుధవారం ఒకే వేదికపై కన్పించారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు పవార్ ఫ్యామిలీ కూడా ఒక్కటి కావడంతో మహా రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. మహారాష్ట్రలో తమ పట్టును నిరూపించుకోవడం కోసమే అటు పవార్ కుటుంబ ఇటు ఠాక్రే కుటుంబాలు ఒక్కటి అయ్యాయి. నిజానికి ముంబయి మున్సిపల్ ఎన్నికలే కాకుండా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో శివసేనకు మంచి పట్టు ఉన్న సంగతి తెలిసిందే. శివసేన చీలిపోయిన తర్వాత మహారాష్ట్ర సీఎంగా ఏక్‌నాథ్‌షిండే రావడం తదనంతరం ఎన్సీపీని చీల్చి అజిత్‌పవార్ బిజెపికి మద్దతు పలికి ఉప ముఖ్యమంత్రిపోస్టు రాబట్టుకోవడం వంటిపరిణామాలనేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో అనిశ్చితి నెలకొంది. మరోపక్క బిజెపి బలపడుతున్నదని గ్రహించిన ఈరెండు పార్టీలు తమ మద్దతులేకుండా గెలిచే అవకాశం వారికి ఇవ్వకుండా ఉండేందుకే మళ్లీ ఈ గ్రూపులన్నీ ఒక్కటి అవుతున్నట్లు కనిపిస్తోంది. ఇక కాంగ్రెస్ పరిస్థితి చెప్పాల్సి వస్తే ఇప్పటికీ ఆ పార్టీకి మరింతగా ఆక్సిజన్ అందాల్సి ఉంది. స్థానిక ఎన్నికల్లో పట్టును నిలుపుకుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికలనాటికి కొంత మెరుగుపడుతుందన్న భావన ఆపార్టీ కేడర్‌లోనే వ్యక్తం అవుతోంది.

# సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ..

## ఏకంగా రూ.3.7 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

**ముంబయి, డిసెంబర్ 29:** డిజిటల్ అరెస్ట్.. ఈ మధ్య చాలా మందిని భయపెడుతోన్న తీవ్ర సమస్య ఇది. దీనిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఈ తరహా సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా ముంబయిలోనూ మరో ఘటన వెలుగుచూసింది. డిజిటల్ అరెస్ట్ అంటూ ఓ మహిళను భయపెట్టిన కేటుగాళ్లు ఏకంగా సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ చేపట్టారు. ఆమె నుంచి రూ.3.7 కోట్లు కాజేశారు. వివరాల్లోకి వెళితే ముంబయిలోని అంధేరీ వెస్ట్ ప్రాంతంలో నివాసముంటున్న 68 ఏళ్ల మహిళకు ఈ ఏడాది ఆగస్టులో ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత నుంచి వరుసగా పోలీసులు, సిబిఐ అధికారులంటూ పలువురు ఆమెకు వాట్సప్, వీడియో కాల్స్ చేశారు. ఆమె ఆధార్‌కార్డును ఉపయోగించి ఓ బ్యాంకు ఖాతా తెరిచినట్లు నిందితులు తెలిపారు. ఆ ఖాతాతో రూ.6 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిపినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదైందంటూ ఓ డిజిటల్ కాపీని పంపించారు. అందులో సిబిఐ లోగో, ఇతరత్రా వివరాలు ఉండటంతో నిజమేనని నమ్మిన బాధితురాలు వారు అడిగినట్లుగా తన సొంత బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర ఆస్తుల గురించి చెప్పారు. ఈ కేసులో డిజిటల్ అరెస్టు చేశామని నమ్మించిన నిందితులు ఆన్‌లైన్‌లో విచారణకు హాజరవ్వాలని బెదిరించారు. కొన్ని రోజుల తర్వాత సుప్రీంకోర్టు మాజీ సిజెఐ పేరుతో ఓ వ్యక్తి ఆమెను విచారించి ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తున్నట్లు చెప్పాడు. అంతేకాదు వెరిఫికేషన్ కోసం తన వద్ద ఉన్న డబ్బంతా సిబిఐకి డిపాజిట్ చేయాలని న్యాయమూర్తిగా నటించిన వ్యక్తి ఆదేశించాడు. బాధితురాలు చేసేది లేక పలు బ్యాంకు ఖాతాలకు డబ్బు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇలా ఈ ఏడాది అక్టోబర్ వరకు పలు దఫాలుగా దాదాపు 3.71 కోట్ల వరకు బదిలీ చేశారు. ఆ మొత్తాన్ని వెరిఫై చేసి తిరిగి అప్పగిస్తామని ఆమెను నమ్మించిన కేటుగాళ్లు ఆ తర్వాత కాంటాక్ట్ కట్ చేశారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతోకేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుజరాత్‌లోని ఓ వ్యక్తి ఈ పనిచేసినట్లు గుర్తించిన పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# చికెన్‌నెక్ పొరపాటును సరిచేయాల్సిందే!



## ఈశా ఫౌండేషన్ సద్గురు జగ్గీవాసుదేవ్

**బెంగళూరు,డిసెంబరు 29:** దేశ విభజన సమయంలో ఏర్పడిన సిలిగురి కారిడార్(చికెన్‌నెక్) 78 ఏళ్ల నాటి ఒక అసాధారణ పొరపాటు అని, దశాబ్దాల క్రితమే దాన్ని సరిదిద్దాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. బెంగళూరులోని సద్గురు సన్నిధిలో జరిగిన ఒక సత్సంగ్‌లో, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం సిలిగురి కారిడార్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియోను ఆయన సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. దేశ సార్వభౌమాధికారానికి బహిరంగ ముప్పు పొంచి ఉన్నందున, ఆ చికెన్‌నెక్‌ను పోషించి ఏనుగుగా మార్చాల్సిన సమయం వచ్చిందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధం తర్వాత వచ్చిన అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయిందని సద్గురు పేర్కొన్నారు. 1946-47లో మనకు ఆ అధికారం లేకపోయి ఉండొచ్చు, కానీ 1972లో మనకు పూర్తి అధికారం ఉంది. అయినా మనం ఆ పని చేయలేదని ఆయన గుర్తుచేశారు. దేశ ప్రాదేశిక సమగ్రతను బలోపేతం చేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాలు బలహీనంగా ఉంటే నిలబడలేవు. కోడిలా ఉంటే సరిపోదు, ఏనుగులా ఎదగాలి. దానికి పోషణ అవసరం కావచ్చు, కొన్నిసార్లు స్టెరాయిడ్లు కూడా అవసరం కావచ్చు. ఏది అవసరమైతే అది చేయాలని సద్గురు వ్యాఖ్యానించారు. ప్రపంచంలో సరిహద్దులు లేకపోవడం ఒక ఆదర్శమే అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో అది ఆచరణ సాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ పొరపాటుకు తగిన దిద్దుబాటు చర్యలు జరగాలని ఆయన స్పష్టం చేశారు.

# ఆరావళి.. పాత ఉత్తర్వులపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ఆరావళి పర్వతాలకు సంబంధించి గతంలో జారీ చేసిన ఆదేశాలను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. స్థానిక భూమి ఉపరితలం నుంచి 100 మీటర్లు లేదా అంతకుమించి ఎత్తున ఉన్నవి మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణించబడతాయని, అంతకన్నా తక్కువ ఎత్తున ఉన్నవి ఆరావళి పర్వత శ్రేణుల పరిధిలోకి రావంటూ గతనెల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం ధర్మాసనం.. గత నెల ఇచ్చిన తన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జె.కె. మహేశ్వరి, ఎ.జి. మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆరావళి పర్వతాలకు సంబంధించి నిపుణుల కమిటీ నివేదికతోపాటు సుప్రీంకోర్టు పరిశీలనలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని గమనించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం, సిఫార్సులు లేదా న్యాయపరమైన ఆదేశాలను అమలు చేయడానికి ముందు మరింత స్పష్టత అవసరమని పేర్కొంది. పర్యావరణ కార్యదర్శి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశించింది.

నాలుగు రాష్ట్రాల సిఎస్‌లను ఈ కమిటీలో సభ్యులుగా నియమించుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ ముప్పునకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. కొత్త కమిటీ నివేదిక వచ్చే వరకు

> **పర్యావరణ కార్యదర్శి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు**
>
> **సభ్యులుగా ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల సిఎస్‌లు**
>
> **త్రిసభ్య ధర్మాసనం ఆదేశాలు**
>
> **కేంద్రం, 4 రాష్ట్రాలకు నోటీసులు**
>
> **విచారణ జనవరి 21కి వాయిదా**

నవంబరు 20న ఇచ్చిన తీర్పును నిలిపివేస్తున్నట్లు సర్వోన్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది. ఈ అంశంపై తగిన వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంతోపాటు, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, హర్యానాల రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసఇంది. ఈ "కమిటీ సిఫార్సులు, ఈ కోర్టు ఆదేశాలను నిలివి వేయడం అవసరమని తాము భావిస్తున్నాం. ఈ కొత్త కమిటీని ఏర్పాటు చేసే వరకు ఈ స్టే అమలులో ఉంటుంది" అని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ ఎజి మసిహ్ సభ్యులుగా ఉన్న త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 21కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు తాజా తీర్పును కేంద్ర ప్రభుత్వం స్వాగతించింది. ఆరావళి పర్వతాల పరిరక్షణకు కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పునరుద్ఘాటించారు.



ఆరావళి పర్వతాల సమస్యను అధ్యయనం చేసేందుకు కొత్త కమిటీని నియమించడాన్ని ఆయన స్వాగతించారు.

సుప్రీం నిర్ణయంపై అటు కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని

రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లాట్, ఎంపి జైరాం రమేష్ తెలిపారు.

# భారత ప్రభుత్వానికి లలిత్‌మోడీ క్షమాపణలు..



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** మనీలాండరింగ్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ బ్రిటన్‌కు పరారైన ఐపిఎల్ ఫౌండర్ లలిత్ మోడీ భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పారు. ఇటీవల విజయ్ మాల్యాతో కలిసి చేసుకున్న పార్టీలో లలిత్ మోడీ మాట్లాడుతూ తాము అతిపెద్ద పలాయన వాదులమంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. దీంతో లలిత్‌మోడీ, విజయ్‌మాల్యా దేశాన్ని మోసం చేసి, పారిపోవడమే కాకుండా విదేశాల్లో భారత్‌ను బహిరంగంగా అపహాస్యం చేస్తున్నారని నెటిజన్లు మండిపడ్డారు. దీనిపై లలిత్‌మోడీ స్పందిస్తూ తాను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని తనకు భారత ప్రభుత్వం అంటే చాలా గౌరవం ఉందని పేర్కొన్నారు. కాగా బ్యాంకులను మోసం చేసిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ దేశం నుంచి పరారై లండన్‌లో ఉంటున్న విజయ్ మాల్యా 70వ పుట్టినరోజు ఇటీవల జరిగింది. దీనికి హాజరైనా లలిత్ మోడీ మాల్యాతో వీడియో తీసుకుంటూ తాము అతిపెద్ద పలాయనవాదులుగా నిలిచామని వ్యాఖ్యానించారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ 'లెట్స్ బ్రేక్ ద ఇంటర్నెట్ డౌన్ ఇన్ ఇండియా ఎగెయిన్' అని క్యాప్షన్ పెట్టారు. లలిత్ మోడీ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

# సెంగార్‌ను విడుదల చేయొద్దు

## ఉన్నావ్ అత్యాచార కేసులో ఢిల్లీ హైకోర్టు - ఉత్తర్వులపై సుప్రీం స్టే

**- అతడికి మరణశిక్ష విధించాలని బాధితురాలి డిమాండ్**



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** 2017 ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సింగ్ సెంగార్‌కు జీవిత ఖైదును నిలిపివేసి, బెయిల్ మంజూరు చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. 'ఒక దోషి లేదా విచారణలో ఉన్న వ్యక్తిని విడుదల చేసేటప్పుడు, ఆ వ్యక్తులను విచారించకుండా ఈ కోర్టు సాధారణంగా అటువంటి ఉత్వర్వులను నిలిపివేయదని తమకు తెలుసు. కానీ, ప్రత్యేక నేరానికి దోషిగా తేలిన వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని, ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తున్నాం" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. సిబిఐ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ కుల్దీప్ సెంగార్‌కు నోటీసు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. వివాదాస్పద ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సెంగార్ కస్టడీలోనే ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సెంగార్‌కు మరణశిక్ష విధించాలి: అత్యాచార బాధితురాలు ఉన్నావ్ అత్యాచార కేసులో దోషిగా తేలిన ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు మరణశిక్ష విధించాలని అత్యాచార బాధితురాలు డిమాండ్ చేశారు. అప్పుడే తన తండ్రికి న్యాయం జరుగుతుందని అన్నారు.

ఇప్పటి వరకు తన తండ్రికి అంత్యక్రియల తంతు నిర్వహించలేదని చెప్పారు. సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై సుప్రీంకోర్టు స్టే విధించిన అనంతరం బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ... 'నా తండ్రి 2018లో చంపబడ్డారు, అప్పటి నుంచి ఆయన ఆత్మకు శాంతి లభించలేదు. హంతకులను, అత్యాచారానికి పాల్పడిన వారిని ఉరితీసినప్పుడే నా తండ్రి ఆత్మకు శాంతి లభిస్తుంది. అప్పుడే నా తండ్రికి న్యాయం జరుగుతుంది' అని ఆమె అన్నారు. తనకు సుప్రీంకోర్టుపై నమ్మకం ఉంది, న్యాయం చేస్తుందని నమ్ముతున్నానని పేర్కొన్నారు.

# మెక్సికోలో పట్టాలు తప్పిన ప్యాసింజర్

## 13 మంది మృతి, 98 మందికి తీవ్రగాయాలు



**మెక్సికోసిటీ, డిసెంబరు 29:** మెక్సికోలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఒక్సాకాలో ఇంటర్‌ఓషియానిక్ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 13 మంది దుర్మరణం చెందారు. మరో 98 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సుమారు 250 మంది ప్రయాణికులు, 9 మంది సిబ్బందితో ఆదివారం బయల్దేరిన రైలు ఆసెన్సియాన్ ఎల్క్సాస్టెల్ సమీపంలోని నిజాండా వద్ద పట్టాలు తప్పిందని అధికారులు వెల్లడించారు. రైలు పట్టాలు తప్పిందని సమాచారం అందుకున్న మెక్సికన్ ఆర్మీ, సివిల్ ప్రొటెక్షన్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ప్రయాణికులను వెలికితీశారు. వారిలో 139 మంది సురక్షితంగా బయటపడ్డారని, 98 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. కాగా, రైలు ప్రమాదంపై మెక్సికో ప్రెసిడెంట్ క్లాడియా షిన్బామ్ పార్డో విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సహాయం చేసేందుకు ఉన్నతాధికారులను ఘటనాస్థలికి పంపించినట్లు పేర్కొన్నారు. రైలు ప్రమాదంపై ఒక్సాకా గవర్నర్ సాలోమన్ జారా క్రూజ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఫెడరల్ ఏజెన్సీలతో కలిసి సహాయక చర్యలు, వైద్య సేవలు సమన్వయం చేసుకుంటామని తెలిపారు. రైలు ప్రమాదంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని మెక్సికో అటార్నీ జనరల్ ఎర్నెస్టినా గోడోయ్ రామోస్ తెలిపారు.

## హిందీలో మాట్లాడుతోందని కన్నకూతుర్ని హత్య చేసిన తల్లి

**ముంబై, డిసెంబరు 29:** మాతృభాషలో కాకుండా హిందీలో కుమార్తె మాట్లాడటంపై తల్లి ఆగ్రహించి ఆ చిన్నారి గొంతునొక్కి హత్య చేసింది. తొలుత గుండెపోటుతో ఆ బాలిక మరణించినట్లుగా నమ్మించేందుకు తల్లి ప్రయత్నించింది. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ గురుసంకల్ప్ హౌసింగ్ సొసైటీలో నివసిస్తున్న 30 ఏళ్ల మహిళకు ఆరేళ్ల కుమార్తె ఉన్నది. ఆ చిన్నారికి చిన్నప్పటి నుంచి మాటలకు సంబంధించిన సమస్య ఉన్నది. ఈ నేపథ్యంలో ఆ బాలిక మరాఠీ బదులు ఎక్కువగా హిందీలో మాట్లాడుతున్నది. బాలిక తల్లి దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. పలుమార్లు భర్తకు ఫిర్యాదు చేసింది. అయితే మరాఠీ బదులు ఎక్కువగా హిందీలో మాట్లాడుతున్నదన్న కోపంతో కుమార్తెను హత్య చేసేందుకు ఆమె ప్లాన్ వేసింది. ఈనెల 23న రాత్రి వేళ గొంతునొక్కి చంపింది. పని నుంచి ఇంటికి తిరిగి వచ్చిన మహిళ భర్త కుమార్తె అచేతనంగా ఉండటాన్ని గమనించాడు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ బాలిక అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. గుండెపోటు కారణం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు పోలీసులకు

ఈ సమాచారం తెలిసింది. అయితే చిన్నారి మరణంపై పోలీస్ అధికారికి అనుమానం కలిగింది. దీంతో ప్రత్యేక పోస్ట్‌మార్టం పరీక్షకు ఆదేశించారు. ఊపిరాడకపోవడంతో ఆ బాలిక మరణించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి తల్లిదండ్రులను పోలీసులు ప్రశ్నించారు. ఆరు గంటల పాటు విచారణ తర్వాత కుమార్తెను హత్య చేసినట్లు తల్లి అంగీకరించిందని,

ఆమెను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఆ మహిళ మానసిక చికిత్స పొందుతున్నట్లు తెలిసిందని వెల్లడించారు.


# సంక్షిప్తంగా..

## బంగ్లా చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 29:** బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ పొరుగుదేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. అస్సాంలో కాంగ్రెస్ ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు.

## చైనా - తైవాన్ మధ్య ఉద్రిక్తతలు..




**బీజింగ్, డిసెంబరు 29:** తైవాన్‌ను రక్షించేందుకు అవసరమైతే తాము రంగంలోకి దిగుతామని జపాన్ ప్రధాని సనాయె తకాయిచి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఉద్రిక్తతలను రాజేశాయి. తాజగా చైనా దళాలు తైవాన్‌ను చుట్టుముట్టి భారీ ఎత్తున యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించాయి. ఇప్పటికే ఆ దేశ వాయుసేన, నేవీ, రాకెట్ ఫోర్స్ దళాలు తైవాన్ సమీపంలోకి తరలించే పనిలో బీజింగ్ నిమగ్నమైంది. తాజాగా చైనాకు చెందిన పిఎల్‌ఎ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సీనియర్ కర్నల్ షి యీ మాట్లాడుతూ తాము 'జస్టిసన మిషన్ 2025' పేరిట తైవాన్ జలసంధిలో యుద్ధ విన్యాసాలు చేయనున్నట్లు ప్రకటించారు. సముద్ర, గగనతల యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకోవడం, ద్వీప సమూహాల బయట బ్లాకేడ్స్ నిర్వహించడం వంటివి చేయనున్నట్లు చెప్పారు.

## కువైట్‌లో వీసా, రెసిడెన్సీ అనుమతుల కోసం ఇ సర్వీస్ ప్రారంభం



**కువైట్ సిటీ, డిసెంబరు 29:** విదేశీ కార్మికులకు వీసా, నివాస విధానాలను సరళీకృతం చేయడానికి కువైట్ కొత్త ఎలక్ట్రానిక్ సేవలను ప్రారంభించింది. విదేశీ ఉద్యోగులకు త్వరిత, మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇకపై వీసా పునరుద్ధరణ, రెసిడెన్సీ పర్మిట్ల బదలీ వంటి సేవల కోసం విదేశీయులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా.. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే పొందవచ్చని తెలియజేసింది. జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెసిడెన్సీ సమన్వయంతో ఈ సేవలను అభివృద్ధి చేసినట్లు జనరల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్ అధికారులు పేర్కొన్నారు. ఈ నూతన సంస్కరణలను కువైట్ ఇమిగ్రేషన్ వ్యవస్థ పరిశీలిస్తోందన్నారు.

## రేబిస్ భయంతో 200 మందికి టీకాలు!




**లక్నో, డిసెంబర్ 29:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బుదౌన్ జిల్లాలో రేబిస్ వ్యాధి కలకలం సృష్టించింది. పిప్రౌలి గ్రామంలో రేబిస్ వ్యాధితో ఓ గేదె మృతిచెందడం భయాందోళనలకు గురిచేసింది. దీంతో ముందు జాగ్రత్తగా ఆ గ్రామంలోని 200 మందికి యాంటీ రేబిస్ టీకాలు వేశారు. పిప్రౌలి గ్రామంలో ఈనెల 23వ తేదీన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకు భోజనంలో రైతా వడ్డించారు. అయితే ఆ రైతా తయారీకి వాడిన పాలు మొత్తం అదే గ్రామానికి చెందిన ఓ గేదెవి. ఆ గేదెను కొద్దిరోజుల ముందు ఓ కుక్క కరిచింది. ఈ క్రమంలోనే ఈనెల 26వ తేదీన ఆ గేదె అకస్మాత్తు మరణించింది. అయితే గేదె మరణించడానికి ముందు దానిలో రేబిస్ లక్షణాలు కనిపించడంతో గ్రామస్తుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించారు.

# బలోచ్ వేర్పాటు గ్రూపుల దాడుల్లో 15 మంది పాక్ సైనికులు మృతి

**రావల్పిండి, డిసెంబరు 29:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్నాయి. బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈనెల 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ ప్రతినిధి జీయంద్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. మరోసారి ఈనెల 25న చైనాపాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు ది బలూచిస్థాన్ పోస్ట్ పేర్కొంది. మరోవైపు, ఈనెల 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు. నసీరాబాద్ జిల్లాలో పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్రం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.



## ఢిల్లీ హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో తన వ్యక్తిగత హక్కులను (పర్సనాలిటీ రైట్స్) కాపాడుతూ న్యాయస్థానం ఇచ్చిన రక్షణ ఉత్తర్వులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. ఇటీవల జూనియర్ ఎన్టీఆర్ తన పర్సనాలిటీ హక్కుల పరిరక్షణ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆయన అనుమతి లేకుండా ఆయన పేరు, చిత్రం, వాయిస్ వంటివాటిని వాణిజ్యపరంగా గానీ, ఇతర అవసరాలకు గానీ దుర్వినియోగం చేయకూడదు అని ఈ ఉత్తర్వులు నిర్దేశిస్తాయి. ఈ న్యాయపోరాటంలో తనకు మద్దతుగా నిలిచిన సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ బాలాజీ శ్రీనివాసన్, డాక్టర్ అల్కా డకర్‌లతో పాటు రైట్స్ అండ్ మార్క్స్ సంస్థకు చెందిన రాజేందర్, ఆయన బృందానికి కూడా ఎన్టీఆర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి నిరంతర మద్దతుకు తాను ఎంతో రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

### ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై

## నోడల్ ఏజెన్సీ సమావేశం

### పలువురు హెచ్ఓడిలు గైర్హాజరు

### మంత్రి డిఎస్ బివి స్వామి ఆగ్రహం

సచివాలయం, డిసెంబరు 29 ప్రభాతవార్త: షెడ్యూల్ కులాల సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై సోమవారం వెలగపూడి సచివాలయంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. హెచ్ఓడిలు సమావేశానికి రాకపోవడం బలహీన వర్గాల ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. హెచ్ఓడిలు సమావేశానికి ఎందుకు రారు? సాంఘీక సంక్షేమ శాఖ అంటే అధికారులకు అంత చిన్న చూపా? హెచ్ఓడిలు తప్పనిసరిగా నోడల్ ఏజెన్సీ సమావేశానికి హాజరు కావాలి. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 100శాతం ఖర్చు చేయాలి. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. దళితవాడల్లో సబ్ ప్లాన్ నిధుల సక్రమంగా వినియోగం జరగాలని ఈ సమావేశంలో ఆయా జిల్లా కలెక్టర్లకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధుల కేటాయింపులు ఖర్చు చేయడంలో కొన్ని శాఖల నుండి ఆ నిధులు రాబట్టటంలో సంబంధిత శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని దానికి ఉన్నతాధికారులు బాధ్యత వహించాలని సూచించారు.

# 2025లో కూటమి ప్రభుత్వ విజయాలెన్నో!

● సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ ● వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ ● అమరావతి మహానగర నిర్మాణంలో కీలక అడుగులు ● స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్ ● గాడిన పడిన విద్యుత్ రంగం ● క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌కు రంగం సిద్ధం ● విశాఖ ఐఐసి సదస్సులో పెట్టుబడుల వరద ● అద్భుతాలను సాధిస్తున్న ప్రభుత్వం






విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025లో అద్భుత విజయాలను సాధించింది. చేసిన ప్రతిజ్ఞాన్నాని కార్యచరణలోకి తీసుకుని వచ్చి ప్రగతి పథంలో ముందుకు సాగిపోతుంది. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీటను వేస్తూ, ఆర్థికంగా విధ్వంస స్థితిలో ఉన్న వ్యవస్థను వికాసం వైపుకు నడిపిస్తుంది. ఎన్నికల ప్రణాళిక చేసిన వాగ్దానం మేరకు ఈ ఏడాదిలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేసింది.

### కూటమి ప్రభుత్వ విజయాల పరంపర...

1. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్
2. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం
3. స్త్రీ శక్తి: ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం.
4. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం
5. అన్నదాత సుఖీభవ: 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ
6. దీపం-2: ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ
7. ఎన్టీఆర్ భరోసా: ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు
8. మత్స్యకార భరోసా: ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు
9. నేతన్నలకు ఉచిత విద్యుత్: మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
10. ఆటో డ్రైవర్ల సేవలో: ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి
11. అన్నా క్యాంటీన్: 204 అన్నా క్యాంటీన్లు, ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు
12. గీత కార్మికులకు 10శాతం మద్యం షాపుల కేటాయింపు
13. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
14. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం.
15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు
16. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు
17. పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు
18. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ
19. మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ
20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు
21. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు
22. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతి నెల "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర. డోర్ టు డోర్ కలెక్షన్
23. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం
24. కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు
25. సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
26. 13 ఎస్ఐపిబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు
27. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్
28. విశాఖ ఐటీ హబ్, గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన
29. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు, అమరావతి పనులు వేగవంతం
30. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు, 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు
31. విశాఖలో యోగాంధ్ర నిర్వహణ.., కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్
32. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు
33. గాడిలో పంచాయతీరాజ్ వ్యవస్థ. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం
34. రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం




35. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్
36. పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల, 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ
37. రాష్ట్రానికి కుంకీ ఏనుగులు. ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు. రూ.3,050 కోట్లతో ప్రాజెక్టు రూపకల్పన, 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యం.
38. 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు
39. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు
40. పోలవరం పనుల్లో పురోగతి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు వేగంగా వెలిగొండ పనులు
41. రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ
42. మార్కెట్ ఇంటర్వెన్షన్ పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం
43. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం.... పెరిగిన మూలధన వ్యయం
44. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు, నాలా చట్టం రద్దు
45. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి
46. గేట్స్ ఫౌండేషన్, టాటా సంజీవనితో... డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ
47. విద్యా వ్యవస్థలో పెనుమార్పులు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్
48. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు
49. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా ముస్తాబు కార్యక్రమం
50. గాడిన పడిన విద్యుత్ రంగం: ట్రూ డౌన్ కు అంకురార్పణ. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా కార్యాచరణ... ప్రస్తుతం ఉన్న యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు
51. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు.
52. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్, బీసీలకు రూ.20 వేల అదనపు సాయం
53. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి(డ్రగ్స్) అరికట్టాల, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
54. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4
55. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి
56. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు
57. కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, మోదీ గారి సహకారం
58. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు, స్టీల్ ప్లాంట్‌కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం
59. లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు.
60. కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య

ఇన్ని ఏళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు. మొత్తం 18 నెలల పాలనలో ప్రభుత్వం అద్భుతాలనే చేసింది. అమరావతి మహానగరాన్ని శరవేగంతో నిర్మిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును నిర్దిష్ట వ్యవధిలో ముందుకు నడుస్తోంది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌తో కలిసి సమిష్టిగా రాష్ట్రాభివృద్ధి వ్యూహాత్మకం సిఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు.



## నేడు రామతీర్థంలో ఉత్తర ద్వార దర్శనం

### సాధు పరిషత్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబరు 29 ప్రభాత వార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 30వ తేదీ మంగళవారం భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు దేవస్థానం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి ఉత్తర ద్వారం బయట, లోపల క్యూలైన్లకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఉత్తర ద్వారం గుండా సీతారాములను దర్శనం చేసుకునేందుకు మంగళవారం ఉదయం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారం వద్ద పల్లకిలో ఉంచనున్నారు. ఆ సమయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని గర్భగుడి దర్శనానికి వెళ్లవచ్చు. ఏడున్నర గంటల తర్వాత ఆ ఉత్సవ విగ్రహాలను అర్చకులు ఊరేగింపు చేస్తారు. అలాగే బోడికొండ మెట్ల వద్ద మెట్ల ఉత్సవం కూడా జరగనున్నది. మెట్ల ఉత్సవానంతరం సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో వేలాదిమందితో బోడికొండ గిరిప్రదక్షిణ జరగనున్నది. దేవస్థానం అధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, సాధు పరిషత్ సభ్యులు, భక్తులు మెట్ల ఉత్సవంలో భాగంగా బోడికొండ మెట్లకు పూజ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, లోకం ప్రసాద్ దంపతులతో పాటు సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద, దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు, అర్చకులు, అధికార విపక్ష రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు హాజరు కానున్నారు. సుమారు 9 కిలోమీటర్ల దూరం ఉన్న గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులు కాలినడక వయనించి తిరిగి దేవాలయానికి చేరుకుని సీతారాములను దర్శించుకుంటారు. గిరిప్రదక్షిణ ఊరేగింపులో భాగంగా పలు సంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం దేవస్థానం వెనుక వైపు ఖాళీ ఆవరణలో భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించేందుకు అధికారులు రామతీర్థం సేవ పరిషత్, సేవా సంఘం ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలతో పాటు, గిరిప్రదక్షిణ కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భోగాపురం రూరల్ సీఐ బి.రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ బందోబస్తు ఏర్పాట్లను చేశారు.



## టిడిపి నేత సాయిబాబా కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. సాయిబాబా మృతి పార్టీకి... వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు సోమవారం సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్‌తో, తనతో సాయిబాబాకు ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా సాయిబాబా అందరికీ సుపరిచితులని సీఎం కొనియాడారు. ఎన్టీఆర్ భవన్‌కు ఏదైన సమయంలో ముందుగా వచ్చి స్వాగతం పలుకుతారని, అటువంటి నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపిన సీఎం... అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అభిమానులు, బంధుమిత్రులు అశ్రునయనాల మధ్య సాయిబాబా అంత్యక్రియలు ముగిశాయి. సాయిబాబా పాడెను దివంగత ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ మోశారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, తెలంగాణ టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు భారీగా హాజరై పిన్నమనేని సాయిబాబాకు నివాళి అర్పించారు.



సాయిబాబా పాడె మోస్తున్న ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, తదితరులు

## కల్తీ మద్యం కేసులో ముగిసిన నిందితుల కస్టడీ

● కన్ఫెషన్ ఫామ్‌లో సంతకం పెట్టడానికి నిరాకరించిన నిందితులు ● తర్జన భర్జన పడ్డ ఎక్సైజ్ అధికారులు



మదనపల్లెక్రైం, డిసెంబరు 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధన్ రావుతో పాటు జగన్మోహన్, శ్రీనివాసరావు, రమేష్, అష్రఫ్ అలీలను ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకోవడం తెలిసిందే. మూడు రోజుల పాటు అనుమతి కోరుతూ కస్టడీ తీసుకోగా సోమవారం ఉదయం 10 గంటలకు కస్టడీ సమయం ముగిసింది. ఆ వెంటనే వారిని కోర్టులో హాజరు పరచాల్సి ఉంది. ఈ కేసులో మొత్తం 33 మంది నిందితులు ఉండగా, ఇప్పటికే 25 మందికి కస్టడీ విచారణ పూర్తి చేశారు. ప్రస్తుతం కస్టడీకి తీసుకున్న 5 మంది నిందితుల వద్ద స్టేట్‌మెంట్లు రికార్డు చేసిన అనంతరం తిరిగి వారిని సబ్‌జైలుకు తరలించి కోర్టులో హాజరు పరచి, సబ్ జైలుకు తరలించాల్సి ఉంది. అయితే ఏ1 నిందితుడు జనార్ధనరావుతో సహా మరో నలుగురు నిందితులు స్టేట్‌మెంట్లలో సంతకాలు పెట్టడానికి నిరాకరించినట్లు తెలిసింది. దీంతో సోమవారం ఉదయం 10 గంటలకే కస్టడీ సమయం ముగిసినప్పటికీ మధ్యాహ్నం 12:30 గంటల వరకూ నిందితులు ఎక్సైజ్ స్టేషన్ లోనే ఉండిపోవాల్సి రావడంతో ఎక్సైజ్ పోలీసులు మల్ల గుల్లాలు పడ్డారు. ఎక్సైజ్ పోలీసులు వారికి ఇష్టం వచ్చినట్లు నివేదిక సిద్ధం చేసుకోవడం, విచారణలో తాము చెప్పని విషయాలను కూడా నివేదికలో చేర్చడంతో సంతకం పెట్టడానికి నిందితులు నిరాకరించినట్లు సమాచారం. కస్టడీ సమయం ముగిసిపోవడం, జనార్ధనరావుతో పాటు మిగతా నిందితులు సంతకాలు పెట్టమని తిరగబడటంతో ఎక్సైజ్ పోలీసులకు ఏం చేయాలో దిక్కు తోచక తలలు పట్టుకున్నారు. తరువాత ఏమి చేసుకున్నారో ఏమో మధ్యాహ్నం 1గంట తరువాత నిందితులను ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు అనంతరం కోర్టుకు తరలించారు.

## కోట్లు డ్రా చేసుకున్నారు... విచారణ జరిపించండి

● జిల్లా కలెక్టర్‌కు పెద్దారెడ్డి ఫిర్యాదు ● తాడిపత్రిలో ప్రభాకర్‌రెడ్డి పోలీస్‌ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చేశారని ఆరోపణ



అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో: తాడిపత్రి నియోజకవర్గంలో ఫోర్జరీ సంతకాలు చేసి కోట్లల్లో డ్రా చేసుకున్నారని, దీనిపై పూర్తి విచారణ జరిపించాలని వైసీపీ నేత తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పలువురు ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచుల ప్రమేయం ఎక్కడా లేకుండా ఒక్క తాడిపత్రి మండలంలోనే రూ.కోటి నుంచి రెండు కోట్ల వరకు ఇలా అక్రమంగా బిల్లులు చేసుకున్నారని తాడిపత్రి నియోజకవర్గం మొత్తం మీద రూ.5 కోట్ల వరకు బిల్లులు చేసుకున్నారని పెద్దారెడ్డి ఆరోపించారు. తాడిపత్రిలో ఒక ప్రత్యేక విధానం నడుస్తోందని, ప్రభాకర్‌రెడ్డి పోలీస్ ప్రైవేట్ లిమిటెడ్ మార్చి వేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని ఒక దీపంగా ప్రకటిస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కళాశాలల నిర్మాణాలను పిపిపి విధానంలో చేపడితే తాడిపత్రిలో మాత్రం జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా అన్ని పిపిపి విధానంలోనే తీసుకొచ్చారని పెద్దారెడ్డి ఆరోపించారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎంపిటిసిలకు, సర్పంచులకు తెలియకుండా నిధులు కాజేశారని ఆయన ఆరోపించారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులను కూడా నియమించుకుని ఇష్టానుసారం నిధులను డ్రా చేశారని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అక్రమాలన్నీ బయటికి వస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ సంతకాలు చేసి బిల్లులు స్వాహా చేయడంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## రెచ్చగొట్టినా... ఓర్పుగా వెళ్తాం

● వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతకు ఓటమి ఖాయం

● రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

● జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు

అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో: రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం బి.యాలేరులో రౌడీ షీటర్ బండి పరుశురాంను రెచ్చగొడుతూ పరిటాల కుటుంబం పావుగా వాడుకుంటోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం బి.యాలేరు బాధితులు, వైసిపి నాయకులతో కలిసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మజ్జిగ లింగ హత్య విషయం జిల్లా పాలనలో, గ్రామంలో ఆకాశి నాగరాజు భూమిని లాక్కుని ఇప్పిస్తామని ఆశ కల్పించి బండి పరుశురామ్ దుర్మార్గంగా ఆరోపణలు చేస్తూ రెచ్చగొడుతున్నారని, ఎంత రెచ్చగొట్టినా తాము ఓర్పుగానే వెళ్తామన్నారు. పరిటాల కుటుంబం ఆరాచకం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని, తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సేవ కోసం వందల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత దౌర్జన్యాలు, ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. ఆత్మకూరు మండలం సిద్దరాంపురంలో కురుబ బాలన్న మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారని ఆయన ఆరోపించారు. కంగానపల్లిలో శేఖర్ మీద పరిటాల సునీత బంధువులు దాడి చేశారని, తోపుదుర్తిలోనూ కురుబ కులస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీత ఓటమి కోసం కురుబ కులస్తులంతా కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మమ్మల్ని ద్వేషించడానికి సమయం కేటాయించకుండా రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని, 70 శాతం పూర్తి అయిన పిఏబిఆర్ పైప్‌లైన్లు పూర్తి చేసి ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు తాగునీరు ఇప్పించాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆదినారాయణ, నాగిరెడ్డి, న్యాయవాది నాగన్న, వైసిపి నాయకులు గోపాల్‌రెడ్డి, రాప్తాడు రామాంజినేయులు, ఆత్మకూరు, రాప్తాడు మండలాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● జిరాయితీ భూమి కబ్జాకు యత్నం.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి ● కోసువారిపల్లిలో వైసిపి నాయకుడి భూ దందా ● వారసత్వ భూమిపై కన్నేసిన వైసీపీ నేత ● డాక్యుమెంట్ల పేరుతో అడవుల్లోకి పిలిపించి బెదిరింపులు ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు ● మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి





విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన సుధీర్ నేడు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 573లో 9.98 సెంట్ల భూమి తమ కుటుంబానికి ఉంది. తమ పెదనాన్న వారి అవసరాల కోసం 4.9 సెంట్ల భూమిని కొందరు నాగులబ్బ కుమారులు (వెంకటరమణ, జనార్ధన, చంద్రశేఖర), మరొకరికి విక్రయించారు. అయితే వారు తమకు ఇచ్చినవి కాకుండా 1.60 సెంట్లు తమ భూమిని ఆక్రమించారు. తాము తహసీల్దార్ ద్వారా సర్వే చేయించగా 1.60 సెంట్ల అదనపు భూమి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. అయినప్పటికీ వారు భూమిని ఇవ్వడంలో నిరాకరిస్తున్నారు. ఈ వ్యక్తులు వైసిపి నాయకులు కావడం వలన గత 5 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఎపి అగ్రికల్చరల్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

విశాఖపట్నంకు చెందిన చంద్రశేఖర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. శ్రీకాకుళం జిల్లా పొన్నం రెవిన్యూ గ్రామంలో సర్వే నెం. 121-4లోని జిరాయితీ మెట్టు భూమిపై కోర్టు తీర్పు మేరకు 10092023న రిజిస్ట్రేషన్ జరిగి, రెవిన్యూ రికార్డులు తమ పేరున ఉన్నాయి. అయినప్పటికీ భూమికి సంబంధం లేని గంటా ఉపేంద్ర, అతని అనుచరులైన వైసీపీ నేతలు నీలంశెట్టి రామకృష్ణ (సర్పంచ్), రావాడ మోహన రావు (ఎంపిటిసి) అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకుని అక్రమ కబ్జా ప్రయత్నాలను నిలిపివేసి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.

అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లి గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి, యం. మురళి మోహన్ రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని సర్వే నెం. 436, 436/హెచ్ (1.46 ఎకరాలు) ప్రభుత్వ గయాలు భూమి, ఇది తరతరాలుగా గ్రామస్తుల అవసరాలకు ఉపయోగపడుతోంది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నేత పూస గౌరిశంకర్ రెడ్డి ఈ భూమిని అక్రమంగా తన ఖాతాలో ఎక్కించుకుని భూమి తనదేనంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నాడు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన కురువ శివరాముడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా సంక్రమించిన పొలాన్ని తమ చిన్నాన మోసపూరితంగా తండ్రితో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ వివాదంపై తాము నలుగురు అన్నదమ్ములు ఆదోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో విభాగాల కేసు (ఓ.ఎస్.నం.77/2022) దాఖలు చేయగా కేసు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ఈ సందర్భంలో ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన వైసీపీ నేత ఎస్. సురేందర్ రెడ్డి కోర్టు డాక్యుమెంట్లు అవసరమని చెప్పి ఖాళీ అగ్రిమెంట్ పేపర్లపై సంతకాలు చేయించుకొని ఫోటోలు తీసుకున్నాడు. అనంతరం ఆ పత్రాలు తిరిగి ఇవ్వమని అడిగితే ఆస్తి దక్కదని, ప్రాణహాని చేస్తానని బెదిరించాడు. కావునా వారిపై చర్యలు తీసుకోని, సంబంధిత వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

విజయవాడకు చెందిన దుర్గ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. మైలవరం మండలం చంద్రగూడెం గ్రామం హారిన్య గార్డెన్స్-1 వెంచర్‌లోని ప్లాటు నెం.3 (ఎ.0-11 సెంట్లు)ను దస్తావేజు నెం.7032/2022, తేది 0812 2022 ద్వారా శుభశ్రీ డెవలపర్స్ అధినేత పి. నాగేష్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే భూమిని తనకు అప్పగించకపోవడంతో పాటు, మల్లె సాగు చేసి వస్తున్న ఆదాయాన్ని వారే అనుభవిస్తున్నారు. తరువాత విచారణలో అదే భూమిని మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా సరైన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

విజయవాడకు చెందిన మేరీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 7వ డివిజన్ పరిధిలోని స్థిర ఆస్తిలో ఆరుగురు అన్నదమ్ములకు చట్టబద్ధంగా వాటాలు ఉండగా ప్రతి ఒక్కరికి 18 1/2 గజాల భూమి వాటాగా వచ్చింది. అయితే తమ పెద్దమ్మ వారు వైసీపీ కార్యకర్తలు పరస కృష్ణకు డబ్బులు ఇచ్చి, తమ వాటా భూమిలో అక్రమంగా పునాదులు తవ్వుతూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. విషయం ప్రశ్నించగా "మీకు దిక్కు ఉన్న చోటు చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను నిలిపివేసి తమ భూమిని అప్పగించి న్యాయం చేయాలని కోరారు.

అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి మండలం కాసులారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 143/1లో మొత్తం 2.97 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిలో జగనన్న కాలనీ కోసం ప్రభుత్వం కొంత భాగం కొనుగోలు చేసినప్పటికీ ఆ భూమి ఇళ్ల నిర్మాణానికి అనుకూలం కానిది కావడంతో ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఈ నేపథ్యంలో 800 కుటుంబాలు తీవ్ర నివాస సమస్యను ఎదుర్కొంటున్నాయి. కావున జగనన్న కాలనీకి నిరుపయోగంగా ఉన్న ఈ భూమికి ప్రత్యామ్నాయంగా అనుకూలమైన స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని కోరాడు.

అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన గంగమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భర్తకు 2.40 ఎకరాల భూమికి డి-పట్టా మంజూరు అయింది. అయితే తాము నివాసం మారడంతో ఆధార పత్రాలు కోల్పోవడం జరిగింది. 1999లో భర్త మృతి చెందడంతో నలుగురు సంతానంతో జీవనాధారం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వెంకటాచలం, చాకలి నభిరాజు అనే వ్యక్తులు తమ భూమిపై అక్రమంగా పట్టాలు చేయించుకున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



## సిఎంకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎపిజెఎసి అమరావతి నాయకులు

సచివాలయం, డిసెంబరు 29 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులతో మరియు ముఖ్యమంత్రితో అక్టోబర్ 18న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా జీవోలు విడుదల చేయడం పట్ల ముందుగా ముఖ్యమంత్రికి ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ తరుపున చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి సంగీతరావులు సోమవారం సచివాలయంలో ముందుస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఏపివిఆర్‌వో సంఘ క్యాలెండర్ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం. రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుగుణమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్రరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.





## టిప్పర్ ఢీకొని బాలుడు మృతి

సైదాపురం (నెల్లూరు), డిసెంబరు 29 ప్రభాతవార్త: సైదాపురం మండల కేంద్రమైన సైదాపురంలో టిప్పర్ ఢీకొని ఐదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు రాపూరు మండలంలోని పులిగిలపాడు గ్రామ సమీపంలో ఉన్న పీఎల్ఆర్ క్రషర్ నుంచి కంకర లోడ్‌తో సైదాపురం మీదుగా గూడూరుకు వస్తున్న టిప్పర్ సైదాపురం కేంద్రం లోని గిరిజన కాలనీ నందు ఆదినారాయణ, సుష్మ దంపతుల కుమారుడు దీక్షిష్(5) అనే బాలుడు రోడ్డు మీదకు వస్తుండగా అదుపు తప్పి ఢీకొంది. ఈ ప్రమాదం లో దీక్షిష్‌పై టిప్పర్ దూసుకెళ్లడంతో పొట్టలో పేగులు బయటకు రావడంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం చోటుచేసుకుంది. దీంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్ మునిప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాలుడిని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై కాంతి కుమార్ తెలిపారు.

## కల్తీ మద్యం మరణాలన్నీ జగన్ రెడ్డి హత్యలే

● మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి 29 మంది చనిపోయిన ఘటన ముమ్మాటికీ జగన్ రెడ్డి హత్యలేనని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనంతా కల్తీ, దోపిడీ, అవినీతే. 2019-24 మధ్య కాలంలో జరిగినన్ని అక్రమాలు ప్రపంచంలో ఎక్కడా ఏ నాయకుడూ చేసి ఉండడు. మద్యం వ్యాపారం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. అడ్డగోలుగా రేట్లు పెంచి ప్రజల్ని కల్తీకి అలవాటు చేశారు. ధరల బాదుడుతో ప్రజలు నాటు సారాకు అలవాటు పడ్డారు. అక్కడ సారా వ్యాపారం చేసింది కూడా వైసీపీ నేతలేనన్నారు. జగన్ రెడ్డి పాలనలో జరిగిన అక్రమాలన్నీ విచారణలో బయటకొస్తున్నాయి. జంగారెడ్డిగూడెంలో 29 మంది పేద కుటుంబాలను నాశనం చేశాడు. కల్తీ సారా వలనే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు చెబుతుంటే.. కనీసం విచారణ కూడా జరపలేదు. పైగా అవన్నీ సాధారణ మరణాలేనని, నెలకు సగటున 90 మంది వరకు చనిపోతున్నారంటూ అసెంబ్లీలో సమాధానం చెప్పడి జగన్‌రెడ్డి నీతి మాలిన రాజకీయానికి నిదర్శనం. నాటి కేసును మసిపూసి మారేడు కాయ చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నించినప్పటికీ.. సిట్ విచారణలో అన్నీ బయటకొస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి తీసుకొచ్చిన కల్తీ బ్రాండ్లను నిషేధించి, నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ధరలు అందుబాటులో ఉంచాం. ప్రజలకు అందుబాటులో ఉండేలా రూ.99 బ్రాండ్లు తీసుకొచ్చాం. అదే సమయంలో మద్యం క్వాలిటీకి ప్రాధాన్యమిచ్చి 13 స్థాయిల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. కల్తీని నిరోధించడం కోసం సురక్ష యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ ట్రేస్ చేసేలా వ్యవస్థను రూపొందించాం. రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు జగన్ రెడ్డి అండ్ కో కుట్రలు సిగ్గుచేటు. తప్పు చేసినోళ్లను వదిలిపెట్టబోం. తప్పుడు ప్రచారం చేస్తే తాట తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# విషం చిమ్ముతున్న కర్మాగారాలు

● మానవ నిషేధిత ప్రాంతంగా మారుతున్న ఆటోనగర్ ● ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రజానీకం ● కలెక్టర్ వద్దకు పరుగులుపెట్టిన ప్రజాప్రతినిధులు ● ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశాకు ఫిర్యాదులు ● కెమికల్ కర్మాగారాల సందర్శనకు వెళ్ళి వాంతులు చేసుకున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ● ఏకగ్రీవంగా ఆమోదమైన రూ.96.58 కోట్ల చారిత్రాత్మక బడ్జెట్




కలెక్టర్ లక్ష్మీశాకు కాలుష్య సమస్యలను విన్నవిస్తున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

జగ్గయ్యపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త: సిమెంట్ పరిశ్రమలు వస్తుంటే యువతకు ఉద్యోగ, ఉపాధులు కూడా వస్తున్నాయని పడిన ఆనందం నాలుగు దశాబ్దాల కాలంగా ఆవిరవుతూనే ఉంది. కేవలం ధూళి కాలుష్యం సృష్టించే సిమెంట్ ఫ్యాక్టరీలు ఎంత బూడిదను ఇండ్లపై, పొలాలపై, ప్రజలపై వర్షిస్తున్నా గత 40 ఏండ్లుగా ప్రజలు భరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం కెమికల్ ఫార్మా కంపెనీలు ఇంకో అడుగు ముందుకు వేసి భూగర్భ జలాలను విషంగా మార్చి ప్రజలను రకరకాల రోగాలతో, అకాల మరణాలను ప్రాప్తింపజేస్తూ జగ్గయ్యపేటను వైతరిణి నదిలా మారి కోరలు చాస్తూ ప్రాణాలను బలితీసుకుంటున్న భయానక పరిస్థితులపై ఇప్పుడిప్పుడే ప్రజల్లో కార్యాచరణతో కూడిన ఉద్యమం ఊపిరిపోసుకుంటోంది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని ఆటోనగర్‌లో వెలిసిన కెమికల్ ఫ్యాక్టరీలు నరక లోకాన్ని తలపింపజేస్తున్నాయి. ఇక్కడి బోరు పంపుల్లో వచ్చేది నీరు కాదు రసాయనం. ఈ రసాయాన్ని పోలిన నీరు తాగిన మేకలు చనిపోయి వాటి యజమానులు గగ్గోలు పెట్టినా పట్టించుకున్న నాథులు లేరు. దాదాపు 25 చిన్న పరిశ్రమలు మూతపడిపోయినా ఏమి జరుగు తోందని పరిశీలించిన పాలకులు లేరు. ఇక్కడి నీటిని మొక్కలు పోసిన గంటల వ్యవధిలోనే అవి వాడి, మాడి రాలిపోతున్నా ఎవరికీ పట్టలేదు. దాదాపు ఏడెనిమిదేండ్ల క్రితం కాలుష్యంపై పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలు, ప్రజాఫిర్యాదులను గమనించిన ఒక మహిళా సబ్‌కలెక్టర్ ఆకస్మిక తనికీచేసి రెండు ఫార్మా కంపెనీలను మూసివేసి మూడ కంపెనీలకు నోటీసులు జారీచేశారు. ప్రజలకు మేలు జరుగుతుందని చిగురించిన ఆశలు సబ్‌కలెక్టర్ బదిలీతో ఛిద్రం అయిపోయాయి. అధికారులు, నాయకులు రావటం కంపెనీల్లోని అసాంఘిక పనులు, పర్యావరణానికి, జీవకోటికి హానికలిగించే అంశాలను చూసి వెళ్ళిపోతుండటం సహజ కృత్యంగా మారిపోయింది. జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డైయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారంటే పరిస్థితులు ఎంత ప్రమాదకరంగా రూపాంతరం చెందాయో అర్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెలలో కాలుష్య సమస్యలపై చైతన్యవంతులైన పలువురు విద్యావంతులు, కార్మికులు, సామాజిక సేవికులు ఉద్యమం చేపట్టనిదే కాలుష్యం తగ్గదని నిర్ణయించుకుని రంగంలోకి దిగారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. దీంతో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, కమిషనర్ ఆటోనగర్ సందర్శనకు వెళ్ళారు. అక్కడ నెలకున్న పరిస్థితులు చూసి అవాక్కయ్యారు. చైర్మన్ రాఘవేంద్ర బోర్ పంపులో వచ్చిన నీటిని వాసనచూసి వాంతులు చేసుకున్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ఫోన్‌లో పరిస్థితిని విన్నవించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కాలుష్యం సృష్టించే కంపెనీలను మూసివేయాలని, పూర్తిస్థాయిలో కాలుష్యం నివారించాలని కోరుతూ తీర్మానం చేశారు. తీర్మానం ప్రతులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌తో కలిసి చైర్మన్ రాఘవేంద్ర పలువురు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశాను కలుసుకుని విన్నవించారు. కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు. ఎలాంటి ప్రాథమిక అనుమతులు కూడా లేకుండా ఏవిధంగా ఈ కంపెనీలు నడుస్తున్నాయనే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేకపోయారు. ఆందోళన కార్యక్రమంలో ధరణికోట వెంకటరమణ, గద్దె నాని, భాస్కర్, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రూ.96.58 కోట్ల చారిత్రాత్మక బడ్జెట్ ఆమోదం

సోమవారం జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారిగా రూ.96.58 కోట్ల చారిత్రాత్మక బడ్జెట్‌ను ఆమోదించారు. పట్టణంలో పలు గ్రాంట్లరూపంలో మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైన్లకు పలు గ్రాంట్ల ద్వారా ఈఏడాది దాదాపు రూ.100 కోట్ల పనులకు ప్రభుత్వం నుండి గ్రీన్‌సిగ్నల్ రావటంతో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు హర్షాతిరేఖలు వ్యక్తపర్చారు. ప్రతిపక్ష వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్ పలు విమర్శలు చేస్తూ చైర్మన్, కమిషనర్‌లకు తన వైఖరిని తెలియజేస్తూ లిఖితపూరకంగా లేఖను సమర్పించారు. టిడిపి, జనసేన కౌన్సిలర్లు అభివృద్ధి పనులు త్వరితగతిన చేయాలని పలు సూచనలిచ్చారు. నిధుల మంజూరుకు ఎంఎల్ఏ రాజగోపాల్ అందించిన సహకారం అద్వితీయమని చైర్మన్ రాఘవేంద్ర సంతోషం వ్యక్తంచేశారు.

## 6 నుండి 18 వరకు సారస్

● మస్కట్ తయారీ ● విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వేదికలుగా ఉండేలా చర్యలు ● సారస్ ప్రదర్శనపై సమీక్ష

గుంటూరు, డిసెంబరు 29 ప్రభాతవార్త: సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శనను జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసే జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య నిర్వహణను గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. చిన్నారుల క్రీడా వినోదానికి అవసరగు అమ్యూజి మెంట్ పార్క్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను, రద్దీ రీత్యా తీసుకోవలసిన చర్యలు పోలీసు శాఖ తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ ఫుడ్ కోర్టులు ఉంటాయని, ఆహార పదార్థాలు తయారీలో ఎటువంటి కలుషితం జరగరాదని, నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండరాదని, దీనిని జిల్లా పౌర సరఫరాల అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ..

దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షిత, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగోనలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్‌గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.

## దుర్గమ్మవారి ఆలయానికి పెరిగిన ఆదాయం

- వెంట్రుకల వేలంతో పెరిగిన ఆదాయం



వేలం ప్రక్రియ నిర్వహిస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 29 ప్రభాతవార్త: దుర్గమ్మవారి భక్తులు సమర్పించిన వెంట్రుకలను వేలం వేయగా భారీగా ఆదాయం సమకూరిందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సోమవారం నిర్వహించిన వేలంలో ఇఓ, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి అధికారులు పాల్గొన్నారు. తణుకుకె చెందిన వి రవీంద్రనాథ్ ఎక్కువ టెండర్ దక్కించుకున్నారని ఇఓ తెలిపారు. 2026-27తో పోలిస్తే 77.96శాతం పెరుగుదలతో రు.10,10,00,000ల ఆదాయం వచ్చిందని, 2027-28 సంవత్సరానికి రు.11,11,00,00లకు టెండర్ ఆమోదించామని 80.08శాతం అధికంగా వేలం ద్వారా సమకూరిందన్నారు.



### దుర్గమ్మవారి ఆలయానికి విరాళాలు

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళం విజయవాడకు చెందిన సి చిన్న పుల్లారెడ్డి, వారి కుటుంబసభ్యులు అందించారు. విజయవాడకు చెందిన మరో దాత కొక్కిలిగడ్డ జగన్‌మోహన్‌రావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. విజయవాడకి చెందిన ఇంకో దాత మల్లెల సూర్యనారాయణ కుటుంబసభ్యులు మల్లెల కల్పకాంబ పేరిట రు.1,11,111ల విరాళం అందించారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమెుంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

### దుర్గమ్మ వారి సేవలో త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి

దుర్గమ్మవారిని త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.అమరనాథ్‌గౌడ్ తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## 'స్వచ్ఛ సర్వేక్షణ్- అవార్డుల సాధనే లక్ష్యం

● నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రతపై దృష్టి ● నాలుగు నెలల పాటు ప్రత్యేక డ్రైవ్




విజయవాడ, డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: కొత్త ఏడాదిలో నగరాలు,పట్టణాలు స్వచ్ఛతను సంతరించు కోనున్నాయి. జనవరి నుంచి నాలుగు నెలల పాటు పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పుర, నగర పాలక సంస్థలు పనిచేయనున్నాయి. క్రమ పద్ధతిలో పరి శుభ్రతను పెంచాలని బావిస్తు న్నాయి. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఏటా ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ఈ సారి రాష్ట్రానికి ఎక్కువ వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఘనవ్యర్థాల నిర్వహణ నుంచి పరిశుభ్రత వరకు ఒక్కో నగరం,పట్టణం వివిధ విభాగాల్లో మొత్తం 10,000 మార్కులు సాధించేలా వాటి మధ్య అంతర్గత పోటీ పెడుతున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు స్వచ్ఛ కార్యక్రమాలను సమీక్షిస్తారు.గత ఏడాది ఐదు నగరపాలక సంస్థలు, ఆరు పురపాలక సంఘాలు స్వచ్ఛ సర్వేక్షణ్-2025 అవార్డులు సాధించాయి. ఈసారి మరిన్ని అవార్డులు దక్కాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యాచరణ రూపొందిం చింది. ముఖ్యమంత్రి సైతం నెలలో మూడో శనివారం స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛత ప్రాధాన్యం వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం ఏటా డిసెంబరు నుంచి పుర, నగరపాలక సంస్థలు హడావుడిగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రణాళిక లోపించడంతో నాలుగైదు నగరాలు, పట్టణాలే వీటిని దకి్కంచు కుంటున్నాయి. ఈ సారి అన్ని నగరాలు, పట్టణాలకు ఇందులో భాగం కల్పిస్తున్నారు. కేంద్రం నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించేలా సన్నద్ధం చేస్తున్నారు. ఏటా ఏప్రిల్‌లో కేంద్ర అధికార బృందాలు రాష్ట్రంలో పర్యటించి స్వచ్ఛ కార్యక్రమా లను పరిశీలిస్తుం టాయి. నిర్దేశించిన ప్రమాణాల మేరకు పనులు చేస్తున్నారో లేదో అధికారులు విశ్లేషిస్తారు. ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తారు. ఢిల్లీ నుంచే ప్రజలకు నేరుగా ఫోన్లు చేసి తెలుసుకుంటారు. ప్రత్యక్ష పరిశీలన, ఫోన్ల ద్వారా చేసే ప్రజాభిప్రాయ సేవకణ ఆధారంగా మార్కులు కేటాయించి అవార్డులకు ఎంపిక చేస్తారు.

### అంతర్గత పోటీలతో ఫలితాలు

స్వచ్ఛ కార్యక్రమాలపై పుర, నగరపాలక సంస్థల మధ్య అంతర్గత పోటీ వల్ల మంచి ఫలితాలు వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించే అంశాల ఆధారంగా నగరాలు, పట్టణాలను తీర్చి దిద్దనున్నారు. 12 విభాగాల్లో మార్కులు కేటాయించ నున్నారు. ఏప్రిల్ నాటికి నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాల అమలుతో కేంద్ర బృందాలు పరిశీలనలో మార్కులు సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.



# సబలెంకా సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ నెంబర్ వన్ అరియానా సబలెంకా ఓటమిపాలైంది. 50 సంవత్సరాల క్రితం మాజీ గ్రాండ్‌స్లామ్ విజేత బాబీ రిగ్స్‌పై బిల్లీ జీన్ కింగ్ సాధించిన ప్రసిద్ధ విజయానికి ఆధునిక పోటీగా అభివర్ణించబడిన బాటిల్ ఆఫ్ ది సెక్సెస్ మ్యాచ్‌లో నిక్ కిర్గియోస్ 6-3, 6-3 తేడాతో అరియానా సబలెంకాను ఓడించాడు. పాయింట్ కు ఒక సర్వ్ అనే నియమం అమలులో ఉండటంతో, ఇద్దరు ఆటగాళ్లు కీలకమైన క్షణాల్లో తమ డెలివరీలలో తడబడ్డారు. కిర్గియోస్ 4-3 ఆధిక్యం కోసం బ్రేక్ చేసి ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ సెట్‌లో 1-3 తేడాతో వెనుకబడిన తర్వాత ఈ అసాధారణ ఆస్ట్రేలియన్ పట్టుదలతో ప్రయత్నించాడు. బెలారసియన్ సబలెంకా లాంగ్ షాట్ పంపిన తర్వాత అతను పట్టుదలతో 3-3తో స్కోరు సాధించాడు.

# టి 20ల్లో 8 వికెట్లు తీసిన తొలి బౌలర్ సోనమ్

**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో ఎడమచేతి వాటం, మహిళా స్పిన్నర్ సోనమ్ యేషే తన పేరును లిఖించుకుంది, మహిళల, పురుషుల అంతర్జాతీయ లేదా ఇతర టీ20 మ్యాచ్‌లో 8 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచింది. మయన్మార్‌తో జరిగిన మూడో టీ20 సందర్భంగా 22 ఏళ్ల యెషే ఈ మైలురాయిని సాధించింది. సోనమ్ తన నాలుగు ఓవర్లలో ఏడు వికెట్లకు 8 పరుగులు ఇచ్చి, భూటాన్ 9 వికెట్లకు 127 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించగా, మయన్మార్‌ను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇక ఈ సిరీస్ చాలా ఏకపక్షంగా సాగింది, నాలుగు మ్యాచ్‌లలో సోనమ్ మొత్తం 12 వికెట్లు పడగొట్టింది. చివరి మ్యాచ్ సోమవారం జరగనుంది. మహిళల క్రికెట్‌లో, ఇండోనేషియాకు చెందిన రోహ్మలియా బెంచ్‌మార్క్‌గా మిగిలిపోయింది. ఆమె 2024లో మంగోలియాపై 0కి అసాధారణమైన 7 వికెట్లు పడగొట్టింది.



మహిళల టీ20లు మహిళల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఫ్రెడెరిక్ ఓవర్‌డిజ్క్ (నెదర్లాండ్స్-ఫ్రాన్స్‌కు 7/3), అలిసన్ స్టాక్స్ (పెరూ-అర్జెంటీనాకు 7/3), మరియు సమంతి దునుకెడెనియా (చెక్ రిపబ్లిక్‌పై సైప్రస్‌కు 15/7) ఏడు వికెట్లు పడగొట్టారు, మొత్తం మీద మహిళల గి20 మ్యాచ్‌లలో ఇలాంటివి నాలుగు అదనంగా నమోదయ్యాయి. సోనమ్ ప్రదర్శనకు ముందు, పురుషుల టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 7 వికెట్లు రెండుసార్లు మాత్రమే రికార్డైంది. సయాజ్రుల్ ఇద్రస్ (2023లో చైనాపై మలేషియాకు 8 వికెట్లకు 7), అలీ దావూద్ (2025లో భూటాన్‌పై బహ్రెయిన్‌కు 19 వికెట్లకు 7) క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు పడగొట్టిన వారిగా నిలిచారు. అలాగే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో కూడా 7 వికెట్లు కేవలం రెండుసార్లు మాత్రమే నమోదయ్యాయి. కాలిన్ అకెర్మాన్ (లీసెస్టర్‌షైర్ తరపున 2019లో బర్మింగ్‌హామ్ బేర్స్‌పై 18కి 7) మరియు టాస్కిన్ అహ్మద్ (2025లో ఢాకా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దర్బార్ రాజ్‌షాహి తరపున 19కి 7)గా రికార్డు చోటు చేసుకుంది.



# ప్రపంచ వేదికపై భారత్ జైత్ర యాత్ర

## క్రికెట్ నుంచి చెస్ వరకు విజయాలు 2025

**న్యూఢిల్లీ:** మరో 48 గంటల్లో ముగియనున్న 2025 సంవత్సరం భారత క్రీడా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ ఏడాదిలో వివిధ క్రీడల్లో మన యువ అథ్లెట్లు సాధించిన విజయాలు ప్రపంచ దేశాలను భారత్ వైపు తిరిగి చూసేలా చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో పరుగుల వర్షం కురిపించడం నుంచి, చదరంగం బోర్డుపై ప్రపంచ దిగ్గజాలను మట్టికరిపించడం వరకు భారత యువత తమ అజేయమైన ప్రతిభను చాటుతోంది. ఎంతోమంది యువ భారతీయ అథ్లెట్లు ప్రపంచ వేదికపై తమ ముద్ర వేయడమే కాకుండా, భారత క్రీడారంగం గురించి లోకం ఆలోచించే విధానాన్నే మార్చేశారు. క్రికెట్‌లో ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మాత్రే తదితరులు సంచలన ఆటతీరుతో వార్తల్లో నిలిచారు. కేవలం 14 ఏళ్ల వయస్సులోనే ఐపీఎల్ వేలంలో కోట్లు పలికి చరిత్ర సృష్టించిన సూర్య ఇప్పుడు భారత అండర్ 19 జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో కూడా యువ బ్యాటర్లు తమదైన ముద్ర వేస్తున్నారు. దేశవాళీ క్రికెట్‌లో రాణించిన ఎంతోమంది కుర్రాళ్లు ఇప్పుడు జాతీయ జట్టులో కీలక ఆటగాళ్లుగా మారుతున్నారు. ఇక చెస్‌లో భారత్ ఇప్పుడు ప్రపంచ అగ్రగామిగా ఎదిగింది. భారత చెస్‌లో మరో సరికొత్త సంచలనం దివ్య దేశ్‌ముఖ్. గ్రాండ్ మాస్టర్ దివ్య మహిళల వరల్డ్ కప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించింది. ఫిడే మహిళల వరల్డ్‌కప్2025లో 19 ఏళ్ల ఈ యువతి అద్భుత విజయం సాధించి ఫైనల్లో సీనియర్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపిని ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. దీంతో కేవలం వరల్డ్‌కప్ గెలిచిన అత్యంత పిన్న చెస్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. గ్రాండ్‌మాస్టర్ హోదా పొందకముందే ఈ ఘనత సాధించిన అరుదైన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పింది. ఆమె ఓవరాల్‌గా భారత్‌లో 88వ, మహిళల్లో 44వ గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచింది. అలాగే ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్2026కు అర్హత సాధించింది. ఇక గ్రాండ్‌మాస్టర్ డి. గుకేష్ సాధించిన విజయాలు అద్వితీయం. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అతి పిన్న వయస్సులో సంచలనాలు సృష్టించిన గుకేష్, ప్రజ్ఞానంద వంటి వారు రష్యా, అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పాడుతున్నారు. ఇతర క్రీడల్లో మెరుపులు: కేవలం క్రికెట్, చెస్ మాత్రమే కాదు, బ్యాడ్మింటన్, షూటింగ్, అథ్లెటిక్స్‌లో కూడా భారత యువత అద్భుతాలు చేస్తోంది. ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి నాకౌట్‌కు చేరిన ఇరిగేసి అర్జున్ రాపిడ్ రౌండ్ రాబిన్ దశలోనూ కార్ల్‌సన్‌కు ఓటమిని రుచి చూపించాడు. ఇక పారా ఆర్చర్ శీతల్ దేవి వరల్డ్ ఆర్చరీ పారా చాంపియన్‌షిప్స్ టైటిల్ గెలుచుకుంది. షూటర్ సామ్రాట్ రాణా ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో విజయం సాధించి ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. పారా అథ్లెట్ సుమిత్ ఆంటిల్, అథ్లెట్ అనిమేశ్ కుజూర్ కూడా ఈ ఏడాది చెప్పుకోదగ్గ విజయాలు సాధించారు. అలాగే టీమ్ ఈవెంట్లలో భారత్ తొలిసారిగా మహిళల క్రికెట్ వన్డే వరల్డ్‌కప్ గెలిచింది. ఖోఖోలో పురుషులు, మహిళలు, కబడ్డీలో పురుషులు, మహిళల జట్లు చాంపియన్లుగా నిలిచాయి. మహిళల అంధుల క్రికెట్ జట్టు కూడా టీ20 వరల్డ్‌కప్ గెలిచి భారత క్రీడా వైభవాన్ని ప్రపంచానికి చాటింది.



## టాటా ఓపెన్ గోల్ఫ్‌లో ఒకే షాట్‌తో ఉత్కంఠ విజయం

### సంధుకు ఏడు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** రెండు వారాల క్రితం సీజన్‌లో ఆరో విజయం తర్వాత 2025 పిజిటిఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్ కిరీటాన్ని ఇప్పటికే పొందిన యువరాజ్ సంధు, టాటా ఓపెన్ 2025లో వన్‌స్ట్రోక్ విజయంతో మరో టైటిల్‌ను సాధించి సీజన్‌లో రికార్డు స్థాఇలో ఏడు టైటిళ్లను కైవసం చేసుకున్నాడు. బెల్డిహ్, గోల్మురి గోల్ఫ్ కోర్సులలో జరిగిన పిజిటిఐ సీజన్ ముగింపులో, ఓవర్‌నైట్ జాయింట్ లీడర్ అయిన 28 ఏళ్ల యువరాజ్ (67-64-68-65) చివరి రౌండ్ స్కోరును ఆరు అండర్ 65తో ముగించాడు. చివరి హోల్‌లో అతని మ్యాచ్ విన్నింగ్ బర్డీ ద్వారా ఈ వారం మొత్తం 20అండర్ 264తో హైలైట్ చేయబడింది. దీంతో ఒకే సీజన్‌లో అత్యధిక విజయాలు సాధించిన ఆటగాడిగా కొత్త రికార్డును నెలకొల్పాడు. రెండు వారాల క్రితం ఢిల్లీలో జరిగిన ఈ మ్యాచ్‌లో యువరాజ్ 2022 నుండి ఆరు విజయాల రికార్డును సమం చేశాడు. సంధుతో పాటు ఓవర్‌నైట్ జాయింట్ లీడర్‌గా ఉన్న 21 ఏళ్ల శుభమ్ జగ్లాన్ (68-66-65-66), రౌండ్ నాల్గవ భాగంలో బోగీ లేని ఐదు అండర్ 66తో వారం మొత్తం 19 అండర్ 265తో ముందుకు వచ్చాడు. ఈ టూర్‌లో అతని మూడవ ప్రదర్శనలోనే పిజిటిఐలో రెండవ రన్నరప్ స్థానాన్ని నమోదు చేశాడు. ఖలీన్ జోషి (66) మరియు వీర్ అహ్లావత్ (66) 14అండర్ 270తో మూడో స్థానంలో నిలిచారు.

## మహిళల హీరో హాకీ ఇండియా లీగ్‌లో

# పైపర్స్ విజయం

### 2-0 తేడాతో రాంచీ రాయల్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల హీరో హాకీ ఇండియా లీగ్ 2025-26 టోర్నీలో రాంచీ రాయల్స్‌పై 2-0 తేడాతో విజయం సాధించి ఎజీ పైపర్స్ తమ ప్రచారాన్ని ప్రారంభించింది. చివరి క్వార్టర్ ప్రారంభంలో టెరెసా వియానా సెకను జోడించి ఫలితాన్ని ఖరారు చేయడానికి ముందు, 27వ నిమిషంలో కెప్టెన్ నవనీత్ కౌర్ స్కోరింగ్‌ను ప్రారంభించింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు ఒకదానిపై మరొకటి ఆధిక్యం కోసం పోరాడటంతో చివరి వరకూ ఏ జట్టూ ప్రారంభంలో పెనాల్టీ కార్నర్‌ను అంగీకరించలేదు. రాంచీ రాయల్స్ హన్నా కాటర్ ద్వారా గోల్ కోసం ప్రయత్నించగా, నవనీత్ కౌర్, దీపిక పైపర్స్ తరపున ఆ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో రాయల్స్‌కు రుతుజా దాదాసో పిసల్ ద్వారా తొలి పెనాల్టీ కార్నర్ లభించింది. అయితే మరియా ఓర్టిజ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను పైపర్స్ గోల్ కీపర్ తొలి ప్రయత్నాలు గోల్స్ కాకుండా నిరోధించే యత్నం చేసింది. నవనీత్ శక్తివంతమైన స్ట్రైక్‌తో పెనాల్టీ కార్నర్‌ను తొలి గోల్‌గా మార్చింది. మూడవ క్వార్టర్‌లో రాంచీ రాయల్స్ సమం చేసే ప్రయత్నంలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది, కానీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. చివరి క్వార్టర్ ప్రారంభంలో, టెరెసా వియానా గోల్ కీపర్‌ను దాటుకుని డ్రిబుల్ చేసింది మరియు ప్రశాంతంగా ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది.



# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీలు




**ముంబయి, డిసెంబరు 29:** సెన్సెక్స్ నిఫ్టీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలతో ముగిసాయి. సోమవారం ట్రేడింగ్‌లో ఐటీ, రియల్టీ, ఫార్మా, ఆటో షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 345.91 పాయింట్లు క్షీణించి 84,695.54 వద్ద స్థిరపడింది. మరోవైపు, నిఫ్టీ కూడా 100.20 పాయింట్లు నష్టపోయి 25,942.10 వద్ద ముగిసింది. నెలవారీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ ఓ) గడువు సమీపిస్తుండటంతో మార్కెట్లో ఒడుదొడుకులు పెరిగాయని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీ కీలకమైన 26,000 మార్కు దిగువకు పడిపోవడం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించింది. టెక్నికల్‌గా చూస్తే, అమ్మకాల ఒత్తిడి కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. నిఫ్టీ 25,900 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 25,800-25,700 స్థాయిల వరకు పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సెన్సెక్స్ షేర్లలో పవర్‌గ్రిడ్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, బీఈఎల్ వంటివి ప్రధానంగా నష్టపోయాయి. అయితే, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించడంతో లాభాలతో ముగిశాయి. స్మాల్ మిడ్‌క్యాప్ మార్కెట్‌లోనూ అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.52 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.72 శాతం మేర క్షీణించాయి. రంగాలవారీగా నిఫ్టీ ఐటీ, రియల్టీ, ఆటో సూచీలు పతనం కాగా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఎఫ్ఎంసీజీ సూచీలు స్వల్ప లాభాలను నమోదు చేశాయి. దేశీయంగా బలమైన ఆర్థిక ఫండమెంటల్స్ మార్కెట్‌కు కొంత మద్దతు ఇస్తున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు, భౌగోళిక రాజకీయాలపై నెలకొన్న అనిశ్చితులు ఇన్వెస్టర్లను అప్రమత్తం చేస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# వెండి ధరలు భారీగా పతనం

### రూ.21వేలు తగ్గుదల, పసిడి ధరల్లోను అదే తీరు

**ముంబయి, డిసెంబరు 29:** ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పతనం చవిచూసాయి. ఎంసీఎక్స్‌లో మార్చి కాంట్రాక్ట్ వెండి కిలో ధర ఒక్కసారిగా రూ.21 వేలు పడిపోయింది. సోమవారం రూ.2.54 లక్షలతో గరిష్ఠాన్ని తాకిన వెండి ఆ తర్వాత గంటలోనే 2.33 లక్షల కనిష్ఠాన్ని తాకింది. స్పాట్ మార్కెట్‌లో కూడా వెండి ధర తగ్గింది. హైదరాబాద్‌లో అంతకుముందు రూ.2.50 లక్షలు పలికిన వెండి కిలో ధర రూ.2.39 లక్షల స్థాయికి దిగి వచ్చింది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా ఇటీవల బంగారం, వెండి ధరలు దూసుకుపోయాయి. ముఖ్యంగా వెండి ధరలు ఎన్నడూ లేని రీతిలో పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో 50 డాలర్లకు దిగువనే ట్రేడవుతూ వచ్చిన వెండి ఇటీవల అనూహ్యంగా పెరిగింది. సోమవారం ఒక దశలో 80 డాలర్ల పైకి చేరుకుంది. ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం ధర కూడా సుమారు 2 శాతం పడిపోయింది. ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల పసిడి రూ.1.37 లక్షల స్థాయికి పడిపోయింది. ఫ్యూచర్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పడిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. రష్యాఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం విషయంలో కీలక ముందడుగు పడింది. శాంతి ఒప్పందానికి



ఇరువురు దేశాధినేతలు సుముఖంగా ఉండటంతో యుద్ధానికి తెరపడుతుందన్న అంచనాలు వెండి ధర పడిపోవడానికి కారణమైంది. వెండి ఏడాదిలో 181 శాతం పెరిగింది. గరిష్ఠాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గ చూపారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం, భారత్ అమెరికాల వాణిజ్య ఒప్పందంలో స్తంభన, ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లు, డాలర్ రూపాయి మారకం రేట్లు, ఈక్విటీల్లో అంతంతమాత్రమే రిటర్నులు వంటి కారణాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి మార్గంగా పసిడి, వెండి ఖనిజాలపై పెట్టుబడులు పెంచుతూ పోయారు. అందుకే అటు గ్లోబల్ మార్కెట్‌లోను, స్పాట్ దేశీయ మార్కెట్, ఫ్యూచర్ మార్కెట్లలో కూడా ధరలు ఒక్కసారిగా పెరిగాయి.

# కృత్రిమ మేధతో పెరుగుతున్న లేఆఫ్‌ల భయం

## ఒక్క యేడాదిలోనే 1.22 లక్షలమంది తొలగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** టెక్ రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది. కృత్రిమ మేధ ప్రవేశం, దేశాల మధ్య అనిశ్చిత పరిస్థితులు వెరసి ప్రపంచ వ్యాప్తంగా ఐటీ సెక్టార్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. చిన్న కంపెనీల నుంచి మొదలుకొని దిగ్గజ టెక్ సంస్థల వరకు అన్నీ తమ కార్యకలాపాల్లో ఏఐని భాగం చేస్తూ మానవ వనరుల్ని క్రమంగా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా వేల సంఖ్యలో ఉద్యోగులు కొలువులను కోల్పోతున్నారు. ఈ ఏడాది ఐటీ కంపెనీలు లక్ష మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక సర్వేలో తేలింది. ప్రపంచ వ్యాప్తంగా 551 టెక్ కంపెనీలు ఈ ఏడాది 1.22 లక్షల మందిని ఉద్యోగం నుంచి తొలగించాయి. టిసిఎస్‌తోపాటు అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, సేల్స్‌ఫోర్స్, హెచ్‌పీ, యాపిల్, మెటా, గూగుల్ వంటి పెద్దపెద్ద సంస్థలు ఖర్చు



తగ్గించుకునేందుకు భారీగా ఉద్యోగులను తొలగించాయి. అమెజాన్ ఈ ఏడాదిలో దాదాపు 14,000 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. క్లౌడ్ సర్వీసెస్, డివైజెస్, రిటెయిల్, అడ్వర్టైజింగ్, గ్రాసరీస్ విభాగాల్లోని ఉద్యోగులు ప్రభావితమయ్యారు. వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్‌లోనూ కోత పడింది. ఈ ఏడాదిలో 15 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేసింది. ఇందులో ఒక్క జులైలోనే 9 వేల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారు. ఏఐ పుణ్యమా అని దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. ఈ క్రమంలో భారత అతిపెద్ద ఐటీ కంపెనీ టీసీఎస్ వేల సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించింది. తమ మొత్తం ఉద్యోగుల్లో 2 శాతానికి సమానమైన 12 వేల మంది ఉద్యోగులపై టీసీఎస్ వేటు వేసింది. చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థికసవాళ్లను ఎదుర్కొంటోంది. ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్‌బు టాన్ బాధ్యతలు స్వీకరించాకసంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. జులైలో తమ మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం తగ్గించుకుంటున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2024 చివరికి 1,09,800 గా ఉండగా 2025 చివరికి 75 వేలకు పరిమితం చేయాలని నిర్ణయించుకుంది. ఏఐ వినియోగం నేపథ్యంలో 4 వేల మంది కస్టమర్ సపోర్ట్ సిబ్బందిని తొలగించినట్లు సేల్స్‌ఫోర్స్ తెలిపింది. పర్సనల్ కంప్యూటర్లను తయారు చేసే హెచ్‌పీ కూడా సుమారు 6 వేల మంది వరకు ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు ప్రకటించింది. యాపిల్, మెటా, గూగుల్, వెరిజోన్, సీమెన్స్ వంటి సంస్థలు కూడా భారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. వెరిజోన్ 13 వేల మందికిపైగా తొలగించనున్నట్లు నవంబర్‌లో ప్రకటించింది. సీమెన్స్ 6వేల మందిని తొలగించనున్నట్లు తెలిపింది.




## కొత్త యేడాదిలో బ్యాంకు సెలవులు ప్రకటించిన ఆర్బీఐ

**ముంబయి, డిసెం బరు 29:** కొత్త సంవత్సరంలోకి మరికొద్దిరోజు ల్లో నే ప్రవేశి స్తుండ టంతో భారతీయ రిజర్వుబ్యాంకు కొత్త సం వత్సరంలో బ్యాంకుల శెలవులను ప్రకటించింది. రిపబ్లిక్‌డే, గాంధీ జయంతి, పంద్రాగస్టు దీపావళి వంటి వాటికి దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవులుంటాయి. అలాగే రెండు, నాలుగోశని వారాలు కూడా బ్యాంకులు పనిచేయవు. ఆదివారం ఎలాగూ సెలవు దినమే ఇవికాకుండా ఆర్బీఐ ప్రకటించిన సెలవులు కూడా కస్టమర్లు గుర్తుపెట్టుకోవాలి. వచ్చేనెల 15 మకరసంక్రాంతి, 26 రిపబ్లిక్‌డే, మార్చిలో మూడోతేదీ హోళీ, 19వ తేదీ ఉగాది, 20నఏపిలోను, 21వతేదీ తెలంగాణలోను రం జాన్, మార్చి27వ తేదీ శ్రీరామనవమి పర్వది నాల్లో బ్యాంకులకు సెలవులుంటాయి. ఏప్రిల్‌లో ఖాతాలు ముగించే రోజు ఏప్రిల్ ఒకటి కాగా ఏప్రిల్3 గుడ్‌ఫ్రైడే, బిఆర్ అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14, మే ఒకటవ తేదీ మేడే, మే 27వ తేదీ బక్రీద్‌లకు శెలవులు. జూన్‌లో ఏపీలో 25, తెలంగాణలో 26తేదీల్లో మొహర్రం, ఆగస్టు 15న పంద్రాగస్టు వేడుకలు, 25వ తేదీ ఏపి, 26వ తేదీ తెలంగాణల్లో మిలాద్ ఉన్ నబీ, సెప్టెంబరు 4న శ్రీకృష్ణ జన్మాష్టమి, 14వ తేదీ వినాయక చతుర్థి, అక్టోబరు2 గాంధీ జయంతి, 20వ తేదీ విజయ దశమి, నవంబరులో 24తేదీ గురునానక్ జయంతి, 8వతేదీ ఆదివారం దీపా వళి, డిసెం బరు 25క్రిస్మస్ రోజుల్లో బ్యాంకులకు సెలవు లుంటాయని ఆర్‌బీఐ ప్రకటించింది.

# ఐపిఒలతో వచ్చే యేడాది రూ.4 లక్షలకోట్ల నిధులు

## అంచనా వేస్తున్న ఆర్థికసేవల సంస్థలు

**ముంబయి, డిసెంబరు 29:** ట్రేడింగ్ సంవత్సరం అంటే కేలండర్ 2025లో మొత్తం ఐపిఒల ద్వారా 1.95 లక్షలకోట్లు కంపెనీలు నిధులు సమీకరించుకోగలిగాయి. వీటిలో 103 మెయిన్ బోర్డు ఐపిఒలు, 270 ఎస్ఎంఇ ఐపిఒలు ఉన్నట్లు తేలింది. 2026లో కూడా ప్రైమరీ మార్కెట్ల ద్వారా సుమారు 4 లక్షలకోట్లు నిధులు సమీకరించే అవకాశం ఉందని పాంటోమత్ బిజినెస్ సంస్థ ప్రకటించింది. భారీ కంపెనీల తోపాటు మిడ్‌సైజ్, వర్ధమాన కంపెనీలు కూడా మార్కెట్లద్వారా నిధులు సమీకరించుకుంటున్నాయి. పబ్లిక్, ప్రైవేటు క్యాపిటల్‌పరంగా చూస్తేప్రైమరీ మార్కెట్‌లోనిధుల సేకరణ 49శాతం వాటాతో ఉంది. అదే అమెరికాలో కేవలం 9శాతం, యూరోప్‌లో 13శాతం మాత్రమే నిధుల సమీకరణ ఉంది. దేశీయంగా



ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరుగుతుండటం, చట్టపరంగా ఇష్యూ జారీని సులభతరం చేయడం, ఇన్వెస్టర్లకు రక్షణ కల్పించడం వంటి వాటితో ఐపిఒలతోనే కంపెనీలు ఇపుడు నిధులు సేకరిస్తున్నాయి. చైనాలో పబ్లిక్ మార్కెట్ ఆధిపత్యం ఉంటుంది. ప్రైవేటు క్యాపిటల్‌కంటే 18 రెట్లు ఎక్కువ. అదే భారత్‌లో అయితే ఐపిఒలతో నగదు లభ్యత పెరుగుతోంది. క్యాపిటల్ సమీకరణకు ముఖ్యవనరుగా మారుతోంది. 2015-2019వరకూ క ఏవలం 1100 కోట్లు సమీకరిస్తే 2020లో 1570 కోట్లు, సమీకరించాయి. కొన్ని ఐపిఒలు అయితే రూ.11 కోట్ల నుంచి 24 కోట్లకు కూడా పెరిగాయి. భారత్‌లో మెయిన్‌బోర్డు ఐపిఒలు దశాబ్దకాలంగా పెరుగుతున్నాయి గత పదేళ్లనుంచి చూస్తే 29 శాతం పెరిగాయి. ఎస్ఎంఇ ఐపిఒ నిధులసేకరణ 46శాతంగా ఉంది. అయితే నిధుల సేకరణ తోపాటు కంపెనీలు తమ వాటాలను విక్రయించు కోడానికి కూడా ఐపిఒలు నిలుస్తున్నాయి. ఈ ఏడాది నవంబరులో 23 కంపెనీలు 3.2బిలియన్ డాలర్లు విత్‌డ్రాచేసుకున్నాయి. ఏడు కంపెనీల నిష్క్రమణంతో ఐపిఒలద్వారా 1.5బిలియన్ డాలర్లు విత్‌డ్రా అయ్యాయి. బ్యాంక్ ప్రమోట్ చేసిన ఆర్థిక లిస్టింగ్‌లు రూ.12,500 కోట్లు ఐపిఒలకు వచ్చాయి. హెచ్‌డిపి ఫైనాన్షియల్ సర్వీసెస్ ఒక్కటే ఐపిఒకు వచ్చింది. 100 కోట్లనుంచి 500 కోట్ల విభాగంలోనే ఐపిఒలు 58శాతం వరకూ పెరిగాయి. వెయ్యినుంచి ఐదువేల కోట్ల సెగ్మెంట్‌లో 68శాతం వృద్ధిని నమోదుచేస్తున్నట్లు తేలింది. ఐదువేల కోట్లకు పైబడి ఉన్న ఐపిఒలు 8 నుంచి 14శాతంగా ఉన్నాయి.

# నవంబరులో ఐఐపి 6.7% వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత్ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ నవంబరునెలలో రెండేళ్ల గరిష్టాన్ని తాకింది. 6.7శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. జిఎస్టీ రేట్ల క్రమబద్దీకరణ ఆర్డర్లుపెరగడం వంటి వాటితో ఐఐపి వృద్ధిని నమోదుచేసినట్లు తెలుస్తోంది. ఫ్యాక్టరీ ఉత్పత్తిపరంగాచూస్తే గత ఏడాది నవంబరు ఐదు శాతం మాత్రమే ఉంది. గతంలో అత్యధికంగా నవంబరు 2023లో 11.9శాతం నమోదు అయింది. పండుగలు, జిఎస్టీ రేట్లు కొన్ని వినియోగరంగ ఉత్పత్తులపై తగ్గడంతో డిమాండ్‌నుపెంచింది. వినియోగం కూడా పెరిగింది. దీనివల్లనే ఉత్పత్తిసూచీ మరింత ముందుకు దూకిందని ప్రభుత్వం చెపుతోంది. ఒకరకంగా పేరుకుపోయిన ఉత్పత్తిరంగ ఆర్డర్లన్నీ కూడా జిఎస్టీ హేతుబద్ధీకరణతో మొత్తం కరిగిపోయాయి. ఈ ఏడాది సెప్టెంబరు 22నుంచి కూడా జిఎస్టీ రేట్లను శ్లాబ్‌లను క్రమ బద్ధీకరించిన సంగతి తెలిసిందే. ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితినాయర్‌మాట్లాడుతూ అమెరికా సుంకాలు, జరిమానాలు కొన్ని ఉత్పత్తిరంగ విభా గాలపై ప్రభావంచూపించినా జిఎస్టీ రేట్‌కట్‌తో ఇవన్నీ తుడిచిపెట్టుకునిపోయినట్లు తెలిపారు. ఇక



విద్యుత్ డిమాండ్ 2025 డిసెంబరులో పెరిగింది. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి గడచిన రెండునెలల్లోను పెరిగిందనే భావించాలి. ఇక డిసెంబరులో కూడా ఐఐపి వృద్ధి 3.5 నుంచి 5శాతంగా ఉండవచ్చని ఆమె అంచనావేసారు. అక్టోబరునెల ఐఐపి సూచీ వృద్ధిని 0.5శాతంగా కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. ఎన్ఎస్ఒ డేటా ప్రకారం నవంబరులో ఉత్పత్తిరంగ తయారీ 8శాతంపెరిగింది. మైనింగ్ 5.4శాతం, విద్యుత్ ఉత్పత్తి మాత్రం 4.4శాతంగా మాత్రమే ఉంది. ఇక ఏప్రిల్ నవంబరు మద్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సమిష్టిగా చూస్తే 4.1నుంచి 3.3శాతానికి తగ్గింది. ఉత్పత్తిరంగంలో 8శాతం వృద్ధివల్లనే ఐఐపి వార్షిక పద్దతిలో నవంబరు నెలకుగాను 6.7శాతం వృద్ధిని రాబట్టిందని ఎన్ఎస్ఒ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, 7Pratipadu, Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534101. Telefax: 08818-220791, 225046, RNI?No. ARTEL 2004/13724 Editer: "Damerla Saibaba responsible for selection of new under the PRB Act. Read: No H/SD/337/12-14. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు. - ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి



భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త :రానున్న నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలందరూ సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆకాంక్షించారు. వేడుకల పేరుతో రోడ్లపై హంగామా చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీస్ శాఖ కఠిన నిఘా ఏర్పాటు చేసిందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఏమాత్రం సహించమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించి వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి వారి వల్ల అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున, పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్‌లను శాశ్వతంగా రద్దు చేసే ప్రక్రియను చేపడతామని తెలిపారు. యువత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మైనర్ డ్రైవింగ్‌పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అర్హత లేని మరియు వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ప్రత్యేకంగా హెచ్చరించారు. అలాగే, మోడిఫైడ్ సైలెన్సర్లను అమర్చి విపరీతమైన శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అతివేగం, బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకరమైన పనులకు దూరంగా ఉండాలని యువతకు హితవు పలికారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డీజేల పేరుతో భారీ శబ్ద కాలుష్యం కలిగించడం మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై నిరంతర నిఘా ఉంచుతాయని ఎస్పీ గారు తెలిపారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే తక్షణమే 'డయల్ 112' కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ పోలీసుల సూచనలను పాటిస్తూ, బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ఎస్పీ అద్నాన్ నయీం అస్మి విజ్ఞప్తి చేశారు.

# ముక్కోటి ఏకాదశికి పటిష్ట ఏర్పాట్లు

### భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించాలి : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి





ద్వారకాతిరుమల / ఏలూరు, డిసెంబర్ 29 : ముక్కోటి ఏకాదశి రోజున ప్రతి భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేపట్టిన దర్శన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి రోజున 35 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. క్యూ లైన్లలో రద్దీ, తోపులాటలు జరగకుండా క్రమబద్ధమైన నిర్వహణ ఉండాలన్నారు. గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని, వాటి వివరాలు విధుల్లో ఉన్న సిబ్బందికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఉచిత దర్శనం, రూ. 100, రూ. 200, రూ. 500 దర్శనాలకు ప్రత్యేక కౌంటర్లు, క్యూ లైన్లు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రించాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. భక్తులు ఆలయానికి వచ్చే మార్గాలు, తిరిగి వెళ్లే దారులు, కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎక్కడైనా తోపులాటలు తలెత్తితే వెంటనే భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించాలని ఆదేశించారు. ప్రసాదాల తయారీలో పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ, భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదాలు, సెల్‌ఫోన్, లగేజీ కౌంటర్ల సంఖ్యను పెంచాలని సూచించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ, గత సంవత్సరం కంటే మరింత మెరుగైన ఏర్పాట్లు చేసి ఒక్క భక్తుడికీ అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ముక్కోటి ఏకాదశికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డీఎంహెచ్ఓ డా. పి.జె. అమృతం, డీఎస్పీ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ, దేవాలయ బోర్డు చైర్మన్ ఎస్.వి.ఎన్.ఎన్. నివృతరావు, ఈవో ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, ఈఈ డి.వి. భాస్కర్, తహసీల్దార్ జె.వి. సుబ్బారావు, ఎంపీడీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్యూ లైన్లు, కంపార్ట్‌మెంట్లు, పార్కింగ్, ఉత్తర ద్వార దర్శనం వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు.

## జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రారంభమైన రెవెన్యూ క్లినిక్.

### -తొలి సోమవారం 59 రెవిన్యూ అర్జీలు

భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త :భీమవరం కలెక్టరేట్లో ఆవరణలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెవిన్యూ క్లినిక్లను ప్రారంభించి, పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందరభంగా కలెక్టరేట్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. వీటిలో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగము, 22-ఏ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర?ం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలున్నాయి. ఈ సందరభంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు రెవెన్యూ క్లినిక్ ఏర్పాటుచేసి నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ నూతన విధానం ద్వారా రెవెన్యూ సమస్యలు త్వరిత పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. జిల్లాలో ఎక్కువగా భూసంబంధ సమస్యలు ఉంటున్నాయని వాటన్నిటికీ రెవిన్యూ క్లినిక్ ద్వారా చక్కటి పరిష్కారం లభించనుందన్నారు.





ప్రజలందరూ రెవిన్యూ క్లినిక్లను సద్వినియోగం చేసుకొని వారి భూ సంబంధ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈరోజు రెవెన్యూ క్లినిక్ ద్వారా 59 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. వాటిలో రెండు అర్జీలు ఇలా ఉన్నాయి. పాలకొల్లు మండలం పెదమామిడిపల్లికి చెందిన వర్ధినిడి ధన వెంకట నాగేష్ సురేష్ అర్జీ సమర్పిస్తూ, తన భార్య, కుమార్తెల పేరు మీద ఆచంట మండలం కరుగోరు మిల్లిలో 5.21 సెంట్లు భూమి ఉ ందని, తన భార్య పేరున ఉన్న భూమిలో అరసెంటు, చిన్న కుమార్తె పేరున ఉన్న భూమిలో 16 సెంట్లు, పెద్ద కుమార్తె పేరున ఉన్న భూమిలో 3.5 సెంట్లు తగ్గి ఆన్లైన్లో నమోదు అయిందని, తగ్గిన 21 సెంట్లు భూమిని సరిచూసి ఆన్లైన్ చేయించవలసిందిగా కోరారు. ఆకివీడు మండలం పెదకాపవరానికి చెందిన దాట్ల రంగరాజు అర్జీని సమర్పిస్తూ సరిపల్లి గ్రామంలో 1.15 సెంట్లు భూమి ఉందని, అడంగల్ లో 1.088 మాత్రమే నమోదు అయిందని, తన భార్యకు సరిపల్లి గ్రామంలో ఎల్పిఎం నెంబర్ 622లో 0.26 సెంట్లు తన పేరున వచ్చిందని సరిచేసి తన భార్య పేరున వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు, వివిధ మండలాల తహసిల్దార్ లు రావి రాంబాబు, సుందర సింగ్, దసిక వంశీ సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏడిద శ్రీనివాసరావు, ఏవి రామాంజనేయులు, కే ఆర్ సి సి తహసిల్దార్ సాయి క ృష?, డిప్యూటీ తహసిల్దారులు మద్రాపు సన్యాసిరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గా వెంకటరామిరెడ్డి పారిశుధ్యం మెరుగుపడేనా కౌన్సిల్లో నెగ్గుకు రాగలరా

ప్రభాతవార్త నరసాపురం: నరసాపురం మున్సిపల్ కమిషనర్ గా ఆర్ వెంకటరామిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూజివీడు మున్సిపాలిటీ నుంచి ఆయన ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన అంజయ్య ను అనంతపురం డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. ఆయన పనితీరు నచ్చక మెజారిటీ కౌన్సిలర్లు ఆయనను బదిలీ చేయాలని కౌన్సిల్లో తీర్మానం చేశారు. పారిశుధ్యం వీధి దీపాలు పశువులను తొలగించడం మున్సిపల్ ఆస్తుల సంరక్షణ విషయాలలో మున్సిపాలిటీని తీవ్రంగా దిగజార్చి పట్టణాన్ని గాలికి వదిలేసారని సభ్యులు తీవ్రంగా ఆరోపించారు. చివరకు అంజయ్య బదిలీపై వెళ్లారు. కొత్తగా వచ్చిన కమిషనర్ ఈ సమస్యల నుండి పట్టణాన్ని ఏ విధంగా బయట పెడతారో చూడాలి. ఇప్పటికే పట్టణమంతా చెత్తకుప్పల మయంగా అంధకార బంధురంగా తయారైంది. కనీసం 30 శాతం వీధి దీపాలు కూడా వెలగడం లేదు. కంపోస్ట్ యార్డ్ సమస్యలో పడడంతో చెత్త రోజు రోజుకి టన్నులు కొద్ది పెరుగుతోంది. మంచినీటి సరఫరా ఆక్రమణల విషయంలో కొత్త కమిషనర్ ఏమేరకు నెగ్గుకు రాగలరో చూడాలి.



# కేసులకు భయపడేది లేదు

తణుకు, డిసెంబర్ 29 ( ప్రభాత వార్త ) :వైఎస్సార్ విగ్రహానికి చంద్రబాబు ఫ్లెక్సీ కట్టి టీడీపీ నాయకులు వివాదానికి తెరతీసిన సందర్భంలో నిలదీసినందుకు మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై అక్రమ కేసు బనాయించడం దుర్మార్గమైన చర్య అని వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారామ్ విమర్శించారు. వైఎస్సార్ విగ్రహానికి చంద్రబాబు ఫ్లెక్సీ కట్టడమేంటని ప్రజలు సైతం తిడుతున్న పరిస్థితులతోపాటు వైఎస్సార్‌సీపీ ప్రవర్తించిన హుందాతనాన్ని ప్రజలు స్వాగతిస్తున్న నేపథ్యంలో డైవర్షన్ కోసం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ రాష్ట్రంలో అమల్లో ఉన్న చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని తణుకులోను చూపిస్తున్నారని మండిపడ్డారు. తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలపై చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగం రాక్షసక్రీడతో రాక్షస ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు.. ప్రజలకు సంక్షేమం అందించకపోగా, రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేక కక్షపూరితమైన ధోరణితో అక్రమ కేసులు పెడుతూ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఫ్లెక్సీ వివాదంలో తణుకులో టీడీపీకి జరిగిన నష్టాన్ని అధిగమించే క్రమంలో డైవర్షన్ కోసం మాజీ మంత్రి కారుమూరి దళిత వర్గానికి చెందిన సీఐని దూషించారని ఒకరోజు డ్రామా నిర్వహించారని, అది కూడా ప్రజలకు చేరకపోవడంతో తాజాగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు సృష్టించారని, 144 సెక్షన్‌ను నిబంధనలను పాటించలేదంటూ కారుమూరితోసహా 13 మందిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. మీ రెడ్ బుక్‌కు, మీరు పెట్టించే కేసులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదని నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్దంగా ఉ న్నామని హెచ్చరించారు. దివ్యాంగుల పింఛన్లు తీసేశారే కానీ ఒక్క కొత్త పింఛను ఇవ్వగలిగారా అని నిలదీశారు. జగన్ పుట్టిన రోజున అభిమానులు నిర్వహించిన వేడుకల్లో రప్పారప్పా అన్నారని మేకపోతులను నరికేశారంటూ మీ పోలీసులతో వారిని రోడ్లపై నడిపిస్తున్నారని, గతంలో బాలకృష్ణ పుట్టినరోజున తణుకులో ప్రస్తుతం మీ పార్టీలో ఉన్న ఒక నాయకుడు పొట్టేలును నరికిన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. వివిధ వ్యవహారాల్లో తమ రెడ్ బుక్‌ను అమలుచేసేందుకు అధికారులపై ఒత్తిడి చేస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మా నాయకుడి విగ్రహానికి చంద్రబాబు ఫ్లెక్సీ కట్టిన సందర్భంలో మా ఫ్లెక్సీ కట్టుకుందామంటే పోలీసులు లాక్కున్నారని అంతేకాకుండా చంద్రబాబు ఫ్లెక్సీని తొలగించకుండా పోలీసులు కాపలా కాశారని విమర్శించారు. అక్రమ కేసులపై కూడా న్యాయపరంగా వెళ్తామని స్పష్టం చేశారు.

**నిరసన తెలిపితే అక్రమ కేసులా...**

చంద్రబాబు ఫ్లెక్సీ తొలగిస్తే మా ఫ్లెక్సీ కట్టుకుంటామని పోలీసులను బ్రతిమాలిన తరువాత ఒప్పుకోని సందర్భంలోనే నిరసన తెలిపామని దానికి అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సబబని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి అన్నారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేశారని, కానీ రేపటి రోజున మా డిజిటల్ బుక్‌లో వీఆర్వో పేరుతోపాటు కేసులు పెట్టిన సీఐని కూడా నమోదుచేస్తామని మా ప్రభుత్వం వచ్చిన తరువాత అక్రమ కేసు పెట్టినందుకు వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే వారు లేరని అందుకు సంబంధించి నెలకో కేసు పెట్టుకున్నా మేము సిద్ధంగానే ఉన్నామని హెచ్చరించారు. మాజీ మంత్రి కారుమూరిపై టీడీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలకు సంబంధించి మీ అధికారం పోయాక అవన్నీ మీ మెడకు చుట్టుకుంటాయని, మీ రెడ్ బుక్ పాలన భవిష్యత్తులో మీ పీకకు చుట్టుకోనున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు జల్లూరి జగదీష్ పాల్గొన్నారు.



## ఘనంగా మావుళ్ళమ్మ పునః దర్శనం



భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త :భీమవరం ఇలవేల్పు శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి నిజారూప పునఃదర్శనం కార్యక్రమం సోమవారం అత్యంత వైభవం గా జరిగింది. శ్రీ అమ్మవారు స్వర?ఆభరణాలతో అత్యంత శోభాయమానం గా దర్శనం ఇవ్వడం తో భక్తులు అనిర్వచనీయమైన ఆనందానుభూతి చెందారు. తెల్లవారుజామున నుండి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, వేదపండితులు మండపారాధన, నమక చమకాలతో రుద్ర హోవనం, అష్ట దిక్పలక, నవగ్రహ, వాస్తు, కళ విశేష హోమాలు అనంతరం కళాన్యాసం పూజలు జరిపి పునఃదర్శనం ప్రారంభించారు . కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దర్శనం చేసుకొన్నారు.స్థానిక శాసన సభ్యులు మరియు పి ఎ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదం అందచేసారు.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కార్యదర్శి హోదా పదోన్నతి


### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ





భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పిజిఆర్ సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. వీరితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం 2010 బ్యాచికి చెందిన ఐఏఎస్ లకు పదోన్నతి కల్పించిన జాబితాలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కార్యదర్శిగా సూపర్ టైమ్ స్కేల్ పదోన్నతి కల్పించింది. వీరికి కార్యదర్శి హోదాలో పదోన్నతి కల్పించినా పశ్చి మగోదావరి కలెక్టర్ గానే కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వేణుగోపాల స్వామి వారికి అభిషేకం



అత్తిలి -డిసెంబర్ 29( ప్రభాతవార్త): అత్తిలి వేణుగోపాలస్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణ ఆచార్యులు, వల్లి వెంకటేష్, సూర్య తేజ ఆధ్వర్యంలో తెల్లవారుజామున పంచామృతాలు, పళ్ళరాసాలతో అభిషేకం నిర్వహించారు. వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెలుగు సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ( మీకోసం ) కార్యక్రమం

భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త : భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిరి?త గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 21 అర్జీలను అదనపు ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భీమవరం డీఎస్పీ రఘువీర్ విష? , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సంతాపం

అత్తిలి - డిసెంబర్ 29 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడు పమ్మి గోపాల కృష్ణ మూర్తి సతీమణి సత్యవతి సోమవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందటం పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేసారు. రిటైర్డ్ ఎం ఈ ఓ సీతాల వెంకట నారాయణ,హెచ్. వి. సురేష్ బాబ్జి, వివి సత్యనారాయణ,పుప్పాల ధర్మారావు, విక్టర్ బాబు,డి ఎం జి ప్రసాద్ తదితరులు సంతాపాన్ని తెలిపారు.

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా రెవెన్యూ క్యాలెండర్ ఆవిష్కరణ,

పెనుమంట్ర-ప్రభాతవార్త, :రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సోమవారం రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరభంగా రెవెన్యూ అధికారుల సంఘం క్యాలెండర్-2026 ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుగుణమ్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## పేదలకుదుప్పట్లు మరియు పండ్లు పంపిణి కార్యక్రమం,

పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు మానవతాఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస్ రెడ్డి మానవతా సేవ కార్యక్రమంలో భాగంగా జన్మదిన సందర్భంగాసుమారు 80మంది పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. ముఖ్య అతిధిగా పెనుమంట్ర సబ్ ఇన్స్పెక్టర్ కే.స్వామి మాట్లాడుతూ ప్రతి ఒకరు కుడా సేవభావంతో పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవతా ప్రెసిడెంట్ శిరం విశ్వనాధం, మండల చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ కొత్త సత్యనారాయణ మూర్తి, రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాస రావు, కో-చైర్మన్ పడాల జగన్నాధ రెడ్డి, చదువుల నరేంద్ర, చిర్ల సూర్యనారాయణ రెడ్డి, పడాల కేశవ రెడ్డి, కొనాల నర్సి రెడ్డి, చిర్ల వంశీ రెడ్డి, అమృత్వక్కుల సత్యనారాయణ, సోమేశ్వర రావు మాస్టారు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న రేలంగి సొసైటీ అభినందించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు, డిసెంబర్ 29 (ప్రభాత వార్త) :సహకార రంగంలో ప్రతిభ, విశిష్టతకు గాను తణుకు నియోజకవర్గంలోని ఇరగవరం మండలం రేలంగి సొసైటీకు ఉత్తమ సొసైటీగా నిలించింది. ఈ ప్రాంతంలోని రైతులకు చేసిన సేవలను గుర్తించి ఉత్తమ ఎఫ్‌పీవో కోఆపరేటివ్ విభాగంలో 'ఎన్‌సీడీసీ అవార్డు అఫ్ ఎక్సలెన్స్ ఫర్ కోఆపరటివ్స్' అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ కమిషన్, ఆర్‌సీఎస్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ ఈ ఎంపికను చేసి అవార్డు అందజేయడం అభినందనీయమన్నారు. రైతులు, ప్రజలకు ఇంత గొప్ప సేవలు చేసిన రేలంగి సహకార సంఘానికి ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ద్వారకాతిరుమలలో ఘనంగా ప్రారంభమైన శ్రీవారి గిరి ప్రదక్షిణ

ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల: ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలలో శ్రీవారి గిరి ప్రదక్షిణ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి పాదుక మండపం సమీపంలో ఆలయ ధర్మకర్త, ఆలయ ఈవో కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమారు 10 వేల మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో స్మరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. మార్గమధ్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులకు ఫలహారాలు అందించేందుకు పలు ప్రాంతాల్లో టెంట్లు ఏర్పాటు చేశారు. తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచారు. భద్రతా చర్యలలో భాగంగా ఏలూరు డీఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. రద్దీ నియంత్రణతో పాటు



భక్తుల సురక్షిత ప్రయాణానికి చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉ ండగా, ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారు ఈరోజు రాత్రి 7 గంటల నుంచి నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ ఈవో మూర్తి తెలిపారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే లభించే ఈ ప్రత్యేక దర్శనం మంగళవారం సాయంత్రం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి అలంకరణలు లేకుండా, దీపాల వెలుగుల్లో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈ అరుదైన దర్శన భాగ్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## దివ్యాంగులకు ప్రతినెల మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ డే

భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త : కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి భీమవరం కలెక్టరేట్ లో ప్రతి నెల మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ డే ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యలను మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ డే రోజున తమ అర్జీలను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని, ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వికలాంగుల హక్కుల చట్టం పుస్తకాన్ని ఆవిష్కరణ:పశ్చిమగోదావరి జిల్లా వీజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రూపొందించిన వికలాంగుల హక్కుల చట్టం-2016 పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ



నాగరాణి చేతులమీదుగా ఆవిష్కరించారు. అధికారులు చట్టంలోని నియమ, నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వీజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె.బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి బి.రాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీలో అభినందనీయం

కాళ్ళ డిసెంబర్ 29 (ప్రభాతవార్త):తమ పాఠశాల విద్యార్థిని కేంద్రమంత్రి నిర్మల సీతారాం చేతుల మీదుగా ప్రశంస పొందడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ కొల్లి సుబ్బారావు అన్నారు. మండలంలోని దొడ్డన పూడి విద్యార్థిని చిత్రలేఖన పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొంది కేంద్రమంత్రి నిర్మల సీతారాం చేతుల మీదుగా బహుమతి తీసుకోవడం గ్రామానికి గర్వకారణం అన్నారు. ఆ విద్యార్థిని శ్రీ విద్య పోటీల్లో గెలుపొందడానికి తర్ఫీదునిచ్చిన పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ నిమ్మల సాయినాథ్ కేంద్ర మంత్రి నిర్మల సీతారాం చిత్రపటాన్ని చేతితో గీసి పెయింట్ చేసి ఇవ్వడం అభినందనీయం అన్నారు. పాఠశాలలో వీరిద్దరూ మంత్రి చేతుల మీదుగా మెమెంటోలు అందుకోవడం



గర్వించదగిందన్నారు. గ్రామానికి, పాఠశాలకు పేరు తీసుకువచ్చిన ఉపాధ్యాయుడు సాయినాథ్, విద్యార్థిని శ్రీవిద్యలకు సర్పంచ్ కొల్లి సుబ్బారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రతిభా అవార్డు పొందిన ఉపాధ్యాయిని.

అత్తిలి -డిసెంబర్ 29( ప్రభాతవార్త ) :విజయవాడ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్తిలి కి చెందిన తెలుగు ఉపాధ్యాయిని పెద్దపల్లి వెంకటరమణికి ప్రతిభ అవార్డును అందజేశారు. తెలుగు భాషకు ఆమె చేస్తున్న సేవకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. తెలుగు భాషలో పలు కవితలు రాసి వార్తలు రమణి పొందారు. సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు విర్శత్తం, ఉ షోదయ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ధనాసి ఉషారాణి పలువురు ప్రముఖులు ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సురక్షితమైన ఆహారాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

చాట్రాయి, డిసెంబరు 29, ప్రభాతవార్త పంట వైవిధ్యత మరియు ఆహార వైవిధ్యాన్ని పెంచి,ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన ఆహారాన్ని అందరికీ అందుబాటు లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని చనుబండ సహకార సంఘ అధ్యక్షులు మారెంపూడి శ్రీనివాస రావు అన్నారు.సోమవారం రాష్ట్ర రైతు సాధికార సంస్థ ఆదేశం మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో మండలంలోని చనుబండ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కొరకు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ఆహారమే ఔషధం అని అందుకే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులను తిని అందరూ ఆరోగ్యాన్ని



కాపాడుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ లు చంటి బాబు, అధ్యక్షురాలు ఉప ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొంతు సతీష్, గవర వెంకటేశ్వర రావు, తాతయ్యబాబు, చిన్నం లక్ష్మీనారాయణ, చీదరాల మోహన రావు, గత్తం వెంకటేశ్వర రావు,చనుబండ ఐ సీ ఆర్ పీ మాధవి, మండలం లోని వివిధ గ్రామాల ఐ సీ ఆర్ పీ లు, రైతులు పాల్గొన్నారు.

## భూదాన యజ్ఞం బోర్డు భూములు బాధితులకు ఇప్పించండి

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం :జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో నాలుగు దశాబ్దాల క్రితం పేదలకు పంపిణీ చేసిన భూదాన యజ్ఞం బోర్డు భూములు గ్రామంలో పెత్తందారులు ఆక్రమించుకున్నారని, వారి నుండి తిరిగి బాధితులకు ఇప్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. సోమవారం తాడువాయిలో భూ సమస్యలపై జరిగిన గ్రామ సభలో సిపిఐ ఆధ్వర్యంలో, భూదాన భూముల బాధితులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ రమేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రమేష్ ని కలిసి బాధితులకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం భూదాన యజ్ఞం బోర్డు పేదలు, నిరుపేదలకు ,తాడువాయి పంచాయతీలో 103 మంది పేదలకు ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున 103 ఎకరాలు పంపిణీ చేశారు. ఇందులో కొంతమంది వారి అర్థిక అవసరాల నిమిత్తం గ్రామంలో కొందరు పెద్ద రైతులకు కౌలుకి ఇవ్వడం జరిగిందని, ఇది ఆసరా చేసుకున్న పెద్దలు అప్పటి రెవెన్యూ అధికారులతో మిలాఖత్ అయి పట్టాలు పొందారని ఆయన అన్నారు.విషయం తెలుసుకున్న పేదలు కౌలు పేరుతో మమ్మల్ని మోసం చేశారని వేడుకుంటున్నా, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఫలితం కనిపించడం లేదన్నారు.దీంతో సిపిఐ నాయకులు చొరవతో తాడువాయి లో భూ సమస్యలపై జరిగిన గ్రామసభలో డిప్యూటీ తాసిల్దారుని కలిసి సమస్య వివరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా భూదాన యజ్ఞం బోర్డు ఎవరికైతే పట్టాలు ఇచ్చిందో తిరిగి వారికే ఆ భూమిని ఇప్పించాలని సిపిఐ నాయకులు డిప్యూటీ తాసిల్దార్ని కోరడం జరిగింది. అలా జరగని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో, అసలు పట్టాదారులకు భూములు దక్కేవరకు పలు రూపాల్లో ఆందోళనలు ,పోరాటాలు , నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకట రమణ రాజు, జీలుగుమిల్లి మండల కార్యదర్శి కారం ధారయ్య, వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిస రాము , జ్యోతి, ఝాన్సీ, రమాదేవి, పునుగు మాటి శివ, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను ఆదుకోవాలి.. ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులను ఆదుకోవాలని, సొసైటీ బ్యాంక్ అభివృద్ధికి త్రిసభ్య కమిటీ సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం ఈలంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సోమవారం ఈలంపూడి గ్రామంలో నిర్వహించారు. చైర్మన్ గా మంతెన త్రినాథ రాజు డైరెక్టర్లుగా యర్రంశెట్టి లక్ష్మణ్, బొక్కా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా త్రిసభ్య కమిటీ పని చేయాలని, సొసైటీ బ్యాంక్ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట



సీతారామలక్ష్మి మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తూ రైతులకు వెన్నుదన్నుగా ఉండాలన్నారు. బ్యాంకు సంబంధించి ఏ అవసరం ఉన్న ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తో మాట్లాడి ఏర్పాటు చేస్తాను మంచి అభివృద్ధి లో ఈలంపూడి సొసైటీ సంఘాన్ని నడిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, సర్పంచ్లు, మండల అధ్యక్షులు కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## స్మశానానికి స్థలం కేటాయించండి



చాట్రాయి, డిసెంబరు 29, ప్రభాతవార్త : మండలంలోని జనార్ధనవరం గ్రామంలో తూర్పు హరిజనవాడ మాదిగలకు స్మశానానికి స్థలం కేటాయించాలని కోరుతూ జనార్ధరవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాసు పుల్లయ్య తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. తూర్పు హరిజనవాడ వాసులు స్మశాన వాటిక లేకపోవడం వలన దహన సంస్కారాలు చేయుటకు ఇబ్బందిగా ఉందని అందువల్ల స్థలము కేటాయించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరిజనులకు స్మశానానికి స్థలం ఇప్పించవలసిందగా ఆ ప్రాంతవాసులు పలుమార్లు కోరారు అని అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## రూపాంతర దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు



భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త : బైబిల్ పేర్కొన్న ప్రేమ, క్షమగుణం, దయాతత్వం, శాంతితత్వం ప్రతిఒక్కరూ కలిగి వుండాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులకండం కోటేశ్వరరావు అన్నారు. భీమవరం రూపాంతర దేవాలయంలో శ్రీవిజ్ఞానవేదిక, అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ కరుణ, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ అని అన్నారు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాక జీవించి చూపించారన్నారు. కూటమి నాయకులు వానపల్లి సూరిబాబు, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, దాసాంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ ద్వారపురెడ్డి త్రివిక్రమ్ మాట్లాడుతూ లోక రక్షణ కోసం, పాపాలను కడిగివేసి మానవాళిని సరైన మార్గంలో నడిపించడానికి దేవుడే స్వయంగా యేసుక్రీస్తుగా ఈ భూమిపైకి వచ్చారని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లోకరక్షకుడైన యేసుక్రీస్తు అని, క్రిస్మస్ పండుగ దైవానికి, మనిషికి ఉన్న సంబంధాన్ని బలపరిచే పండుగ అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చర్చ్ సభ్యులు కమలకర్, కరుణాకర్, శ్రీశైలపు నాగరాజు, లక్కోజు నాని, కొండ్రు శ్రీనివాస్, లంకి చిన్ని, ఆకుల శ్రీను, కాళీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవాలయాల్లో

## ఏర్పాట్లు ను పరిశీలించిన సి ఐ



ఆగిరిపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆగిరిపల్లి మండలం లోని పుణ్య క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ సూచనలతో, నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష? స్థానికఎస్ఐ శుభ శేఖర్ మండలం లోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వారలకు పలు సూచనలు చేశారు. అసాంఘిక కార్యకలాపాలు జరగ కుండా ఆలయ ప్రాంగణాల్లో నిరంతర నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించే వారిపై మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యవేక్షణలో ఆగిరిపల్లి పోలీస్ సిబ్బంది ,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలకి ఏర్పాట్లు

ఆగిరిపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త:నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ దాస%శీ%జనేయ స్వామి ఆలయాలలో , నేకెలం గొల్లగూడెం గట్టుపై గల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆగిరిపల్లి కోదండ రామాలయంలోమంగళవారం జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేకువ జామునే స్వామివార్లకు సుప్రభాత సేవ, విశేష ఆరాధనలు, శాస్త్రోక్త క్రతువులు ఘనంగా నిర్వహించనున్నట్లు, ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నామని వారు తెలిపారు. గ్రామోత్సవం కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, దాసాంజనేయ స్వామి ఆలయాలలో నెక్కలం గొల్లగూడెం లోని వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోఉదయం 11 గంటల నుండి భక్తులకు అన్నప్రసాదం వితరణ నిర్వహించటం జరుగుతుందనికమిటీ సభ్యులు తెలిపారు.

## బోధనోపకరణాలతో బోధనతోప్రగతి సాధించవచ్చు

కాళ్ళ డిసెంబర్ 29 (ప్రభాతవార్త): చక్కని బోధనోపకరణాలతో పాఠ్యాంశాధారిత కృత్యాలతో బోధన జరపడం ద్వారా మంచి ప్రగతిని సాధించ వచ్చని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. శ్యామసుందర్, ఎకడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ సిహెచ్ చంద్రశేఖర్లన్నారు. మండలంలోని సీసలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జి.ఎఫ్.ఎల్.ఎన్.అమలుతీరు వారు పరిశీలించారు. ఆనందాన్ని వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాల రోలు 60 చేస్తే ఒక అదనపు తరగతి మంజూరు చేస్తామన్నారు. .

## మొక్కజొన్న సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

చాట్రాయి,డిసెంబరు29, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో రవి సీజన్ లో ముఖ్యమైన పంటగా రైతులు మొక్కలను సాగు చేస్తున్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బి శివశంకర్ చెప్పారు. మండలంలో నరసింహారావు పాలెం గ్రామంలో మొక్కజొన్న పంటను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 700 ఎకరాలకు పైగా రైతులు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మొక్కజొన్న మొలకెత్తి ఎదిగే దశలో ఉందని రైతులు ఎరువులు వినియోగంతోపాటు పంట పరిసరాలను విశ్లేషించుకుని తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మొక్కజొన్న పైరు పై కత్తెర పురుగు ఎక్కువగా ఆశిస్తుందని గొంగళి పురుగుపై తిరగబడిన వి ఆకారంలో తెల్లని చార కలిగి నాలుగు మచ్చలు ఏర్పడుతున్నాయని దీని నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. పంటపై ఏర్పడిన గుడ్డులను గమనించిన వెంటనే ఎకరానికి ఒక లీటరు వేప నూనె పిచికారి చేయాలని, గొంగళి పురుగును నివారించేందుకు 500 ఎం.ఎల్ క్లోరో



పైరిఫాస్ లేదా 400 ఎం.ఎల్ క్వినాల్ పాస్ పంటకు పిచికారి చేయాలని ఆయన తెలియజేశారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఎమామెట్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు లేదా సైనో సాడ్ 46 శాతం 60 ఎమ్ ఎల్ ఒక ఎకరానికి మొక్కలు పూర్తిగా తడిచే విధంగా పిచికారి చేయాలని ఆయన సూచించారు. రైతులు పురుగు ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని మొక్కదశలో పురుగును నివారించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిజాతకి గిరి. ముక్కోటి ఏకాదశికి పటిష్ట బందోబస్తు

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం :వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జంగారెడ్డిగూడెం లోని పారిజాత గిరి వేంకటేశ్వర స్వామి ఆలయానికి సుమారు 20,000 మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్, ఐపీఎస్ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్, ఎస్ఐ వీర ప్రసాదు తో కలిసి ఆమె దేవాలయ ప్రాంగణాన్ని, క్యూలైన్ల ను మరియు ఉత్తర ద్వార దర్శన మార్గాలను క్షుణ?ంగా పరిశీలించారు. అధికారుల ముఖ్య ఆదేశాలు మరియు సూచనలు సౌకర్యవంతమైన దర్శనం భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్యూలైన్ల ను క్రమబద్ధీకరించాలని, ముఖ్యంగా ఉత్తర ద్వార దర్శనం సమయంలో తోపు లాటలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైద్య సదుపాయందేవాలయ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని, అత్యవసర చికిత్స కోసం సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. భద్రతా పరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని,అలాగే రద్దీని అంచనా వేయడానికి డ్రోన్ కెమెరా లను వినియోగించాలని



స్పష్టం చేశారు. దేవాలయ అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు తాగునీరు, ఇతర కనీస వసతులు కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఏఎస్పీ తో పాటు స్థానిక ఇన్స్పెక్టర్, ఎస్ఐ, దేవాలయ కమిటీ సభ్యులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.పవిత్రమైన పారిజాత గిరి క్షేత్రానికి వచ్చే భక్తులందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ, క్రమశిక్షణతో స్వామివారిని దర్శించుకోవాలి. భక్తుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత" అని ఏఎస్పీ ఈ సందరరేగా తెలియ చేసినారు.

## రీసర్వే ప్రాజెక్ట్ అవగాహన ర్యాలీ

మొగల్తూరు డిసెంబర్ 29 (ప్రభాతవార్త) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు గ్రామసభఅవగాహన ర్యాలీ ముత్యాలపల్లి పంచాయతీ కార్యాలయం నందు సోమవారం మధ్యాహ్నం గ్రామసభ నిర్వహించారు, అనంతరం మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ఆధ్వర్యంలో 216 నేషనల్ హైవే పై రీ ప్రాజెక్ట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముత్యాలపల్లి గ్రామ సర్పంచ్ అద్దాల సూరిబాబు, కొత్త టీ గ్రామ సర్పంచ్ పడవల సత్యనారాయణ, సత్యనేని శ్రీనివాస్ తాతాజీ, కొల్లాటి బాలకృష?, కొల్లాటి మూలస్వామి, ఎంపీటీసీ తిరుమని స్వామి తిరుమని వెంకటేశ్వరరావు, దొంగ పెద్దబ్బులు, పంచాయతీ కార్యదర్శి ఎం సత్యనారాయణ, గ్రామస్తులు



స్థానికులు రైతులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## శబరి సన్నిధానానికి తరలిన అయ్యప్పలు

ఆగిరిపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :స్థానిక గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప దేవాలయం సన్నిధిలో సోమవారం యండూరు నరసింహ గురుస్వామి నేత ృత్వంలో అయ్యప్ప మాలదారులకు సంప్రదాయబద్ధంగా ఇరుముడి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా తాడేపల్లి చొప్పరమెట్లలోని శ్రీ కోదండ రామాలయంలో బళ్ళా శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో మాలదారులకు ఇరుముడులు జరిగాయి.నలభై ఒక రోజు లు అకుంఠిత దీక్షను, కఠోర నియమనిష‘లు, బ్రహ్మచర్య వ్రతంతో పూర్తి చేసిన మాలదారులు, ఇరుముడులు ధరించి, శబరి క్షేత్రంలో కొలువై ఉన్న మణికంఠుడిని దర్శించుకునేందుకు భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. ఈ సందరరేగా గురుస్వాముల ఆధ్వర్యంలో ముందుగా విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య, అయ్యప్ప



స్వాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి నామస్మరణతో మాలదారులకు ఇరుముడులు కట్టడం జరిగింది.

## భీమవరం రైతు బజార్నిర్వహణ సంతృప్తికరం



భీమవరం డిసెంబరు 29ప్రభాతవార్త: జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచనల మేరకు భీమవరం రైతు బజార్ లో సౌకర్యాలు, కూరగాయలు ధరలు పై ప్రజల నుండి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిర్యాదులు బాక్స్ ను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు ఓపెన్ చేసి ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. బహిరంగ మార్కెట్ కన్నా రైతు బజార్లో కూరగాయల ధరలు తక్కువగా ఉన్నాయని, కూరగాయలు తాజాగా ఉన్నవని వినియోగదారులు వ్రాసిన అభిప్రాయాలను గమనించడం జరిగింది. అదేవిధంగా రైతు బజారు పారిశు ధ్య పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం అయింది. వాహనాల పార్కింగ్, కూరగాయల ధరలు బోర్డులు ద్వారా ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచనలు చేయడం గమనించడమైనది. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ రైతు బజార్ వినియోగదారుడు భీమవరానికి చెందిన బాల సురేష్ తో నేరుగా ఫోన్లో మాట్లాడి రైతు బజార్ నిర్వహణ, కూరగాయల ధరలు, రైతుల ప్రవర్తనపై మాట్లాడగా బాల సురేష్ స్పందిస్తూ బహిరంగ మార్కెట్ కన్నా కూరగాయల ధరలు తక్కువగాన్నాయని, నిర్వహణ బాగుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు వాహనాల పార్కింగ్ సమస్య లేకుండా చర్యలు కోవాలన్నారు. మధ్య దళారులు ప్రమేయం లేకుండా రైతు బజార్ ద్వారా విక్రయించే కూరగాయలు, ఆకుకూరలు, నిత్యవసర సరుకులు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని రైతు బజార్లలో సమస్యలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఇదే విధానాన్ని ప్రారంభించాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.సునీల్ కుమార్ ను ఆదేశించారు. ఈ సందరార్లో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి.కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

## జేఎన్టీయూకే సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజీ ఎట్ బ్యాడ్మింటన్

భీమవరం డిసెంబర్ 29 ప్రభాతవార్త ఈనెల 26 నుంచి 27 వరకు విజయవాడ విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్టీయూకే ఇంటర్ కాలేజీ ఎట్ సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ టీం విన్నర్స్ గా నిలిచిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఈ సందరరేగా కళాశాల బోర్డు మీటింగ్ హాల్లో విజేతలను ఘనంగా సత్కరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణంరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ టోర్నమెంట్లో ఫైనలియర్ సిఐసి విద్యార్థిని పెన్మెత్స రక్షిత, ఫైనల్ ఇయర్ మెకానికల్ విద్యార్థిని కే తేజస్విని, ఫైనల్ ఇయర్ ఈసీఈ విద్యార్థిని ఏ జాహ్నవి విన్నర్స్ గా నిలిచారని పేర్కొన్నారు.



సెంట్రల్ జోన్ లో అత్యంత ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి కీర్తి తీసుకువచ్చారని కళాశాల యాజమాన్యం, ఫిజికల్ ఎడ్యుకేషన్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్, జి సారిక తదితరులు పాల్గొన్నారు.